www.ninadam.co.in
తెలుగు దినపత్రిక
నినాదం
ANDHRAPRADESH
నిఖార్సైన జర్నలిజం
గురువారం 13-2-2025 సంపుటి : 21 సంచిక : 148
Published from Vijayawada Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam
పేజీలు : 12 + 8
వెల : రూ. 7/-

గ్రూప్2 హాల్‌టిక్కెట్లు విడుదల

Group 2 Hall Ticket

అమరావతి, (నినాదం): ఈ నెల 23వ తేదీన జరగాల్సిన గ్రూప్-2 పరీక్షలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హాల్ టికెట్లను బుధవారం విడుదల చేసింది. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఏపీపీఎస్సీ తెలిపింది. 23న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు పరీక్ష జరగనుంది. కాగా.. పరీక్షా కేంద్రాలకు కేవలం హాల్ టికెట్ మాత్రమే తీసుకురావాలని, వేరే వస్తువులను ఏమీ తీసుకురావొద్దని ఏపీపీఎస్సీ సూచించింది.



ఏఐ శాసిస్తోంది

రాబోయే రోజుల్లో డేటానే సంపద

రోజురోజుకూ సాంకేతికరంగం అభివృద్ధి

టెక్నాలజీని వినియోగించుకొని ప్రగతిని సాధించాలి : గుంటూరులో ఆస్పత్రి ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు

25 ఏళ్లలో 5 వేల బెడ్స్‌తో ఐదు రాష్ట్రాలకు కిమ్స్ విస్తరణ

బుధవారం గుంటూరులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 2000 ఏడాదిలో కిమ్స్ తొలి ఆసుపత్రిని తాను ప్రారంభించానని ఆయన గుర్తు చేసుకున్నారు. 25 ఏళ్లలో 5 వేల బెడ్స్‌తో ఐదు రాష్ట్రాలకు కిమ్స్ విస్తరించిందని చెప్పారు. క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. సంస్థ బాగుండాలంటే.. అందులో పని చేసే వాళ్లు భాగస్వాములు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. 1995లో తాను ఐటీ గురించి చెప్పానన్నారు. ఇప్పుడు ఏఐ గురించి చెబుతున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతీయులు అద్భుతాలు సృష్టించనున్నారని చంద్రబాబు తెలిపారు. జెనిటికల్ పరీక్షలు ద్వారా ఎటువంటి రోగాలు రాబోతున్నాయో కూడా భవిష్యత్తులో తెలియనుందన్నారు. అయితే హెల్త్ కాస్ట్ తగ్గాలని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్ భవలో భాగస్వాముల మవుతామన్నారు.

➤ 2వ పేజీలో..

- అమరావతి, (నినాదం)

రోజురోజుకూ సాంకేతికరంగం అభివృద్ధి చెందుతుందని, దానికనుగుణంగా ఆలోచనాలు చేసినప్పుడే ప్రగతి పథంలో నడవగలుగుతామని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. ప్రస్తుతం ప్రపంచాన్ని ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) శాసిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో డేటానే సంపద అవుతుందని ఆయన పేర్కొన్నారు. హెల్త్‌లో డేటా కింగ్‌గా కిమ్స్ చైర్మన్ బి. భాస్కర్ రావు తయారవుతారని ఆయన స్పష్టం చేశారు.

కుంకీ ఏనుగుల్ని త్వరగా తీసుకురండి..

అటవీశాఖ అధికారులకు సీఎం ఆదేశం

మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే..

అందరి లెక్కలు తేలుస్తా..

చంద్రబాబు మోసాలు ప్రజల్లో ఎండగట్టాల్సిందే

సూపర్ సిక్స్ హామీలపై చేతులెత్తేసిన చంద్రబాబు

రోజురోజుకూ ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత

గుంటూరు నేతల సమావేశంలో జగన్ కీలక వ్యాఖ్యలు

జగన్ హయాంలో ఇళ్ల స్థలాల కేటాయింపులపై విచారణ

15లోగా అధికారులకు నివేదిక అందించేలా సర్వే

2

అమరావతి, (నినాదం): ఎపి ప్రభుత్వం మీద వ్యతిరేకత రోజురోజుకీ పెరుగుతోందని వైఎస్ఆర్ సిపి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని, అందరి లెక్కలు తేలుస్తామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ నేతలతో జరిగిన భేటీలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. సిఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీల్లో ఏపీ నెరవేర్చడం లేదని దుయ్యబట్టారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత రోజు రోజుకీ తీవ్రమవుతోందని జగన్ తెలియజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై చంద్రబాబు చేతులెత్తేశారని విమర్శలు గుప్పించారు.

➤ 2వ పేజీలో..

జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా

ప్రజలు ఇవ్వలేదు

02

బుద్ధితెచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించాలి : మంత్రి కొల్లు రవీంద్ర

సుభానీ కోట్లలో వసూలు

కాల్‌మనీ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి

అమరావతి, (నినాదం): కాల్‌మనీ కేసులో సంచనలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా నెల్లూరు జిల్లాలోని కావలిలో మనీస్కాం వెలుగు చూసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ ఆగడాలు మీతిమిరిపోయాయి ఇప్పుడు ఈ కేసు ఏపీలో సంచలనంగా మారింది. కావలిలో మనీస్కాం ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ రూ.వందల కోట్ల కుంభకోణాలను వెలుగులోకి వచ్చింది.

➤ 2వ పేజీలో..

తులసిబాబుకు 48 లక్షల చెల్లింపులు

విచారణకు ఎసిబికి లేఖ రాస్తామన్న ఉపసభాపతి

➤ 2వ పేజీలో..

సోమరులను తయారు చేస్తున్న

ఉచిత పథకాలు

కష్టపడకుండానే డబ్బులు వస్తే..పనిచేస్తారా
రాజకీయ పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, (నినాదం): ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి.

➤ 2వ పేజీలో..

లడ్డూ కల్తీపై అబద్ధాల ప్రచారం

సిట్ అరెస్ట్‌లను కూడా తప్పుదోవ పట్టిస్తున్న బాబు

మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శలు

02

➤ 2వ పేజీలో..

అసత్యాల ప్రచారంలో

ఆరితేరిన వైకాపా

కావాలనే పథకాలపై దుష్ప్రచారం
వైసిపి నేతల తీరుపై మండిపడ్డ మంత్రి

- అమరావతి, (నినాదం)

కూటమి ప్రభుత్వంపై కుట్రతో కొందరు అన్ని కార్యక్రమాల పై దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీపై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కావాలనే ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గృహ నిర్మాణం పై లబ్దిదారులకు అన్యాయం చేసినట్టు ప్రతిపక్ష పార్టీకి చెందిన పత్రికలో అన్ని వక్రీకరణలు చేస్తున్నారని అన్నారు.

లడ్డూ వివాదం

దురదృష్టకరం

సనాతనధర్మ పరిరక్షణ యాత్రలో పవన్ కళ్యాణ్

కేరళలో అగస్త్యమహర్షి ఆలయ సందర్శన

మరో మూడు రోజుల పాటు కేరళ, తమిళనాడులోని పలు పుణ్యక్షేత్రాల దర్శనం

తిరుమల లడ్డూ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుమల లడ్డూ వివాదం దురదృష్టకరం అని అన్నారు. ప్రస్తుతం సనాతన ధర్మ యాత్రలో ఉన్న పవన్‌కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయాల నుంచి ఎవరూ డబ్బులు ఆశించకూడదని.. కానీ అలా జరగకపోవడం బాధాకరమని అన్నారు. ఘటనకు బాధ్యులైన నిందితులు అరెస్టయ్యారని అన్నారు. తిరుమల కల్తీ నెయ్యి కేసులో ఇటీవల సీబీఐ నలుగురిని అరెస్ట్ చేసిన క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

- కొచ్చి, (నినాదం)

సనాతన ధర్మ యాత్రలో భాగంగా బుధవారం కేరళ, తమిళనాడులోని వివిధ పవిత్ర స్థలాలకు పవన్ కళ్యాణ్ తీర్థయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా తమిళనాడులోని పవిత్ర స్థలాలకు ఆధ్యాత్మిక యాత్రకు బయలు దేరారు. కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన తన ప్రయాణంలో శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని దర్శించుకొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పవన్ కల్యాణ్ కేరళ పర్యటనకు వెళ్లారు. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ఆలయాలను పవన్ సందర్శించనున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పవన్ కల్యాణ్ వెంట ఆయన కుమారుడు

➤ 2వ పేజీలో..

విజయవాడ సితార గ్రౌండ్స్

ఎగ్జిబిషన్‌లో అగ్నిప్రమాదం

దగ్ధమైన పలు వ్యాపార స్టాళ్లు

Fire Accident

విజయవాడ, (నినాదం):
విజయవాడ నగరంలోని సితార గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన జలకన్య ఎగ్జిబిషన్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఎగ్జిబిషన్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఎగ్జిబిషన్‌లో వంట సామాగ్రిలో గ్యాస్ బండలు ఉండడంతో.. అవి సైతం పేలాయి.

➤ 2వ పేజీలో..

పెట్టుబడులకు

పలు సంస్థల క్యూ

లోకేశ్‌ను కలిసిన ఫార్చూన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్

పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం

- అమరావతి, (నినాదం)

ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు క్యూకడుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబుతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీ నుంచి లూలు సంస్థ వెళ్లిపోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి అంగీకారం తెలిపింది.

➤ 2వ పేజీలో..

ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు

మోడీ నివాళి

మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం

ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు.

02

-న్యూఢిల్లీ, (నినాదం)

మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే..అందరి లెక్కలు తేలుస్తా

అందుకే ఏవేవో సాకులు చెబుతూ..అవి ప్రజలు నమ్మేలా ప్రచారం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు వంచన, దారుణ మోసాలను.. మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అందుకోసం రోజూ ప్రజల్లో ఉండాలని, ప్రజలతో మరింత మమేకం కావాలని జగన్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసిన చంద్రబాబు ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో దారుణమైన పరిస్థితులు తప్పవని అన్నారు. '201924 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచింది. ఆ టైంలో చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా పాలన నడిచింది. లంచాలకు తావు లేకుండా రూ. 2.71 లక్షల కోట్లు డీబీటీ చేశాం. కోవిడ్ వల్ల ఆదాయం తగ్గినా హామీలు అమలు చేశాం. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం. కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశాం. మనం చేసిన అభివృద్ధి ప్రజల కళ్ల ముందే ఉంది. ఇప్పుడు చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టారు. బాబు మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేశారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలు తిరోగమనంలో ఉన్నాయి.

మన హయాంలోని పథకాలన్నీ రద్దు చేశారు. మొన్నటి ఎన్నికల్లో 40 శాతం ఓట్లు వచ్చాయి. కూటమి కంటే మనకు 10 శాతం ఓట్లు మాత్రమే తగ్గాయి. కారణం.. వారిలా నేను అబద్ధాలు చెప్పలేకోవడం, కానీ, జగన్.. కార్యకర్తలు, ప్రజలందరి మనసులో ఉన్నాడు.

రాజకీయాల్లో విలువలు, విశ్వసనీత ఉండాలి. మీ జగన్ మరో 25-30 సంవత్సరాలు రాజకీయాల్లో ఉంటాడు. మనం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాం. ప్రజల కోసం ఇన్ని బటన్లు నొక్కిన మనకే ఈ పరిస్థితి ఉంటే.. రేపు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన ఈ సర్కార్ పరిస్థితి ఏంటని అన్నారు. రాష్ట్రంలో స్కాంలు తప్ప ఏం జరగడం లేదు. దోచుకోవడం, పంచుకోవడమే జరుగుతోంది.

ప్రశ్నిస్తున్నవారిపై 111 సెక్షన్ కేసులు పెడుతున్నారు. తీవ్రవాదులపై పెట్టే కేసులతో వేధించి జైళ్లలో పెడుతున్నారు. వైఎస్సార్‌సీపీ కేడర్ అరెస్టులకు భయపడొద్దు. మంచి పాలన చేస్తే ప్రజలు ఆదరిస్తారు. ఇలాంటి అన్యాయాలు చేస్తే ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. రాబోయేది జగన్ 2.0 పాలన. మళ్లీ అధికారంలోకి వస్తాం. అందరి లెక్కలు తేలుస్తాం. అన్యాయాలు ఎవరు చేసినా వదిలిపెట్టం. తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెడతాం. మన పాలనలో రెండున్నరేళ్లు కోవిడ్ ఉంది అందుకే కార్యకర్తలకు చేయాల్సింది చేయలేకపోయాం. జగన్ 2.0లో ప్రతీ కార్యకర్తకు తోడుంటాం. వాళ్ల ఇంటి పెద్దన్నగా వారికి తోడుగా ఉంటా' అని వైఎస్ జగన్ మరోసారి ఉద్ఘాటించారు. ఈ భేటీకి హాజరైన మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, విడదల రజని, ఎంపీ అయోధ్య రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పిన్నెల్లి, కాసు, బొల్లా సహా నియోజకవర్గాల సమన్వయ కర్తలు తదితరులు హాజరయ్యారు. అలాగే.. ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఏఐ శాసిస్తోంది..

నేచురల్ ఫుడ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఎనర్జీలో 1/3 ఏపీలో చేయబోతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికిల్స్ వాడే రోజు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇక వాట్సాప్‌లోనే అన్ని సర్టిఫికేట్స్ పొందవచ్చునని చెప్పారు. వివిధ రంగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయడానికి ముం దుకొచ్చే వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. సమర్థవంతమైన నాయకుడు, సుస్థిరపాలన ఉంటే అభివృద్ధి ఉంటుందన్నారు. 2019లో తెలుగు దేశం పార్టీ గెలిచి ఉంటే ఇంత విధ్వంసం జరిగి ఉండేదా? అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రాధాన్యత తెలియని వ్యక్తులు పాలన చేస్తే.. ఎలా ఉంటుందో ఎయిమ్స్‌కి నీళ్లు ఇవ్వలేక పోవడమే అందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో 300 పడకలతో స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసే దిశగా తాము ఆలోచన చేస్తున్నామని చెప్పారు. పేదలకు అందుబాటులో మెరుగైన పాలన ఇచ్చేలా తాము ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 15 శాతం ఆర్థిక వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు. రాబోయే బడ్జెట్‌ను అందుకు అనుగుణంగా రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

లడ్డూ వివాదం దురదృష్టకరం

అకీరానందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారు. బుధవారం సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామ స్వామి ఆలయాన్ని పవన్ సందర్శించనున్నారు. మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర, స్వామిమలైయ్, తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు పవన్ వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు కేరళ, తమిళనాడులోని పలు పుణ్య క్షేత్రాలను పవన్ కల్యాణ్ దర్శించుకోనున్నారు. పవన్ కల్యాణ్ నడుము నొప్పి బాధపడుతుండడంతో రాష్ట్రం సచివాలయంలో మంత్రులు, ముఖ్య కార్యదర్శులతో సిఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశానికి ఆయన రాలేదు. మంత్రి నాదెండ్ల మనోహర్ కలుగ జేసుకొని పవన్ రెండు వారాలుగా తీవ్రమైన నడుము నొప్పితో బాధపడుతున్నారని, అందుకే సమావేశానికి రాలేదని చెప్పారు. రెండు మూడు రోజుల్లో విధులకు హాజరవుతారని వివరణ ఇచ్చారు. వెంటనే చంద్రబాబు స్పందించారు. పవన్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించానని, కానీ దొరకలేదని, ఇప్పుడెలా ఉన్నారని బాబు అడిగారు. కాస్త పర్వాలేదని మనోహర్ జవాబిచ్చారు.

సోమరులను తయారు చేస్తున్న
ఉచిత పథకాలు

ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్రప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

కోటి దాటిన టిడిపి సభ్యత్వం

ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

అమరావతి, (నినాదం): కోటి మందికిపైగా తెదేపా సభ్యత్వం తీసుకున్నారని ఆ పార్టీ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. తెలుగు రాష్ట్రాలతోపాటు అండమాన్ నికోబార్‌లోనూ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతోందన్నారు. మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో కోటి సభ్యత్వాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రమంత్రులతో చర్చిస్తూ రాష్ట్రాభివృద్ధికి లోకేశ్ కృషి చేస్తున్నారని చెప్పారు. 'చిత్తూరు సహా పలు జిల్లాల్లో మిథున్‌రెడ్డి కుటుంబం అక్రమాలు చేసిందని ఫిర్యాదులు వస్తున్నాయి. మంగళగిరి పార్టీ కార్యాలయానికి వందల మంది వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు. మీ తప్పులను వేలెత్తి చూపిన పత్రికలపై ఆరోపణలు చేస్తున్నారు'అని ఎంపీ అప్పలనాయుడు ధ్వజమెత్తారు.

ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం

న్యూఢిల్లీ, (నినాదం): ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షనల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

అసత్యాల ప్రచారంలో ఆరితేరిన వైకాపా

రిజాయిండర్ ఇచ్చినా.. దాన్ని కూడా వక్రీకరించి దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఘోరంగా హత్యకు గురైన వ్యక్తిని గుండె పోటుతో చనిపోయారని నమ్మించే ఓ పార్టీ పత్రిక నుంచి ఇంత కంటే ఎక్కువ ఊహించలేమని అన్నారు. వైసీపీ నిర్వాకం కారణంగా ప్రధాన మంత్రి అవాస్ యోజన 1.0 కింద లబ్దిదారుల విషయంలో లేనిపోని అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. టీడీపీ హయాంలో ఎంపిక చేసిన 3.18 లక్షల మంది లబ్దిదారుల జాబితాను మార్చేసి వైసీపీ లబ్దిదారుల సంఖ్యను సగానికి తగ్గించేసిందని మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు. అప్పుడు మిగిలిపోయిన వారికే కేంద్ర ప్రభుత్వం 2024 ఏప్రిల్ తర్వాత ఇళ్లు మంజూరు అయ్యాయని అన్నారు. పేదవాళ్ళ ఇళ్ల నిర్మాణంకి సంబధించిన రూ.3,598 నిధులు కూడా గత ప్రభుత్వం మళ్లించింది.. పీఎంఎవై 1.0ను కేంద్రం 2027 వరకూ పొడిగించిందని మంత్రి తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 కింద ప్రస్తుతం లబ్దిదారుల సర్వే జరుగుతోంది.. ఇప్పటి వరకూ 11,600 మంది లబ్దిదారులను గుర్తించామని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్రం 50 వేల ఇళ్లను మంజూరు చేసింది.. ఇంకో 4.5 లక్షల ఇళ్లను కేటాయించేలా ప్రభుత్వ కృషి చేస్తోందని వెల్లడించారు.

ప్రతి గ్రామపంచాయతీ రూ.300 దినసరి వేతన లక్ష్యం

- **ఉపాధి హామీ పథకం ప్రతి అంశంలోనూ పురోగతి కనిపించాలి**
- **సిబ్బంది పనితీరులో బాధ్యతా రాహిత్యం కనిపిస్తే చర్యలు**
- **కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

విజయవాడ, (నినాదం): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు దినసరి సగటు వేతనం రూ. 300 హక్కుగా పొందేలా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సరైన ప్రణాళికతో పనులు చేపట్టేలా వ్యవహరించాలని, ప్రతి గ్రామ పంచాయతీలోనూ పురోగతి కనిపించాలని, సిబ్బంది పనితీరులో బాధ్యతా రాహిత్యం కనిపిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. బుధవారం కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలం వారీగా, గ్రామపంచాయతీ వారీగా చేపడుతున్న పనులు, హాజరవుతున్న కూలీలు, సగటు వేతనం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ ఏడాది జనవరితో పోల్చితే ఫిబ్రవరి నాటికి కొన్ని మండలాలు, గ్రామపంచాయతీల్లో సగటు వేతనంలో పెరుగుదల కనిపించిందని, పథకం అమల్లో మిగిలిన మండలాలు, గ్రామపంచాయతీలు కూడా లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు క్రియాశీలంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఛూష్ట పారిశ్రామిక శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) సర్వేలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. పోటీతత్వ, ఆరోగ్యకర పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పెంపొందించడం, పారిశ్రామిక యూనిట్ల అవసరాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో సాంకేతిక వినియోగం, నిర్వహణ నైపుణ్యాల్లో లోపాలను గుర్తించి, సరిదిద్దేందుకు కూడా సర్వే ఫలితాలు దోహదం చేస్తాయన్నారు. ఇప్పటివరకు 28,816 యూనిట్ల సర్వే పూర్తయిందని, మిగిలినవాటి సర్వేను కూడా త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సర్వేను వేగవంతం చేసేందుకు ఎప్పటికప్పుడు గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి మార్గనిర్దేశనర చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదేవిధంగా పీఎం విశ్వకర్మ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన వారం రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. నరేగా-ప్లలెపండగ కింద పశువుల షెడ్లకు సంబంధించి 746 పనులు మంజూరు కాగా 451 పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. సీసీ రోడ్లకు సంబంధించి 612 పనులు మంజూరు కాగా 49.51 శాతం మేర పనులు పూర్తయ్యా యని, మిగిలిన రోడ్లను కూడా నెలాఖరులకు పూర్తిచేసేందుకు చొరవ చూపాలని ఆదేశించారు. రైతులకు సంజీవని వంటి పంట పొలాల్లో నీటి కుంటల (ఫార్మ్ పాండ్స్)పై అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.మావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు. వర్చువల్‌గా మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఉభయ గోదావరి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం..!

చికెన్ తినొద్దంటూ ఇంటింటా ప్రచారం..!

తూర్పుగోదావరి, (నినాదం): తూర్పు గోదావరి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కలకలం సృష్టిస్తున్నది. ఇప్పటికే ఈ రెండు జిల్లాల పరిధిలో వరుసగా కోళ్లు పెద్ద సంఖ్యలో మృతి చెందుతున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తమైన మృతి చెందిన కోళ్ల శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపగా బర్డ్‌ఫ్లూగా తేలింది. తూర్పు గోదావరి జిల్లా కానూరు అగ్రహారం, వేల్పూరు లోనూ ఓ కోళ్లను నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపగా.. బర్డ్‌ఫ్లూగా నిర్ధారణ అయ్యింది. ఈ క్రమంలో అధికారులు అగ్రహారం పరిధిలోని రెడ్‌జోన్‌గా ప్రకటించారు. మరో వైపు బర్డ్‌ఫ్లూ నిర్ధారణ అయ్యిన ప్రాంతంలో చికెన్ దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు.గ్రామానికి పది కిలోమీటర్ల పరిధిలో సర్వేలెన్స్ జోన్‌గా నిర్ణయించారు. చుట్టుపక్కల గ్రామాల్లో ఫౌల్ట్రీలు ఉండడంతో పాటుగా కోళ్లు మృతి చెందడంతో ఆ పరిధిలో రెడ్‌జోన్‌గా ప్రకటించి.. పది కిలోమీటర్ల పరిధిలో సర్వేలెన్స్ జోన్‌లుగా గుర్తించాలని కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. అధికారులతో సమావేశం నిర్వహించి ఈ వైరస్‌ను నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. బర్డ్‌ఫ్లూ నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాల్లో జనం కొద్దిరోజులు చికెన్ తినడం మానుకోవడం మంచిదని కలెక్టర్ సూచించారు. బర్డ్‌ఫ్లూ నేపథ్యంలో జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు కోడిగుడ్ల సరఫరాను వారం పాటు నిలిపివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. బర్డ్‌ఫ్లూ వలస పక్షుల కారణంగా సోకి ఉండవచ్చని పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ దామోదర నాయుడు పేర్కొన్నారు. వైరస్ కారణంగా నష్టపోయిన ఫౌల్ట్రీ రైతులకు పరిహారం అందజేస్తామన్నారు. మరో మిర్తిపాడులో బర్డ్‌ఫ్లూ కలకలం సృష్టించింది. ఒకే రోజు ఎనిమిది వేలకుపైగా కోళ్లు మృతి చెందాయి. దాంతో రెండు కిలోమీటర్ల పరిధిలో బఫర్ జోన్‌గా అధికారులు ప్రకటించారు. మరో వైపు అధికారులు బర్డ్‌ఫ్లూ నేపథ్యంలో చికెన్ తినొద్దని ఇంటింటా ప్రచారం చేస్తున్నారు.

కుంకీ ఏనుగుల్ని త్వరగా తీసుకురండి..

అటవీశాఖ అధికారులకు సీఎం ఆదేశం

అమరావతి, (నినాదం): పంటపొలాలపై అడవి పందులు, సక్కలు వంటి వన్యప్రాణులు దాడి చేయడం గురించి అందరికీ తెలిసిందే. ఇక అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉన్న గ్రామాల్లో ఈ పరిస్థితి అధికంగా ఉంటుంది. కొన్నిసార్లు గ్రామాల్లోకి వచ్చి హల్‌చల్ సృష్టిస్తాయి. వాటిని గ్రామ ప్రజలు తరిమి కొడుతుంటారు.ఈక్రమంలో వారిపై దాడి చేయడం.. పలువురు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ఇవే కాదు.. కొన్నిసార్లు ఏనుగుల గుంపు కూడా పంట పొలాలను నాశనం చేస్తాయి.ఈ క్రమంలో కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఈ క్రమంలో అటవీశాఖ అధికారులకు సీఎం చంద్ర బాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. బుధవారం సీఎం చంద్రబాబు మంత్రులు, కార్యదర్శుల వర్క్‌షాప్ లో అటవీ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. చిత్తూరు వంటి జిల్లాల్లో జనావాసాలు, పంట పొలాలపై ఏనుగుల దాడులు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. వాటిని అడ్డుకునేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగుల్ని త్వరగా తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాముని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఈ నేపథ్యంలో కుంకీ ఏనుగుల్ని నియంత్రించే విధానాల్లో 15 మంది కర్ణాటకలో శిక్షణ పొందుతున్నారన్నారు. త్వరలోనే వాటిని తీసు కొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని అనంతరాము తెలిపారు. 2029 నాటికి అటవీ విస్తీర్ణం ఇప్పుడున్న 29 నుంచి 33శాతానికి పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? గాలి నాణ్యతలో ప్రపంచ ప్రమాణాలతో పోలిస్తే ఏపీ ఎన్నో స్థానంలో ఉంది? గాలి నాణ్యత కొలిచేందుకు మన దగ్గరున్న పరికరాలేంటి? అని సీఎం ప్రశ్నించారు.

విజయవాడ సితార గ్రౌండ్స్ ఎగ్జిబిషన్‌లో అగ్నిప్రమాదం

విజయవాడ, (నినాదం): విజయవాడ నగరంలోని సితార గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన జలకన్య ఎగ్జిబిషన్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఎగ్జిబిషన్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఎగ్జిబిషన్‌లో వంట సామాగ్రిలో గ్యాస్ బండలు ఉండడంతో.. అవి సైతం పేలాయి. ఈ ప్రమాదంతో ఈ ఎగ్జిబిషన్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదం ఘటనపై విజయవాడ వెస్ట్ డివిజన్ ఏసీపీ ఎన్ఎస్వీకే దుర్గారావుకు ఫోన్ చేసి హో మంత్రి అనిత ఆరా తీశారు. ఈ ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టం ఏమైనా జరిగిందా? అంటూ వివరాలు అడిగి ఆమె తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్ పేలుడు కారణంగానే మంటలు వ్యాపించాయని.. అయితే వాటిని అదుపులోకి తీసుకు వచ్చామని హోం మంత్రి అనితకు ఆయన వివరించారు.

లడ్డూ కల్తీపై అబద్ధాల ప్రచారం

తాడేపల్లిగూడెం, (నినాదం): టీటీడీ టెండర్లలో ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ నలుగురిని సిట్ అరెస్ట్ చేసిన ఘటనను శ్రీవారి లడ్డూకి వాడే నెయ్యిలో కల్తీ ఆరోపణలకు ముడిపెట్టడం ఒక్క చంద్రబాబుకు మాత్రమే సాధ్యమని మాజీ మంత్రి,వైఎస్సార్‌సీపీ నేత కొట్టు సత్యనారాయణ మండిపడ్డారు.తాడేపల్లిగూడెంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూలో కల్తీనెయ్యి వినియోగించారంటూ ఎటు వంటి ఆధారాలు లేని ఆరోపణలు చేయడంపై సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసినా చంద్రబాబులో మాత్రం మార్పు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన ఈ అంశంలో నిర్దిష్టమైన ఆధారాలు లేకుండానే ఇష్టారాజ్యంగా చంద్రబాబు, ఆయనకు నిత్యం భజన చేసే ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తున్నారని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల వైఫల్యాలను వైఎస్సార్‌సీపీ బయటపెడు తుందనే భయంతో చంద్రబాబు గత ఏడాది సెప్టెంబర్ నెలలో ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి భక్తులు తల్లడిల్లేలా తప్పుడు ఆరోపణలు చేశారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో పందికొవ్వు, గొడ్డు కొవ్వు కలిసాయంటూ ఒక పథకం ప్రకారం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు సెప్టెంబర్ 18వ తేదీన ప్రకటించారు. తరువాత సెప్టెంబర్ 25న కేసు నమోదు చేశారు. 26వ తేదీన రాష్ట్రప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. తరువాత దీనిపై సుప్రీంకోర్ట్ లో వ్యాజ్యం దాఖలైన నేపథ్యంలో సీబీఐ నేతృత్వంలో సిట్ ను ఏర్పాటయ్యిం ది. నెయ్యిలో కల్తీ జరిగిందనే అంశాన్ని సిట్ నిర్ధారిం చక ముందే ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఆయనకు నిత్యం భజన చేసే ఎల్లో మీడియా నిర్ధారించి తీర్పులు కూడా చెప్పేయడం దుర్మార్గం అని మాజీమంత్రి అన్నారు.

వారసుడు కొడుకే అవ్వాలా.?
కూతుర్లు కారా?

చిరంజీవి వ్యాఖ్యలపై శ్యామల కౌంటర్

చిరంజీవి వ్యాఖ్యలపై శ్యామల స్పందిస్తూ.. వారసుడు కొడుకే అవుతాడా.? కూతుర్లు అవ్వలేరా.. నాకు ఈ వ్యాఖ్యలు అర్థం కాలేదు. చిరంజీగా ఏం ఉద్దేశ్యంతో అని ఉంటాడో తనకే తెలియాలి. వారసుడు కొడుకు మాత్రమే అవ్వాలి అనే ఆలోచన నుంచి చిరంజీవితో పాటు చాలామంది బయటకు వస్తే బాగుంటుంది. ఎందుకంటే ఈ జనరేషన్‌లో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తుంటే కూడా ఇలాంటి వ్యాఖ్యలు సరికావు. చిరంజీవి ఇంట్లో అతడి కోడలు ఉపాసననే ఉంది. ఆమె తన బిజినెస్‌ని ఎంత చక్కగా రన్ చేస్తుంది. వారసులు అనేది కొడుకు మాత్రమే కాదు కూతురు కూడా అవ్వవచ్చు. ఈ విషయంలో ఇంతకంటే ఎక్కువగా మాట్లాడలేను అంటూ చెప్పుకోచ్చింది.

పెట్టుబడులకు పలు సంస్థల క్యూ

ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తమ సంస్థలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయి. అయితే తాజాగా ఏపీ మంత్రి నారా లోకేష్‌ను ఫార్చూన్ 500 కంపెనీ సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న బుధవారం కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి సిఫీ ఛైర్మన్ రాజు వేగేశ్న సుముఖత వ్యక్తం చేశారు.

సంజయ్ మల్హోత్రా సంతకంతో కొత్త 50 నోటు

ముంబయి, (నినాదం): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో కొత్తగా రూ.50 నోట్లను జారీ చేయనుంది. ఆర్‌బీఐ కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంత కంతో ఈ నోట్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం చాలా వరకు నోట్లు మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ పేరుతో ప్రింట్ అయినవే సర్క్యులేషన్‌లో ఉన్నా యి. ఆయన స్థానంలో సంజయ్ మల్హోత్రా గతేడాది డిసెంబర్‌లో గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మహాత్మ గాంధీ సిరీస్‌లో కొత్త రూ.50 నోట్లను జారీ చేయాలని నిర్ణయించినట్లు ఆర్‌బీఐ బుధవారం తెలిపింది. ప్రస్తు తం చలామణీలో ఉన్న పాతనోట్లు చెల్లుబాటు అవుతాయని ఆర్‌బీఐ పేర్కొనింది.

జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా
ప్రజలు ఇవ్వలేదు

**అమరావతి, (

Mahaveer Infoway Ltd — మహావీర్ ఇన్ఫోవే లిమిటెడ్

CIN: L65910TG1991PLC012704

నమోదిత చిరునామా: కంపెనీ యొక్క నమోదిత కార్యాలయము 7-1-24/2/సి, 301/ఎ, ధన్సి సురభి కాంప్లెక్స్, గ్రీన్ ల్యాండ్స్, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500016

టెలి: 91-40-66134054, Fax: 91-40-66134055, Email: info@minfy.com, Web: www.minfy.com

31.12.2024 నాటితో ముగిసిన స్వతంత్ర ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ. లక్షలలో)

క్ర. సం.	వివరములు	త్రైమాసికపు ముగింపు			తొమ్మిది నెలల ముగింపు		సంవత్సర ముగింపు
		31.12.2024 (ఆడిట్‌కానివి)	30.09.2024 (ఆడిట్‌కానివి)	31.12.2023 (ఆడిట్‌కానివి)	31.12.2024 (ఆడిట్‌కానివి)	31.12.2023 (ఆడిట్‌కానివి)	31.03.2024 (ఆడిట్‌అయినవి)
1	నిర్వహణల నుండి మొత్తము ఆదాయము	64.1	101.62	159.74	248.33	483.43	570.72
2	మొత్తం ఖర్చులు	51.41	85.35	140.28	217.63	436.43	609.34
3	ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయించబడిన మరియు /లేదా అసాధారణ ఐటమ్స్‌కు ముందు)	12.69	16.27	19.45	30.71	47.01	(38.62)
4	ప్రస్తుత కాలానికి నికర లాభం/ (నష్టం) పన్నుకు ముందు (మినహాయించబడిన మరియు /లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత)	12.69	16.27	19.45	30.71	47.01	(38.62)
5	ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించబడిన మరియు /లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత)	12.69	16.27	19.45	30.71	47.01	(38.90)
6	ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) (పన్ను తర్వాత) కలిగివుంటాయి మరియు ఇతర సమగ్ర అదాయం (పన్ను తర్వాత))	12.69	16.27	19.45	30.71	47.01	(38.90)
7	చెల్లించిన ఈక్విటి వాటా మూలధనం (ముఖ విలువ ఒక్కొక్క వాటా రూ. 10/- చొప్పున)	550.90	550.90	550.90	550.90	550.90	550.90
	ఒక్కొక్క వాటాకు ఆదాయములు అసాధారణ ఐటమ్స్‌కు ముందు/తరువాత (ఒక్కొక్కటి రూ. 10/-) (సంవత్సరమునకు కాకుండా)						
	బేసిక్:	0.23	0.30	0.35	0.56	0.85	(0.71)
	డైల్యూటెడ్:	0.23	0.30	0.35	0.56	0.85	(0.71)

గమనికలు:

ఎ) పైన తెలిపిన ఫలితములు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 11 ఫిబ్రవరి, 2025న జరిగిన సమావేశంలో కంపెనీ బోర్డు డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

బి) పైన తెలిపిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా యొక్క సారాంశంను సెబి (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. పైన తెలిపిన 31 డిసెంబర్, 2024 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల కొరకు స్వతంత్ర ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్స్ అనగా www.bseindia.com మరియు www.nseindia.com వద్ద కూడా లభ్యమగును.

మహావీర్ ఇన్ఫోవే లిమిటెడ్ కొరకు
సం/-
శ్రీ అశోక్ జైన్,
ఛైర్‌పర్సన్ & మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00043840)

ప్రదేశము: హైదరాబాద్
తేది: 12.02.2025

సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

CIN : L18100TG2007PLC053831

నమోదిత కార్యాలయం : 1వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్ పి రోడ్, సికింద్రాబాద్, టి.జి.-500 003.

కార్పొరేట్ కార్యాలయం : ఎ-101, కన్సా అపార్ట్‌మెంట్, 128, చావోని, కటోల్ రోడ్, నాగపూర్- 440 013 ఎం.హెచ్.

టెలి. నెం.040 27813360, 0712-2591072, ఇ-మెయిల్ : samba.ngp@gmail.com, వెబ్‌సైట్ : www.suryaamba.com

31.12.2024 నాటి ముగింపు కొరకు ఆడిట్‌కాని స్వతంత్ర ఆర్థిక ఫలితాల సమూనా (రూ. లక్షలలో)

వివరములు	త్రైమాసికపు ముగింపు			తొమ్మిది నెలల ముగింపు		సంవత్సర ముగింపు
	31-12-2024 (ఆడిట్ కానివి)	30-09-2024 (ఆడిట్ కానివి)	31-12-2023 (ఆడిట్ కానివి)	31-12-2024 (ఆడిట్ కానివి)	31-12-2023 (ఆడిట్ కానివి)	31-03-2024 (ఆడిట్ అయినవి)
ఆపరేషన్స్ నుండి ఆదాయం (నికరము)	5,565.57	5,402.71	4,912.82	16,001.86	16,379.39	21,937.62
ప్రస్తుత కాలముకు లాభము (పన్నుకు పూర్వము, అసాధారణ మరియు/ లేదా మినహాయించిన ఐటమ్స్)	130.36	22.45	5.90	177.76	137.62	240.79
పన్ను తరువాత ప్రస్తుత కాలముకు లాభము	96.13	(81.66)	4.35	33.57	102.63	175.07
ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం ((ప్రస్తుత కాలమునకు లాభము/ (నష్టము) కలిగియుండి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తర్వాత))	91.01	(86.76)	2.85	18.30	97.06	154.82
పెయిడ్ -అప్ ఈక్విటి షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ.10)	293.19	293.19	293.19	293.19	293.19	293.19
రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు	-	-	-	-	-	5,888.60
ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (వార్షికం కానిది) (రూపాయలలో)						
(ఎ) బేసిక్	3.28	(2.79)	0.15	1.14	3.50	5.97
(బి) డైల్యూటెడ్	3.28	(2.79)	0.15	1.14	3.50	5.97

* రిపోర్టింగ్ సమయం కొరకు ఎటువంటి మినహాయించిన మరియు అసాధారణ ఐటమ్స్ ఏమి లేవు.

గమనికలు:

1) కంపెనీ యొక్క 31 డిసెంబర్, 2024 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు సిఫార్సు చేసి మరియు 12 ఫిబ్రవరి, 2025న జరిగిన కంపెనీ యొక్క బోర్డు సమావేశంలో ఆమోదించడమైనది. కంపెనీ యొక్క 31 డిసెంబర్, 2024 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు స్వతంత్ర ఆర్థిక ఫలితాలను సవరించకుండా పరిమిత సమీక్షా రిపోర్టును దాఖలు చేసినట్లు చట్టబద్ధ ఆడిటర్లు ఖరారు చేసినారు.

2) క్రితం చూపిన ఫిగర్లను రీగ్రూప్ చేసి అవసరమైన చోట్ల పరిశీలించి ప్రస్తుత సమయంలో ఖరారు చేసినారు.

3) పైన తెలిపిన వివరమైన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల నమూనా సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. వివరణాత్మక ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా కంపెనీ వెబ్‌సైట్ అనగా www.suryaamba.com మరియు స్టాక్‌ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా BSE లిమిటెడ్ (www.bseindia.com) లో లభించును.

సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ కొరకు
సం/-
వీరేందర్ కుమార్ అగర్వాల్
(మేనేజింగ్ డైరెక్టర్)
DIN : 00013314

తేది: 12.02.2025
ప్రదేశం: సికింద్రాబాద్

వరంగల్ వచ్చే ధైర్యం

చేయని రాహుల్

ప్రజలు నిలదీస్తారనే భయంతో పారిపోయారు

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

హైదరాబాద్, (నినాదం):

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్ వచ్చే ధైర్యం లేక పారిపోయారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో జాగృతి మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకిచ్చిన హామీలపై నిలదీస్తారనే భయంతో రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారని ఆరోపించారు. వరంగల్ లో రాహుల్ గాంధీ చ్చిన రైతు డిక్లరేషన్ అమలే కాలేదని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పితే ప్రజలు ఊరుకోబోరని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ఎక్కడా తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఇక్కడి కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మకం లేక ఎన్నికలప్పుడు ఢిల్లీనుంచి నాయకులను తీసుకొచ్చారని విమర్శించారు. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ వచ్చి చిలుక పలుకులు పలికారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖం కాదు. సోనియా, ప్రియాంక, రాహుల్ గాంధీల ముఖం చూసి మహిళలు కొంత వరకు ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు అయినా మహిళలకు 2500 ఇవ్వడం లేదు . రేవంత్ రెడ్డి మహిళలకు రూ .35 వేల చొప్పున బాకీ పడ్డారని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిరదని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో క్రైమ్‌రేటు 20 శాతం పెరిగిందని అన్నారు. ఆడపిల్ల కాలేజీకి వెళ్తే ఇంటికొచ్చే వరకు ఎదురుచూసే పరిస్థితి ఏర్పడిరదని, శివారు ప్రాంతాల్లోని ఇళ్లలో దొంగలు చెలరేగుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఒక్క మతకల్లోలం జరగలేదని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాకా ఎక్కడో ఒక చోట తరుచూ మతకల్లోలాలు జరుగుతున్నాయి,రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీటీవీల్లో 70 శాతం పనిచేయడం లేదని ఆరోపించారు. భద్రత కోసం కూడా మహిళలు పోరాటం చేయాల్సి రావడం బాధాకరమని అన్నారు. కేసీఆర్ పై అక్కసుతో కేసీఆర్ కిట్‌లను నిలిపివేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వం లేకుండా ప్రవర్తిస్తుందని కవిత దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిరదని, ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చి బస్సుల సంఖ్యను తగ్గించారని, బీడీ కార్మికులకు పెన్షన్ ను 4 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ADITYA BIRLA CAPITAL — ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ఇండియన్ రేయాన్ కాంపౌండ్, వేరావల్, గుజరాత్- 362266

కార్పొరేట్ కార్యాలయం: 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లాన్ కాంప్లెక్స్, హబ్ మాల్ సమీపాన, గోరెగావ్ (ఈస్ట్) ముంబయి- 400063, మహారాష్ట్ర.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్")లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద.

ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిఎఫ్ఎల్) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. డిమాండ్ నోటీసు(ల)ను స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నోటీసు రూల్స్ ప్రకారం అతికించబడింది మరియు ప్రచురణ ద్వారా అందజేయబడింది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి: పై వాటికి సంబంధించి సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన ఏవేని వ్రాతపూర్వక/ఇతర పత్రములు మరియు రుణ ఒప్పందంతో చదవబడు చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేదీ వరకు కాలమ్(డి)లో తెలుపబడిన సంబంధిత తేదీల నుండి దిగువ వివరించిన విధముగా తదుపరి వడ్డీతో పాటు వారి సంబంధిత పేర్లకు ఎదురుగా దిగువ సూచించిన మొత్తాన్ని సంబంధిత నోటీసు/ల తేదీ నుండి 60 రోజులలోగా ఎబిఎఫ్ఎల్‌కు చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీత/చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు)కు మరొకసారి ఈ నోటీసు ద్వారా కోరడమైనది. రుణం యొక్క తిరిగి చెల్లింపు కొరకు సెక్యూరిటీగా దిగువ సెక్యూర్డ్ ఆస్తి(లు) సదరు రుణగ్రహీత ద్వారా ఎబిఎఫ్ఎల్‌కు తనఖాపెట్టబడినవి.

క్ర. సం.	రుణగ్రహీత (ల) పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఏ తేది	స్థిరాస్తి వివరణ
1	1. మెస్సర్స్ నైస్ వీడియో విజన్ మరియు ప్రొప్రైటర్ శ్రీ మొహమ్మద్ అబ్దుల్ హమీద్, 2. శ్రీ మొహమ్మద్ అబ్దుల్ హమీద్, తండ్రి మొహమ్మద్ అబ్దుల్ కరీం 3. శ్రీ మహ్మద్ షాహీన్ బేగం, భర్త మొహమ్మద్ అబ్దుల్ హమీద్ 4. శ్రీ మొహమ్మద్ అబ్దుల్ కరీం, తండ్రి శ్రీ అబ్దుల్ మజీద్ చిరునామా 1 : ఇంటి నంబర్ 19-1-430/1, దూద్ బౌలి కామాటిపుర, హైదరాబాద్ 500 064. ఇ-మెయిల్: Mr.Mohdabdulameed@Rediffmail.Com /Mr. Mohdabdulameed1@Rediffmail.Com, Mahameed66@Gmail.Com; మొబైల్ నం. : 9849454107 / 9052002773 / 8978646523. రుణ ఖాతా నం. : ABHYDSTS000000636877 & ABHYDSTS000000832254	07.02.2025 & 03.02.2025 రావల్సిన బకాయి మొత్తం 07.02.2025 నాటికి రూ. 95,54,438.93	ఎ.పి., హైదరాబాద్, కామటిపుర, దూద్‌బౌలి వద్ద ఉన్న 104.32 చ.మీ.లకు సమానమైన లేదా 124.77 చ.గ.ల విస్తీర్ణము కలిగిన గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు & రెండవ అంతస్తు కలిగిన మున్సిపల్ నం. 19-1-430/1 గల ఇంట్లో 5/6వ అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటా యావదాస్తి. సరిహద్దులు - ఉత్తరం: పొరుగువారి ఇంటి నం. 19-1-430, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: పొరుగువారి ఆస్తి & లేన్.
2	1. మెస్సర్స్ దివా బ్యూటీ కాస్మోటిక్స్, ప్రొప్రైటర్ శ్రీమతి కాశ్వీ రాజంపేట 2. శ్రీమతి కాశ్వీ రాజంపేట 3. శ్రీ అబ్దుల్ రహీమ్ సయ్యద్ 4. శ్రీ సయ్యద్ మహమ్మద్ హయత్, చిరునామా 1: 4-7-11/6, ఇందిరా నగర్, నాచారం సర్కిల్ 1 హైదరాబాద్-500 076. ఇ-మెయిల్: Shaikkashvi@ Gmail.Com / Syedabdul@Gmail.Com /Mohammedhayath.S@Gmail.Com; మొబైల్ నం. : 6305272202 / 9700354547 / 8121509861 రుణ ఖాతా నెం.: ABHYDSTS000000735738 & ABHYDSTS000000608220	06.02.2025 & 03.02.2025 రావల్సిన బకాయి మొత్తం 06.02.2025 నాటికి రూ. 68,48,676/-	మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, నాచారం గ్రామం, రాఘవేంద్ర నగర్ కాలనీ, బ్లాక్ నెం.7 వద్ద ఉన్న సర్వే నెం. 143లోని 324 చ.గ.లు లేదా 270.86 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి, ప్లాట్ నెం.4, ఇంటి నం. 4-7-9/2/1 (పిటిఐఎన్ నం. 1010400470) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు గల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 3, తూర్పు: 25 వెడల్పు గల రోడ్డు. పడమర: పొరుగువారి భూమి.
3	1. మెస్సర్స్ అనిత అద్ది మరియు కమీషన్ మెర్చంట్, ప్రొప్రైటర్: దేశభక్తుల శివ కుమార్, 2. శ్రీమతి దేశభక్తుల శివ కుమార్ తండ్రి రాజా మొగిలి దేశభక్తుల 3. దేశభక్తుల శ్వేత భర్త దేశభక్తుల శివ కుమార్ చిరునామా 1: షాప్ నెం. 92, ఎనుమాముల వరంగల్, తెలంగాణ-506 006, చిరునామా 2: క్వార్టర్ నం. 145, లక్ష్మీ మెగా టౌన్ షిప్, దేశాయిపేట్ సికెఎం కళాశాల, వరంగల్, తెలంగాణ-506 006, ఇ-మెయిల్: Shivakumardeshabathula@Gmail.Com, Aswethaswetha@Gmail.Com; చిరునామా 2: ఇం. నం. 2-2-196, నెహ్రూ నగర్, నయీమ్ నగర్, హనుమకొండ నగరం & జిల్లా, తెలంగాణ-506001. మొబైల్ నం. : 9705117876 / 8886130140, రుణ ఖాతా నం.: ABWARSTS000000813707	06.02.2025 & 03.02.2025 రాపల్సిన బకాయి మొత్తం 06.02.2025 నాటికి రూ. 1,03,57,940/-	వరంగల్ ఆర్ ఓ, సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హనుమకొండ జిల్లా, నయీం నగర్, నెహ్రూ నగర్ వద్ద ఉన్న 149.50 చ.గ.లు (లేదా) 124.99 చ.మీ.ల విస్తీర్ణంలో ఇం.నెం. 2-2-196 (భాగము) గల ఖాళీ ప్రదేశముతో ప్రస్తుతమున్న ఆర్.సి.సి. & ఎ.సి. షీట్ రూఫ్ గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: విక్రయదారు ఇం.నెం. 2-2-196 (భాగం)లోని మిగిలిన భాగము గల ఇల్లు, పశ్చిమం: శ్రీమతి విజయ రెడ్డి ఇల్లు, ఉత్తరం: నాలా (పెద్ద మోరి), దక్షిణం: 30'-0" వెడల్పు రోడ్డు. వరంగల్ ఆర్ ఓ, సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధి క్రింద గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హనుమకొండ జిల్లా, నయీం నగర్, నెహ్రూ నగర్ వద్ద ఉన్న 149.50 చ.గ.లు (లేదా) 124.99 చ.మీ.ల విస్తీర్ణంలో ఇం.నెం. 2-2-196 (భాగము) గల ఖాళీ ప్రదేశముతో ప్రస్తుతమున్న ఆర్.సి.సి. & ఎ.సి. షీట్ రూఫ్ గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: శ్రీమతి అంజలి ఇల్లు, పశ్చిమం: విక్రయదారు ఇం.నెం. 2-2-196 (భాగం)లోని మిగిలిన భాగము గల ఇల్లు, ఉత్తరం: నాలా (పెద్ద మోరి), దక్షిణం: 30'-0 వెడల్పు రోడ్డు.

చెల్లింపు మరియు/లేదా విడిపించుకునే తేది వరకు వెచ్చించిన అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాతో పైన తెలిపిన తేదీగల సంబంధిత డిమాండ్ నోటీసులలో మరింత స్పష్టముగా తెలుపబడిన విధముగా రేటు వంతున తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతో సదరు రుణగ్రహీత పైన తెలిపిన విధముగా ఎబిఎఫ్ఎల్‌కు చెల్లించుటలో విఫలమైనట్లయితే, వ్యయాలు మరియు పరిణామాల మేరకు సదరు రుణగ్రహీత/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల) నష్టపూచీలపై సదరు చట్టము మరియు వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) పై ఎబిఎఫ్ఎల్ ముందుకు సాగెను.

ఎబిఎఫ్ఎల్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర ద్వారా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) బదిలీ చేయుటకు సదరు చట్టము క్రింద సదరు రుణగ్రహీత/ చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) నిషేధించబడినారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)లోని సెక్షన్ 13(2) క్రింద దీనిని ఆఖరి నోటీసుగా కూడా గమనించగలరు. వారి పూర్తి నష్టపూచీలు, బాధ్యత & వ్యయాల మేరకు రుణగ్రహీత(ల)కు వ్యతిరేఖముగా పైన తెలుపబడిన హక్కులలో అన్నిటిని లేదా ఏదేనిని ఎబిఎఫ్ఎల్ వినియోగించుకుంటుంది తెలియజేయాల్సిన అవసరం లేదు.

సం/-
అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్

ప్రదేశం: హైదరాబాద్/ రంగారెడ్డి/ వరంగల్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్
తేది: 12.02.2025

NCC బ్లూవాటర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్

(CIN: L05005TG1992PLC014678)

రిజిస్టర్డ్ ఆఫీస్ : NCC హౌస్, మాదాపూర్, హైదరాబాద్-500081, ఫోన్ నెం. 040-2326 8888, ఫ్యాక్స్ నెం. 040-23125555, E-mail: investors@nccbpl.com / www.nccbpl.com

31 డిసెంబర్, 2024 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల స్టేట్‌మెంట్ (రూ.లక్షలలో)

క్ర. సం.	వివరములు	త్రైమాసిక ముగింపు	తొమ్మిది నెలల ముగింపు	త్రైమాసిక ముగింపు
		31.12.2024 (ఆడిట్ కానివి)	31.12.2024 (ఆడిట్ కానివి)	31.12.2023 (ఆడిట్ కానివి)
1	ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము	12.32	38.89	19.44
2	ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్నుకు, మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము)	4.33	15.27	15.95
3	ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుకు పూర్వము, (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత)	439.07	450.01	15.95
4	ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుకు తర్వాత, (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత)	375.23	383.33	11.77
5	చెల్లించిన ఈక్విటి షేర్ క్యాపిటల్ (ఒక షేర్‌కు రూ.10/- ముఖ విలువ)	775.00	775.00	775.00
6	ప్రస్తుత కాలమునకు ఒక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) (వార్షికము కానివి) బేసిక్ & డైల్యూటెడ్	4.84	4.95	0.15

గమనిక:

1) పైన తెలిపిన ఫలితాలు తేది: 12 ఫిబ్రవరి, 2025న జరిగిన కంపెనీ బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి మరియు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి.

2) SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద అవసరమైనట్టుగా స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలు చేయబడిన త్రైమాసికపు/ తొమ్మిది నెలల ముగింపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశం పైన తెలుపబడినది. త్రైమాసికపు/ తొమ్మిది నెలల ముగింపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్ సైట్స్ (www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ : (www.nccbpl.com) వద్ద లభిస్తాయి.

3) 31 డిసెంబర్, 2025 నాటి త్రైమాసికపు/ తొమ్మిది నెలల ముగింపు పైన తెలిపిన ఆర్థిక ఫలితాలపై కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు పమితి సమీక్ష నిర్వహించినారు.

4) 31 డిసెంబర్, 2025 నాటి త్రైమాసికపు/ తొమ్మిది నెలల ముగింపు కొరకు భూమి అమ్మకంపై లాభమునకు సంబంధించి అసాధారణ ఐటము రూ.434.74 లక్షలు.

బోర్డు ఆదేశానుసారం
ఎన్‌సిసి బ్లూవాటర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తరపున
వి. దినేష్ రాజు, డైరెక్టర్
DIN : 07854009
సమావేశపు ఛైర్మన్

ప్రదేశము: హైదరాబాద్
తేది: 12.02.2025

మణుగూరులో ఘరానా మోసం

అప్పిచ్చిన వారికి లీగల్ నోటీస్ - మూడు కోట్ల రూపాయలకు ఐపి పెట్టి పరారైన వ్యాపారులు - లబో దిబో మంటున్న బాధితులు

మణుగూరు ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఘరానా మోసం మంగళవారం నాడు వెలుగులోకి వచ్చింది. మణుగూరు పట్టణంలో కిరాణా వ్యాపారులు రామలక్ష్మణులు అనే ఇద్దరు అన్నదమ్ములు మణుగూరులో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారి దగ్గర,అయిన వారి దగ్గర ఒకరికి తెలవకుండా మరొకరి దగ్గర సుమారు మూడు కోట్ల రూపాయలకు అప్పులు చేశారు. అప్పులు ఇచ్చిన వారికి రకరకాల కారణాలు చెబుతూ కొద్ది నెల లు కాలంగా బురిడీ కొట్టిస్తూ కాలం గడిపారు. అప్పిచ్చిన వారికి నమ్మకం కలిగే విధంగా కొంతకాలం వడ్డీ డబ్బులు చెల్లించి వారికి నమ్మకం కలిగించారు. కొంతకాలం నుండి అప్పిచ్చిన వారికి వడ్డీలు చెల్లించకపోవడంతో గట్టిగా నిలదీయడంతో మాయమాటలతో కాలయాపన చేస్తూ వడ్డీలు సైతం ఎగగొట్టడం జరిగింది. దుర్బుద్ధితో ఉన్న ఇద్దరు వ్యాపారులు అప్పిచ్చిన వారికి కుచ్చుటోపి పెట్టేందుకు పథకం వ్యూహరచన చేయడం జరిగింది. సొంత బంధువు అన్న భార్య దగ్గర కూడా 20 లక్షలు భూమి తాకట్టు పెట్టించి తీసుకోవడం జరిగిందని వాళ్ల వదిన రామలక్షీ లబోదిబోను మొత్తుకుంటుంది. వ్యాపారులు జనాలకి ఐపి బెట్టి కొత్తగూడెం పట్టణంలో ఓ ప్రముఖ న్యాయవాది ద్వారా లీగల్ నోటీసులు పోస్టల్ ద్వారా పంపిణీ చేయించారు. అప్పులు ఇచ్చిన వాళ్ళందరికీ లీగల్ నోటీసులు జారీ చేస్తూ, మీరు అప్పించింది యదార్థం మేము తీసుకుంది యదార్థం కానీ వ్యాపారంలో నష్ట పోవడం వలన మీ డబ్బులు మీకు తిరిగి చెల్లించలేక పోవుచున్నామని లీగల్ నోటీసు ద్వారా వారికి సమాచారం అందించారు. దీంతో నోటీసులు అందుకున్న వాళ్లంతా షాపు వద్దకు వచ్చి లబో దిబోమని గొడవ చేయగా రాత్రికి రాత్రికి షాపుకు తాళాలు వేసి రామలక్ష్మణులు ఇద్దరు పిల్లలతో సహా పారిపోయినట్లు సమాచారం. ఇదే విషయమై పోలీసులను ఆశ్రయించగా లీగల్ నోటీసులను పరిశీలించగా ఇది కేవలం సివిల్ మ్యాటరు పోలీస్ కి

సంపాదకీయం

కులాల కుంపట్లో చలికాచుకుంటున్న రాజకీయ పార్టీలు !

ఏరోజుకు ఏది అవసరమో అది మాట్లాడడం..ఆయా వర్గాలను ఆకట్టుకునేలా చెప్పడం రాజకీయ పార్టీలకు షరా మామూలు అయ్యింది. దేశంలో బడుగు,బలహీన వర్గాలతో పాటు, నిమ్న వర్గాలను దువ్వడంలో రాజకీయ పార్టీలు ఆరితేరాయి. తాజాగా ఇప్పుడు ఎస్సీవర్గీకరణ, బిసి కులగణన వ్యవహారం నడుస్తోంది. ఈ రెండు వర్గాలను ఆకట్టుకునేందుకు ఆయా పార్టీలు జెండాలెత్తుకున్నాయి. తామే వారికి రక్షణ కవచమని, వారి అభ్యున్నతే తమ రాజకీయం అని చెబుతున్నాయి. తెలంగాణలో బిసి కులగణన సరిగా జరగలేదని బిజెపి, బిఆర్ఎస్ వాదిస్తున్నాయి. పక్కా ప్రణాళికతో చేపట్టామని కాంగ్రెస్ చెబుతోంది. ఎవరు కరెక్ట్..ఎవరు రాంగ్ అన్నది ఆయా వర్గాల ప్రజలు విశ్లేషించుకుంటున్నారు. నిజానికి ఏ పార్టీ కూడా ఈ కులాలకు పెద్దపీట వేయడంలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా దళితుడైన మల్లికార్జున ఖర్గే ఎన్నికైనా అది పేరుకు మాత్రమే. పెత్తనం, వ్యవహారమంతా రాహుల్, సోనియా, ప్రియాంకల గుప్పిట్లో ఉంది. అదో కుటుంబ పార్టీగా మారింది. బిఆర్ఎస్‌లో అయితే పక్కా కుటుంబ పార్టీయే. టిడిపి కూడా మరీ కుటుంబ పార్టీ అనక తప్పదు. వీరంతా ఇప్పుడు కులాల ఉద్ధరణకు వీరతాళ్లు వేసుకున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు ప్రేమలేదని, వారిని మోసం చేశారని తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్‌లు అంటున్నాయి. అందుకే ఇప్పుడు బిజెపి కూడా బిసి అధ్యక్షుడిని చేస్తుందన్న ప్రచారం ఉంది. కాంగ్రెస్ ఇప్పటికే బిసిని అధ్యక్షుడిగా చేసేసింది.బిఆర్ఎస్‌లో ఆ ఛాన్స్ లేదు. అక్కడ వెలమదొరలు తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. టిడిపిలో చంద్రబాబు కుటుంబం తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. ఇలా పార్టీల్లోనే న్యాయంచేయలేని వారు ఎస్సీ, బిసిలకు న్యాయం చేస్తామంటే నమ్మడం ఎలా అన్నదే సమస్య. దేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సమాఖ్యలు అన్నీ అగ్రవర్ణాల నాయకత్వంలోనే నడుస్తున్నాయి. కమ్యూనిస్టుల్లో కూడా అగ్రకులాలదే పెత్తనం అని వేరుగా చెప్పనక్కరలేదు. తమ గుప్పిట్లో అధికారం ఉండాలి...కానీ తము మాత్రం కింది కులాల వారికి అండగా ఉన్నామని చెప్పుకోవాలన్న తలబిరుసుతనంతో ఆయా పార్టీల నేతలు ఉన్నారు. అందుకే పార్టీ నాయకత్వ మైనా, అధికార పెద్దరికమైనా చేజారిపోకుండా జాగ్రత్త పడుతూనే ఉంటారు. ఇప్పటికీ తక్కువ కులాల్లో జాతి వివక్ష కొనసాగుతోంది. దీనిని తొలగించి వారిని సమాజంలో అందరితో సమానంగా చేయడానికి ప్రయత్నాలు సాగడం లేదు. అంతెందుకు కులవ్యవస్థ నిర్మూలనకు ఎవ్వరూ పోరాడడం లేదు. కులాల పేరు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు అలవాటు పడ్డ వీరు కలుఆలను సజీవంగా కొనసాగించేలా చేస్తున్నారు. బడుగువర్గాల, శ్రమజీవుల ప్రతినిధులమని చెప్పుకొనే పార్టీల్లో కూడా ఈ జాడ్యం కొనసాగడం దారుణం. మరోవైపు అగ్రకుల అధిపత్యానికి విరుద్ధంగా..పాలనలో తమ వాటా, భాగస్వామ్యం కోసం దేశం లోని బిసిలు, దళితులు గట్టిగా పోరాడలేక పోతున్నాయి. కాన్షీరామ్ బిఎస్‌పి స్థాపించి సంచలనం సృష్టించినా, అధికార యావలో ఆ పార్టీ కొట్టుకుపోయింది. అంతెందుకు తెలంగాణలో దళిత ఉద్ధరణ అంటూ బయలుదేరి బిఎస్‌పిలో చేరిన ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా అధికార యావలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పిన ఆయన చివరకు అదేపార్టీ చంకనెక్కారు. అంటే ఏదో ఓక డబ్బున్న పార్టీలో చేరితే తప్ప మనుగడ లేదని ఆయన గుర్తించివుంటారు. నిజానికి బిసిలు సమగ్ర కులగణన కోరుతున్నారు. మాదిగలు ఎస్‌సి రిజర్వేషన్లలో తమ వాటా తేల్చమంటున్నారు. తాజాగా ఎబిసిడి వర్గీకరణ జరగాలని మందకృష్ణమాదిగ కోరుతున్నారు. వీరి డిమాండ్లు క్రమంగా రాజకీయ ప్రాధాన్యతను పొందాయి. గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలు వీటి ప్రస్తావన తేక తప్పలేదు. తాజాగా ఇప్పుడు పంచాయితీ ఎన్నికలు రావడంతో అన్నిరాజకీయ పార్టీలు బిసిలకు తామే ప్రతినిధులం అన్నట్లుగా బయలుదేరాయి. తొమ్మిదన్నరేళ్లు అన్ని వర్గాలను అణగదొక్కి, తెలంగాణ పేరు చెప్పి దోచుకున్న బిఆర్ఎస్ నేతలుకూడా బిసిలపట్ల ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపిస్తే దేశంలో బిసిల కులగణన చేపడతామని రాహుల్ గాంధీ చెబుతూ వచ్చారు. ఎస్‌సి రిజర్వేషన్లలో మాదిగలకు న్యాయం చేస్తామని భరోసా ఇస్తూ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార వేదికపై మందకృష్ణ మాదిగ కన్నీళ్లు తుడిచారు. నిజం ఏమిటంటే ఈ రెండు సమస్యలు రాజకీయ క్షేత్రంలో పావులుగా వాడుకోవడానికి అన్ని పార్టీలకు ఉపయోగపడుతున్నాయి. ఏ ప్రధాన రాజకీయ పార్టీకి వీరి డిమాండ్ల పట్ల చిత్తశుద్ధి లేదనడంలో సందేహం లేదు. తమ రాజకీయ నిచ్చెనను ఎక్కడానికి వీరు మెట్లుగా ఉపయోగపడతారు కాబట్టి వారి గురించి మాట్లాడుతున్నారు. వారి సమస్యలను అధ్యయనం చేసి, వారి ఆకాంక్షలను నెరవేర్చి ఆయా వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్న ఆసక్తి ఏ రాజకీయపార్టీకి లేదనే చెప్పాలి. పైగా వారిని ఎదగకుండా చేసి, ఉన్నచోటనే ఉంచి అవసరానుగుణంగా వాడుకోవాలన్న రాజకీయ దురుద్దేశం కూడా ఆయా పార్టీ నేతలకుంది. దేశంలోని బిసిలు, మాదిగలు కోరుకుంటున్న విధంగా విధాన కల్పన చేయాలనీ ఏ ప్రభుత్వానికి లేదు. కింది కులాలు ఎదిగి తమ పీఠాలు కదిలించకుండా సకల జాగ్రత్తలు ఆ నాయకులు తీసుకుంటారు. నిజానికి దేశం అభివృద్ధిలో పయనించాలంటే పేద, ధనిక వర్గాలను గుర్తించి వారికి పథకాలు అందచేయాలి. దళిత,బిసి వర్గాలను గుర్తించి వారి ఆర్థిక స్థోమత ఆధారంగా పతకాలు రచించాలి. విద్య,ఉద్యోగ రంగాల్లో వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయంగా వారిని భాగస్వాముల ను చేయాలి. కులనిర్మూలన చేసి భారతజాతిని ఏకంచేయాలి. అలాచేసే ధైర్యం ఉందా అన్నది చెప్పాలి. కులాల కుంపట్లు రాజేసి రాజకీయ లబ్ది పొందే రాజకీయ స్వార్థ పరుల పట్ల ఆయా కులాల వారు జాగ్రత్తగా ఉండడం అవసరం.

బహుముఖ ప్రజ్ఞాశాలి
జీడిగుంట రామచంద్రమూర్తి

ఫిబ్రవరి 13... జీడిగుంట జయంతి

ప్రముఖ సినీ రచయిత, ప్రయోక్త, సాహితీవేత్త, కథలు, నాటకాలు, నాటికలు, నవలలు, సినిమా మాటల రచయిత జీడిగుంట రామచంద్ర హైదరాబాద్ రేడియో కేంద్రంలో 28 ఏళ్ల పాటు పనిచేసి పదవీ విరమణ చేశారు. హైదరాబాదు, ఆకాశ వాణిలో ప్రసారమైన 'కార్మికుల కార్యక్రమం'లో ఆయన బాలయ్యగా సుపరిచితులు. అందులోని చిన్నక్క, ఏకాంబరం, బాలయ్య పాత్రలు అప్పట్లో ఎంతో పాప్యులర్ అయ్యాయి. జీడి గుంట రామచంద్ర మూర్తి ప్రముఖ సాహితీవేత్త. రేడియో నాటకాలు రాయడం, వాటిల్లో నటించడంబీ కథలు, నాటికలు, నవలలు, సినిమాలకు సంభాషణలు, అనువాద వ్యాసాల రచన... ఇలా అన్నింట్లో తన కలానికున్న సత్తా చాటారు.1940లో ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలులో జన్మించిన జీడిగుంట రామచంద్ర మూర్తి విద్యాభ్యాసం అనంతరం వరంగల్ సహకార బ్యాంకులో కొంతకాలం ఉద్యోగంచేశారు. ఆ తర్వాత కొన్నాళ్లపాటు విద్యాశాఖలో కూడా పనిచేశారు. 1971లో ఆకాశ వాణిలో ప్రయోక్తగా చేరి.. పూర్తిస్థాయి రేడియో కళాకారుడిగా కొనసాగారు. హంసగమన.. ఆయన రాసిన తొలి కథ. ఆ తర్వాత 400 కథలు, 40 నాటకాలు, 8 నవలలు రాశారు రేడియో, టెలివిజన్, సినిమాల ద్వారా ఆయన రచనలు ప్రాచుర్యం పొందాయి. ఆయన ప్రముఖ తెలుగు రచయిత. ఆయన ఆలిండియా రేడియో, హైదరాబాదు కేంద్రంలో 28 సంవత్సరాల పాటు తన సేవలనందించారు. కేవలం రచనపై ఉన్న ఆసక్తితోనే ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలో ప్రభుత్వ ఉద్యోగం వదులుకుని ఆకాశ వాణిలో అడుగుపెట్టి పదవీ విరమణ వరకు అందులోనే ఉండి పోయారాయన..ఆయన "కుటుంబ నియంత్రణ" విభాగంలో స్క్రిప్ట్ రచయితగా, తర్వాత "నాటక విభాగం"లో కార్యక్రమ నిర్వహణాధికారిగా పనిచేశారు. అప్పుడే దాదాపు 40 నాటికల్ని, నాటకాల్ని రాసి ప్రసారం చేశారు. అలాగే ప్రయోక్తగా మల్లాది వెంకట కృష్ణమూర్తి (మందాకిని), ముదిగొండ శివప్రసాద్ (అనుభవ మంటపం), వాసిరెడ్డి సీతాదేవి (ఉరితాడు), యండమూరి వీరేంద్రనాథ్ (నిశ్శబ్దం నీకూ నాకూ మధ్య) లాంటి ప్రముఖ రచయితల నవలలను రేడియో నాటకాలుగా ప్రసారం చేశారాయన. రేడియోలో ఆదివారాల్లో వచ్చే "కార్మికుల కార్యక్రమం"లో "బాలయ్య"గా ఆయన పాత్ర పోషించారు. సుమారు నాలుగేళ్లు ఈ కార్మికుల కార్యక్రమాన్ని నిర్వహించి రికార్డు సృష్టించారు.ఆయన ప్రముఖ నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు నిర్మించిన అమెరికా అబ్బాయి సినిమాకు కథ రాసారు. ఈ ప్రశ్నకు బదులేది, పెళ్లిళ్లోయ్ పెళ్లిళ్లు అనే సినిమాలకు సంభాషణలు రాశారు. మరో మాయాబజార్, అమృత కలశం చిత్రాలకు సహ రచయితగా వ్యవహరించారు. టెలివిజన్ లో బాగా ప్రేక్షకాదరణ పొందిన 'మనోయజ్ఞం' సీరియల్‌కు 40 ఎపిసోడ్లకు స్క్రిప్ట్ రాశారు.నిన్నటి కొడుకు కథలు, ఆత్మ ఘోష (నాటకం)- 2004 తెలుగు విశ్వ విద్యాలయ సాహితీ అవార్డు లభించింది. ప్రేమకు మిగిలింది, గోదానం, అమూల్యం, నిన్నటి కొడుకు, అమ్మకో ముద్దు, కథలు, వెండితెర సాక్షిగా, గుడిలో పువ్వు ఆయన ప్రముఖ రచనలు.ఆయనకు ముగ్గురు కొడుకులు.రెండో కుమారుడు జీడిగుంట శ్రీధర్ టీవీ సీరియళ్లలో నటుడు. అలాగే వెండితెరపై వర్ధమాన నటుడు వరుణ్ సందేశ్ ఆయన పెద్ద కుమారుడు విజయ సారథి కుమారుడు. మనుమరాలు వీణా సాహితి కూడా పాటల రచయిత్రి. ఆమె అలా మొదలైంది సినిమాలో పాటలను వ్రాసారు. చాట్ల శ్రీరాములు నెలకొల్పిన "ప్రతిభా పురస్కారం" 2015 సంవత్సరానికి గానూ లభించింది.2015 మన్మథ నామ సంవత్సర కళారత్న పురస్కారాన్ని "సాహిత్యం" విభాగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందజేసింది. సారా నిషేధ ఉద్యమంపై రచించిన 'పరివర్తన'కు ఉత్తమ రచయితగా నంది అవార్డు, 'ఊర్మిళ-ఉగాది రచనల పోటీ'కు ద్వితీయ ఉత్తమ రచయితగా నంది అవార్డు, దూరదర్శన్‌లో ప్రసారమైన 'పునరపి' సీరియల్‌కు ఉత్తమ టెలీఫిల్మ్ రచయితగా నంది అవార్డు, 'భర్తృహరి సుభాషిత కథలు' లఘుచిత్రాలకు ఉత్తమ కథా రచయితగా నంది అవార్డు, "గుండెపోటు" అనే కథకు 2007 సంవత్సర సోమేపల్లి సాహితీ పురస్కారం అందుకున్నారు. 2020లో కారోనా కాటుకు బలై నవంబర్ 10న ఈ లోకాన్ని విడిచి వెళ్ళారు.

- రామ కిష్టయ్య సంగన భట్ల...

భారత కోకిల సరోజినీ దేవి

ఫిబ్రవరి 13 సరోజినీ దేవి జయంతి

"దేశం బానిసత్వ, నియంతృత్వ సంకెళ్ళ నుంచీ విముక్తి పొంది స్వతంత్ర్య స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలతో జీవించాలన్న మహత్తర ఆశయం ఉన్నవారు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయారు. అటువంటి వాటిలో పురుషులే కాక, ఏ రంగంలోనూ, తీసిపోరని నిరూపించిన వీరమహిళలు మన దేశంలో చాలా మంది పుట్టారు. అటువంటి వారిలో శ్రీమతి సరోజినీ నాయుడు కూడా ఒకరు.భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన కవయిత్రి . సరోజినీ దేవి 1925డిసెంబరులో కానుపూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు తొలి మహిళా అధ్యక్షురాలు, స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరు కూడా. బెంగాలీయుల ఆదపడుచు, తెలుగు వారి కోడలు.. సరోజినీ పన్నెండో ఏట మద్రాస్ యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమురాలిగా నిలిచి పలువురి ప్రశంసలందు కుంది. 13సంవత్సరంలోనే ది లేడీ ఆఫ్ ద లేక్ పేరున 1300 పంక్తుల కవితను ఆరు రోజల్లో రాసింది."

సరోజినీ దేవి చటోపాధ్యాయ హైదరాబాదులో శ్రీమతి సరోజినీ నాయుడు అఘోరనాథ్ ఛటోపాధ్యాయ, వరద సుందరీ దంపతులకు 1879 ఫిబ్రవరి 13న వారి ప్రథమ సంతానంగా ఒక బెంగాలీ బ్రాహ్మణ కుటుంబములో జన్మించింది. తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ తూర్పు బెంగాల్ కు చెందిన గొప్పవిద్యావేత్త, డా.ఆఫ్ సైన్స్ డిగ్రీని పొందిన మొదటి భారతీయుడు. నిజాం కాలేజీ స్థాపకుడు, శాస్త్రవేత్త, తత్వవేత్త. తల్లి భువనసుందరి దేవి ఒక కవయిత్రి. చిన్నతనం నుంచీ ఆమెకు ఇంగ్లీషు భాషమీద చాలా మక్కువ ఉండేది. ఇంగ్లీషు మాట్లాడాలని ఆమె ఎంతగానో ప్రయత్నిస్తూండేది. ఆ పట్టుదలా, ధ్యేయాలతోనే ఇంగ్లీషు భాషను ఎంతో శ్రద్ధగా అభ్యసించింది. సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్ లో చదువుకుంది. పదకొండో సంవత్సరం వచ్చేసరికి ఆమె అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడి అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేసింది. ఆ వయసులోనే ఇంగ్లీషులో రచనలు ఆరంభించింది. ఆమె పన్నెండవ ఏట మదరాసు విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషన్ పూర్తి చేయగలిగిందంటే ఆమె చురుకైన తెలివితేటలూ, విద్య యందు ఆమెకు గల భక్తి భావం మనం అర్థం చేసుకోవచ్చు.సరోజినీ పదమూడవ యేట చాలా పెద్ద రచన రచించింది. దానిపేరు సరోవరరాణి (%ఖుసఎ శీట ఖుఎనవ%). అది పదమూడు వందల పంక్తులతో నిండిన అతి చక్కని రచన. తాను చెప్పదలచుకున్న విషయము ఇతరుల హృదయాలకు హత్తుకుని ఆలోచింపజేసే విధంగా కమ్మని శైలిలో చిన్న తనం నాడే రచనలు ప్రారంభించిన ఆమెలోని ప్రత్యేకతలు గ్రహించిన నిజాం నవాబు ఆమె యందు గల అభిమానంతో ఆమెను విదేశాలకు పంపాలని నిర్ణయించుకుని, ఆమె వివిధ శాస్త్రాలలో పరిశోధన చేసేందుకు ప్రోత్సాహమిస్తూ ఆమెకు ప్రతి సంవత్సరం నాలుగువేల రెండు వందల రూపాయలు విద్యార్థి వేతనంగా ఇచ్చేందుకు కూడా అంగీక రించాడు. సరోజిని కవితలని చదివి, మెట్రిక్యులేషన్లో మొదటి స్థానాన్ని తెచ్చుకున్న ఆమె ప్రతిభని గుర్తించిన హైద్రాబాద్ నిజామ్ ప్రభువు విదేశాల్లో చదువుకి ఉపకార వేతనం ఇచ్చారు. కానీ అనారోగ్య కారణంగా రెండు సంవత్సరాలు విశ్రాంతి తీసుకోవలసి వచ్చింది. ఆ రెండు సంవత్సరాలు పుస్తక పఠనంలోనే గడిపి అపారమైన జ్ఞానాన్ని సముపార్జించారు.ఆ కాలంలోనే పదహారేళ్ళ వయసులో సరోజినీ పై చదువులకు లండన్ ప్రయాణమై వెళ్ళారు.లండన్లోనే ప్రముఖ కవులైన ఎడ్మండ్ గాస్, ఆర్థర్ సైమన్ల పరిచయం కలిగింది. ప్రథమ కవితా సంకలనం "గోల్డెన్ త్రెష్ హెూల్డ్"లో మూడు ప్రక్రియలూ ఉన్నాయి. ఆ సంకలనం రూపొందడానికి ఆర్థర్ సైమన్ ముఖ్య కారకులు. ఆర్థర్ సైమన్ ప్రోత్సాహంతో మొదటి కవితా సంకలనం వెలువడింది. 1915 వ సంవత్సరం బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ మహాసభలకూ, 1916 లో జరిగిన లక్నో కాంగ్రెస్ సభలలో ఆమె పాల్గొనటం జరిగింది. ఆనాటి కాంగ్రెస్ భావాలు చాలా ఆదర్శంగా ఉండేవి. సరోజినీనాయుడు భారత దేశములో గల ముఖ్యమైన, నగర, పట్టణాలు తిరుగుతూ స్వాతంత్ర్యోద్యమ ఉపన్యాసాలిచ్చి, ప్రజలతో భాష విప్లవము వచ్చేందుకు కారకురాలయినది. సరోజినీ నాయుడు1930లో ఉప్పు సత్యాగ్రహంలో మహాత్మాగాంధీతో పాటు పాల్గొన్నది. ఆమె మద్రాసులో చదువుకున్నది. చదువు పూర్తయిన తర్వాత 19 సంవత్సరాల వయసులో ఆయనను కులాంతర వివాహము చేసుకున్నది. కులాంతర వివాహములకు సమాజము చాలా వ్యతిరేకముగా ఉన్న ఆ రోజుల్లో సరోజిని గోవిందరాజులు నాయుడును చట్టము ప్రకారము 1898 డిసెంబర్ 2న మద్రాసులో పెళ్ళి చేసుకున్నది. ఈ వివాహాన్ని కందుకూరి వీరేశలింగం పంతులు జరిపించారు. నాయుడు దంపతులకు నలుగురు పిల్లలు కలిగారు: జయసూర్య, పద్మజ, రణధీర, లీలామణి.ఆమె మొదటి1905లో కవిత్వం గోల్డెన్ త్రెషోల్డ్ ఇంగ్లీషులో కవిత్వం రాసింది. నైటింగేల్ ఆఫ్ ఇండియాగా ప్రపంచపు ప్రఖ్యాత గడించింది. తర్వాత ది బర్డ్ ఆఫ్ టైం, ది బ్రోకెన్ వింగ్, పాలంక్విన్ బేరర్స్ ఆమె కవితల్లో కొన్ని. జాన పద గేయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన "పాలంకీన్ బియరర్స్" ఉంది. కవికోకిల కవితలలో గేయాలు, గీతాలు, పద్యాలు ఉన్నాయి. పురోగతినీ, స్వచ్ఛమైన స్వేచ్ఛా, స్వాతంత్ర్య జీవితాలను వాంఛించిన పురుష కవి రవీంద్రనాథ్ ఠాగూర్ మాదిరిగా స్త్రీయై ఉండి కూడా జాతి విమోచనానికి శాయశక్తులా అహెూరాత్రులు కృషి చేసిన త్యాగ పూరిత కవయిత్రి శ్రీమతి సరోజినీనాయుడనటంలో యే మాత్రము సందేహం లేదు.1908లో మూసీనదికి వరదలు సంభవించిన సమయంలో చేపట్టిన సేవాకార్య క్రమానికి బ్రిటీష్ ప్రభుత్వం "కైజార్ ఎ హిందూ" స్వర్ణ పతకాన్ని బహుకరించింది. భారతీయ ప్రతినిధిగా 1931 వ సంవత్సరంలో లండన్ రౌండ్ టేబిల్ కాన్ఫరెన్స్ కు వెళ్ళింది. క్విట్ ఇండియా ఉద్యమంలో 1942 లో బ్రిటిష్ ప్రభుత్వాన్నెదిరించి ఎన్నో రకాలుగా స్వాతంత్ర్య పోరాటం సాగించిం దామె. అందుకు ఫలితంగా అరెష్టు చేయబడి, దాదాపు 1945 వరకు దుర్భర కారాగారవాస జీవితం నవ్వుతూ అనుభవించింది. తండ్రి మరణాంతరం రచించిన విషాద కవితలు ఈమెకు కైసర్-ఇ-హింద్' బంగారు పతకాన్ని సాధించి పెట్టింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో అతిపెద్ద అప్పటి రాష్ట్రం ఉత్తరప్రదేశ్ కు గవర్నరుగా నియమించ బడింది. హైదరా బాదులో తాను నివసించిన ఇంటికి తన మొదట కవితా సంకలనం పేరునే స్వర్ణ ప్రాంగణంగా" ఎన్నుకొన్నది.ఆమె 1949 మార్చి 2న లక్నోలో మరణించినది. ఈమె జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం 1964 ఫిబ్రవరి 13న ఆమె చిత్రంతో ఒక తపాలబిళ్ళను విడుదల చేసింది.ఆమెపై అభిమానంతో హైదరాబాదులో సికింద్రాబాద్ లో ఒక వీధికి సరోజినీ దేవి రోడ్డు' అని నామకరణం చేసారు. ఈమె పేరున హైదరాబాదులో సరోజినీ కంటి ఆసుపత్రి'ని కూడా స్థాపించారు. ఆమె విలువైన వస్తువులు ఇప్పటికీ సాలార్ జంగ్ మ్యూజియంలోను, జాతీయ పురావస్తు ప్రదర్శనశాల లోనూ భద్రంగా ఉన్నాయి.

-రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

కొత్త ఢిల్లీ నగరం
దేశ రాజధానిగా ప్రారంభించబడిన దినం

ఫిబ్రవరి13 ఢిల్లీనగరం దేశరాజదానిగా ప్రారంభించబడిన దినం

అది భారత దేశపు రాజధాని. వివిధ పాలకుల ఎలుబడులలో మహెూన్నత వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలిచిన ఢిల్లీ నగరమది. భారతీయ ప్రాచీన సభ్యతా సంస్కృతులకు, సాంప్రదాయాలకు, వారసత్వాలకు, ఆచార వ్యవహారాలకు విభిన్న జాతులకు, మతాలకు, కులాలకు వేలాది సంవత్సరాల సాక్షీభూతంగా నిలిచి ఉంది. సహస్రాబ్దుల కాలగమనంలో ఎన్నో ఉత్థాన పతనాలను అనుభవించింది. 42.7 చదరపు కి.మీ. విస్తీర్ణం కలిగిన ప్రస్తుత క్రొత్త ఢిల్లీ, మెట్రోపాలిత ప్రాంతంలో, భారత ప్రభుత్వ కేంద్రపాలిత ప్రాంత పరిధిలో ఉంది. యునైటెడ్ కింగ్ డంకు చెందిన వాస్తు నిపుణులు తయారు చేసిన నిర్మాణ నమూనా అధారంగా రూపొందించిన కొత్త ఢిల్లీ 1931 ఫిబ్రవరి 13న దేశ రాజధానిగా ప్రారంభించ బడింది. కొత్త ఢిల్లీ పూర్వాపరాలు ఒక్కసారి మననం చేసుకుంటే...ఢిల్లీ కేంద్రంగా ఎన్నో వేల సంవత్సరాల చరిత్రలో ఎన్నో సామ్రాజ్యాలు వెలిశాయి, పతన మైనాయి. మహా భారతంలో పాండవుల రాజధాని ఇంద్రప్రస్థం అని ఈ నగరాన్ని ప్రస్తావించారు. 19వ శతాబ్దారంభం వరకు "ఇందర్‌పాత్" అనే గ్రామం ఇక్కడ ఉండేది. బ్రిటిష్‌వారి క్రొత్త రాజధాని నిర్మాణంలో ఆ గ్రామం కనుమరుగు అయింది. క్రీ.పూ. 1000 సంవత్సరాల నాటి రంగువేసిన కూజాలు త్రవ్వకాలలో వెలుగు చూశాయి. పురావస్తు పరిశోధనా సంస్థ (ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) వారి అంచనాల ప్రకారం వేల సంవత్సరాలలో నిర్మించిన చారిత్రిక కట్టడాలు 60,000 పైగా ఢిల్లీలో ఉన్నాయి. ఇటీవలి చరిత్ర లోనే "ఏడు సామ్రాజ్యాల రాజధాని"గా ఢిల్లీని వర్ణిస్తారు. గంగా - యమునా మైదానానికి... ఆరావళీ - వింధ్య పర్వత శ్రేణులకు మధ్య ప్రాంతంలో క్రొత్త ఢిల్లీ, యమునా నదికి పశ్చిమ భాగాన ఉన్నందున పురాతన కాలం నుండి ఢిల్లీ ప్రధాన వర్తక మార్గాలకు కూడలిగా ఉంది. ఆ సౌకర్యాల కారణంగానే అక్కడ విద్య, సంస్కృతి, రాజ్యాధికారాలు, వర్ధిల్లాయి.మౌర్యసామ్రాజ్యం కాలం నాటి (క్రీ.పూ. 300) ఆధారాలు స్పష్టంగా తెలుస్తున్నాయి. అప్పటి నుండి ఢిల్లీ అవిచ్ఛిన్నంగా జనావాసంగా వర్ధిల్లింది. శ్రీనివాసపురి ప్రాంతంలో అశోకుని కాలంనాటి శాసనం 1966లో కనుగొన్నారు. ఫిరోజ్‌షా తుగ్లక్ రెండు అశోకుని కాలం నాటి శాసన స్తంభాలను ఢిల్లీకి తెచ్చాడు. కుతుబ్ మినార్ వద్ద ప్రసిద్ధి చెందిన ఉక్కు స్తంభం గుప్త వంశజుడు కుమార గుప్తుడు క్రీ.శ. 320-540 మధ్యకాలంలో తయారు చేయించ బడింది. దానిని 10వ శతాబ్దంలో ఢిల్లీకి తెచ్చారు.1857 నుండి, ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం తరువాత, ఢిల్లీ బ్రిటిష్‌వారి అధీనంలోకి వచ్చింది. అప్పుడు బ్రిటిషు వారు కలకత్తా నుండి రాజ్యం చేస్తున్నందు వలన ఢిల్లీ రాజధాని నగరం హెూదాను కోల్పోయింది. మళ్ళీ 1911 లో కలకత్తా నుండి రాజధాని ఢిల్లీకి మార్చారు. ఎడ్విన్ లుట్యెన్స్ అనే భవన నిర్మాణ శిల్పి పాత నగరంలో కొంత భాగాన్ని పూర్తిగా కూలద్రోయించి క్రొత్త ఢిల్లీలోని ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని చేయించాడు.ఆంగ్లేయుల పాలనా కాలమందు డిసెంబరు 1911 వరకూ భారత రాజధాని కలకత్తా నగరం వుండేది. ఆ తరువాత రాజధాని ఢిల్లీకి మార్చ బడింది. కానీ ప్రాచీన కాలం నుండి ఢిల్లీ రాజకీయ కేంద్రముగా వుంటూ వస్తున్నది. ప్రత్యేకంగా మొఘల్ సామ్రాజ్య కాలం నుండి ముఖ్యంగా 1799 నుండి 1849 వరకూ ఢిల్లీ కేంద్రంగా వుంటూ వచ్చింది. 1900 ప్రారంభంలో బ్రిటిష్ పరిపాలనా కాలంలో భారత రాజధానిని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలనే ప్రతిపాదన వచ్చింది. కలకత్తా భారత్ కు ఈశాన్య దిశలోనూ, భారత్‌కు చెందిన అనేక ప్రాంతాలకు చాలా దూరంగా వుండేది. ఈ కారణాన బ్రిటిష్ రాజ్ పరిపాలనా సౌలభ్యం కొరకు రాజధానిని ఢిల్లీకి మార్చడమే ఉత్తమమని భావించింది. చక్రవర్తి 5వ జార్జి, భారత రాజధాని, కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించాడు.షాజహాన్ చే నిర్మింపబడిన పాత ఢిల్లీకి దక్షిణాన క్రొత్త ఢిల్లీ ఉంది. క్రొత్త ఢిల్లీ ఏడు ప్రాచీన నగరాల ప్రాంతంలో ఉంది. ఈ ప్రాంతంలోనే "యంత్ర మందిరం" లేదా జంతర్ మంతర్, లోధీ గార్డెన్స్ మొదలగునవి ఉన్నాయి.కొత్త ఢిల్లీని బ్రిటిష్ వాస్తు శిల్పులు సర్ ఎడ్విన్ లుటియెన్స్, సర్ హెర్బర్ట్ బేకర్ రూపొందించారు. కొత్త రాజధానిని 10 ఫిబ్రవరి 1931 న వైస్రాయ్ మరియు భారత గవర్నర్ జనరల్ లార్డ్ ఇర్విన్ ప్రారంభించారు.కలకత్తా (ఇప్పుడు కోల్‌కతా) బ్రిటిష్ రాజ్ కాలంలో, డిసెంబర్ 1911 వరకు భారత దేశానికి రాజధానిగా ఉంది. పంతొమ్మిదవ శతాబ్దం చివరి నుండి కలకత్తా జాతీయవాద ఉద్యమాలకు కేంద్రంగా మారింది. ఇది బ్రిటిష్ ఇండియా వైస్రాయ్ లార్డ్ కర్జన్ చేత బెంగాల్ విభజనకు దారి తీసింది. ఇది కలకత్తాలో బ్రిటిష్ అధికారుల రాజకీయ హత్యలతో సహా భారీ రాజకీయ, మత పరమైన తిరుగు బాటును సృష్టించింది. ప్రజలలో వలస రాజ్యాల వ్యతిరేక భావాలు బ్రిటీష్ వస్తువులను పూర్తిగా బహిష్కరించ డానికి దారి తీశాయి. పరిస్థితులను గమనించి, వెంటనే రాజధానిని న్యూ ఢిల్లీకి మార్చింది. డిసెంబర్ 12, 1911 న, అప్పటి భారత చక్రవర్తి జార్జ్ %ఎ%, అయన భార్య క్వీన్ మేరీతో కలిసి బ్రిటిష్ రాజ్ రాజధాని కలకత్తా నుండి ఢిల్లీకి మార్చాలని ప్రకటించారు.ఢిల్లీ కొత్త నగరాన్ని నిర్మించడానికి భూమిని, భూసేకరణ చట్టం 1894 కింద స్వాధీనం చేసుకున్నారు. 1912 లో మొదటిసారి ఢిల్లీ సందర్శించిన బ్రిటిష్ వాస్తు శిల్పులు ఎడ్విన్ లుటియెన్స్, హెర్బర్ట్ బేకర్ ప్రణాళిక సిద్ధం చేశారు. కాంట్రాక్టు శోభా సింగ్‌కు ఇవ్వబడింది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ప్రారంభమై...1931లో నగర నిర్మాణం పూర్తయిన తర్వాత 1931ల

రోజురోజుకూ సాంకేతికరంగం అభివృద్ధి

- టెక్నాలజీని వినియోగించుకొని ప్రగతిని సాధించాలి
- ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు

అమరావతి, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : రోజురోజుకూ సాంకేతికరంగం అభివృద్ధి చెందుతుందని, దానికనుగుణంగా ఆలోచనాలు చేసినప్పుడే ప్రగతి పథంలో నడవగలుగుతామని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. ప్రస్తుతం ప్రపంచాన్ని ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) శాసిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో డేటానే సంపద అవుతుందని ఆయన పేర్కొన్నారు. హెల్త్‌లో డేటా కింగ్‌గా కిమ్స్ చైర్మన్ బి. భాస్కర్ రావు తయారవుతారని ఆయన స్పష్టం చేశారు. బుధవారం గుంటూరులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 2000 ఏడాదిలో కిమ్స్ తొలి ఆసుపత్రిని తాను ప్రారంభించానని ఆయన గుర్తు చేసుకున్నారు. 25 ఏళ్లలో 5 వేల



బెడ్స్‌తో ఐదు రాష్ట్రాలకు కిమ్స్ విస్తరించిందని చెప్పారు. క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. సంస్థ బాగుండాలంటే.. అందులో పని చేసే వాళ్లు భాగస్వాములు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. 1995లో తాను ఐటీ గురించి చెప్పానన్నారు. ఇప్పుడు ఏఐ గురించి చెబుతున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతీయులు అద్భుతాలు సృష్టించనున్నారని చంద్రబాబు తెలిపారు. జెనిటికల్ పరీక్షలు ద్వారా ఎటువంటి రోగాలు రాబోతున్నాయో కూడా భవిష్యత్తులో తెలియనుందన్నారు. అయితే హెల్త్ కాస్ట్ తగ్గాలని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్ భవలో భాగస్వాములమవుతామన్నారు. నేచురల్ ఫుడ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఎనర్జీలో 1/3 ఏపీలో చేయబోతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికిల్స్ వాడే రోజు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇక వాట్సాప్‌లోనే అన్ని సర్టిఫికేట్స్ పొందవచ్చునని చెప్పారు. వివిధ రంగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయడానికి ముం దుకొచ్చే వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. సమర్థవంతమైన నాయకుడు, సుస్థిరపాలన ఉంటే అభివృద్ధి ఉంటుందన్నారు. 2019లో తెలుగు దేశం పార్టీ గెలిచి ఉంటే ఇంత విధ్వంసం జరిగి ఉండేదా? అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రాధాన్యత తెలియని వ్యక్తులు పాలన చేస్తే.. ఎలా ఉంటుందో ఎయిమ్స్‌కి నీళ్లు ఇవ్వలేక పోవడమే అందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో 300 పడకలతో స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేసే దిశగా తాము ఆలోచన చేస్తున్నామని చెప్పారు. పేదలకు అందుబాటులో మెరుగైన పాలన ఇచ్చేలా తాము ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 15 శాతం ఆర్థిక వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు. రాబోయే బడ్జెట్‌ను అందుకు అనుగుణంగా రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వలేదు

- బుద్ధితెచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించాలి
- మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : జగన్ కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రమేనని, ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వటానికి ఇష్టపడలేదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బుధవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి మంత్రి కొల్లు రవీంద్ర వినితులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర, పల్లా శ్రీనివాస్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. వైఎస్ జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని జగన్ అనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ఏపీలో బటన్ నొక్కే సీఎం పోయి అభివృద్ధి కాంక్షించే నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో బర్డ్ ఫ్లూపై ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతున్నామని తెలిపారు. బర్డ్ ఫ్లూపై సీఎం చంద్రబాబు నిరంతరం అధికారులతో మాట్లాడుతున్నారని తెలిపారు. వైసీపీ చేసే దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని.. అలా చేస్తే వదలబోమని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

సనాతనధర్మ పరిరక్షణ యాత్రలో పవన్ కళ్యాణ్

- కేరళలో అగస్త్యమహర్షి ఆలయ సందర్శన

కొచ్చి, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : తిరుమల లడ్డూ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుమల లడ్డూ వివాదం దురదృష్టకరం అని అన్నారు. ప్రస్తుతం సనాతన ధర్మ యాత్రలో ఉన్న పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయాల నుంచి ఎవరూ డబ్బులు ఆశించకూడదని.. కానీ అలా జరగకపోవడం బాధాకరమని అన్నారు. ఘటనకు బాధ్యులైన నిందితులు అరెస్టయ్యారని అన్నారు. తిరుమల కల్తీ నెయ్యి కేసులో ఇటీవల సీబీఐ నలుగురిని అరెస్ట్ చేసిన క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.సనాతన ధర్మ యాత్రలో భాగంగా బుధవారం కేరళ, తమిళనాడులోని వివిధ పవిత్ర స్థలాలకు పవన్ కళ్యాణ్ తీర్థయాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా తమిళనాడులోని పవిత్ర స్థలాలకు ఆధ్యాత్మిక యాత్రకు బయలుదేరారు. కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన తన ప్రయాణంలో శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని దర్శించుకొని.. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పవన్ కల్యాణ్ కేరళ పర్యటనకు వెళ్లారు. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ఆలయాలను పవన్ సందర్శించనున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పవన్ కల్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారు. బుధవారం సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామ స్వామి ఆలయాన్ని పవన్ సందర్శించనున్నారు. మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర, స్వామిమలైయ్, తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు పవన్ వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు కేరళ, తమిళనాడులోని పలు పుణ్య క్షేత్రాలను పవన్ కల్యాణ్ దర్శించుకోనున్నారు. పవన్ కల్యాణ్ నడుము నొప్పి బాధపడుతుండడంతో రాష్ట్రం సచివాలయంలో మంత్రులు, ముఖ్య కార్యదర్శులతో సిఎం చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమావేశానికి ఆయన రాలేదు. మంత్రి నాదెండ్ల మనోహర్ కలుగ జేసుకొని పవన్ రెండు వారాలుగా తీవ్రమైన నడుము నొప్పితో బాధపడుతున్నారని, అందుకే సమావేశానికి రాలేదని చెప్పారు. రెండు మూడు రోజుల్లో విధులకు హాజరవుతారని వివరణ ఇచ్చారు. వెంటనే చంద్రబాబు స్పందించారు. పవన్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించానని, కానీ దొరకలేదని, ఇప్పుడెలా ఉన్నారని బాబు అడిగారు. కాస్త పర్వాలేదని మనోహర్ జవాబిచ్చారు.

ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థల క్యూ

- లోకేశ్‌ను కలిసిన ఫార్చూన్ కంపెనీ సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్
- పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం

అమరావతి, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు క్యూకడుతున్నాయి. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు కంపెనీలు రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి సీఎం చంద్రబాబుతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే జగన్ ప్రభుత్వ హయాంలో ఏపీ నుంచి లూలు సంస్థ వెళ్లిపోయింది. ఆ సంస్థ సైతం మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి అంగీకారం తెలిపింది. ఇవేగాకుండా టాటా సంస్థతోపాటు పలు ప్రముఖ ఐటీ కంపెనీలు కూడా ఏపీలో తమ సంస్థలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయి. అయితే తాజాగా ఏపీ మంత్రి నారా లోకేష్‌ను ఫార్చూన్ 500 కంపెనీ సిఫీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు వేగేశ్న బుధవారం కలిశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి సిఫీ చైర్మన్ రాజు వేగేశ్న సుముఖత వ్యక్తం చేశారు. విశాఖలో మెగా డేటా సెంటర్, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ ఏర్పాటుపై నారా లోకేష్ చర్చించారు. ఏపీలో పెట్టుబడులకు ప్రస్తుత అవకాశాలను మంత్రి లోకేష్ వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సేవలపై వివరణ ఇచ్చారు. నూతనంగా తీసుకువచ్చిన ఐటీ పాలసీల గురించి లోకేష్ ప్రస్తావించారు. కాగా, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాష్ట్రానికి రాకపోవడంతో ఇక్కడి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకలేదు. దీంతో యువత చాలా నష్టపోయింది. గత జగన్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో లూలూ సంస్థ కూడా ఏపీ నుంచి పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయింది. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు కాకపోవడంతో.. ఉపాధి కోసం యువత దేశంలోని వివిధ రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గ్రహించారు. అందుకే.. ఈ ఏడాది మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి పట్టం కట్టారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి, పరిశ్రమల ఏర్పాటుకు దేశవిదేశీ సంస్థలు క్యూ కడుతున్నాయి.

కాల్‌మనీ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి

- ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ కోట్లలో వసూలు

అమరావతి, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : కాల్‌మనీ కేసులో సంచనలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా నెల్లూరు జిల్లాలోని కావలిలో మనీస్కాం వెలుగు చూసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ ఆగడాలు మీతిమిరిపోయాయి ఇప్పుడు ఈ కేసు ఏపీలో సంచలనంగా మారింది. కావలిలో మనీస్కాం ప్రధాన నిందితుడు మహబూబ్ సుభానీ రూ.వందల కోట్ల కుంభకోణాలను వెలుగులోకి వచ్చింది. ఏపీ, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో మనీ స్కాంలు. మక్తల్, రాయచూర్, నరసరావుపేట, కాకినాడలో ఆర్థిక నేరాలువెలుగోకి వచ్చాయి. కొన్నేళ్లుగా పోలీసుల నుంచి తప్పించుకు తిరుగుతూ కావలిలో మహబూబ్ సుభానీ మకాం వేసినట్లు పోలీసులు తెలిపారు.మక్తల్‌లో రూ.200కోట్లు స్వాహా చేసినట్లు మహబూబ్ సుభానీపై ఆరోపణలు వచ్చాయి. మక్తల్ ప్రాంత పీఎస్‌లలో మహబూబ్ సుభానీపై నాలుగు కేసులు నమోదయ్యాయి. ఏబీఎన్ కథనాలు చూసి కావలికి మక్తల్ బాధితులు చేరుకుంటున్నారు. కావలి ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డిని ఫోనులో తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీహరి అభినందించారు. ప్రజలు మోసపోతున్న వైనాన్ని పసిగట్టి పోలీసులని అలెర్ట్ చేయడంపై కావ్యా కృష్ణారెడ్డిపై ప్రశంశలు కురిపించారు. కాగా.. కావలిలో భారీ మనీ స్కాం బయటపడింది. ప్రజల నుంచి రూ. 78 కోట్లు వసూలు చేసి మహబూబ్ సుభానీ పరారయ్యాడు. ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి చొరవతో ఈ కుంభకోణం బహిర్గతమైంది. ఇందుకు సంబంధించి మహబూబ్ సుభానీపై పోలీసులకు పెద్ద సంఖ్యలో బాధితులు ఫిర్యాదు చేస్తున్నారు. ముసునూరులో సుభానీ ఏడాదిన్నర నుంచి అనంతర్థ అసోషియేట్స్ పేరుతో కార్యాలయం కొనసాగిస్తున్నాడు. కొందరు పోలీసులు అతనితో చేతులు కలిపి ప్రజల నుంచి భారీగా నగదు వసూలు చేశాడనే ఆరోపణలు వెల్లువెత్తాయి. మహబూబ్ సుభానీతో కలిసి పోలీసులే ఏజెంట్లుగా వ్యవహరించారు. మొదట్లో ఇద్దరు తహసీల్దార్లు, సీఐ, డీఎస్పీ ర్యాంక్ పోలీసు అధికారులు పెట్టుబడులు పెట్టి రూ. కోట్లలో రాబట్టుకున్నారు. మహబూబ్ సుభానీ పరారైన విషయం తెలుసుకుని బాధితులు అనంతర్థ అసోషియేట్స్ కార్యాలయం వద్దకు భారీగా వస్తున్నారు.

మళ్లీ అధికారంలోకి వచ్చేది మనమే.. అందరి లెక్కలు తేలుస్తా

- చంద్రబాబు మోసాలు ప్రజల్లో ఎండగట్టాల్సిందే
- సూపర్ సిక్స్ హామీలపై చేతులెత్తేసిన చంద్రబాబు
- రోజురోజుకూ ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత
- గుంటూరు నేతల సమావేశంలో జగన్ కీలక వ్యాఖ్యలు

అమరావతి, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : ఎపి ప్రభుత్వం మీద వ్యతిరేకత రోజురోజుకీ పెరుగుతోందని వైఎస్ఆర్ సిపి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని, అందరి లెక్కలు తేలుస్తామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ నేతలతో జరిగిన భేటీలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. సిఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీల్లో ఏవీ నెరవేర్చడం లేదని దుయ్యబట్టారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత రోజు రోజుకీ తీవ్రమవుతోందని జగన్ తెలియజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై చంద్రబాబు చేతులెత్తేశారని విమర్శలు గుప్పించారు. అందుకే ఏవేవో సాకులు చెబుతూ..అవి ప్రజలు నమ్మేలా ప్రచారం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు వంచన, దారుణ మోసాలను.. మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అందుకోసం రోజూ ప్రజల్లో ఉండాలని, ప్రజలతో మరింత మమేకం కావాలని జగన్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసిన చంద్రబాబు ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో దారుణమైన పరిస్థితులు తప్పవని అన్నారు. '201924 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచింది. ఆ టైంలో చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా పాలన నడిచింది. లంచాలకు తావు లేకుండా రూ. 2.71 లక్షల కోట్లు డీబీటీ చేశాం. కోవిడ్ వల్ల ఆదాయం తగ్గినా హామీలు అమలు చేశాం. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం. కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశాం. మనం చేసిన అభివృద్ధి ప్రజల కళ్ల ముందే ఉంది. ఇప్పుడు చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టారు. బాబు మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేశారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలు తిరోగమనంలో ఉన్నాయి. మన హయాంలోని పథకాలన్నీ రద్దు చేశారు. మొన్నటి ఎన్నికల్లో 40 శాతం ఓట్లు వచ్చాయి. కూటమి కంటే మనకు 10 శాతం ఓట్లు మాత్రమే తగ్గాయి. కారణం.. వారిలా నేను అబద్ధాలు చెప్పలేకోవడం, కానీ, జగన్.. కార్యర్తలు, ప్రజలందరి మనసులో ఉన్నాడు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీత ఉండాలి. మీ జగన్ మరో 25-30 సంవత్సరాలు రాజకీయాల్లో ఉంటాడు. మనం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాం. ప్రజల కోసం ఇన్ని బటన్లు నొక్కిన మనకే ఈ పరిస్థితి ఉంటే.. రేపు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన ఈ సర్కార్ పరిస్థితి ఏంటని అన్నారు. రాష్ట్రంలో స్కాంలు తప్ప ఏం జరగడం లేదు. దోచుకోవడం, పంచుకోవడమే జరుగుతోంది. ప్రశ్నిస్తున్నవారిపై 111 సెక్షన్ కేసులు పెడుతున్నారు. తీవ్రవాదులపై పెట్టే కేసులతో వేధించి జైళ్లలో పెడుతున్నారు. వైఎస్సార్‌సీపీ కేడర్ అరెస్టులకు భయపడొద్దు. మంచి పాలన చేస్తే ప్రజలు ఆదరిస్తారు. ఇలాంటి అన్యాయాలు చేస్తే ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. రాబోయేది జగన్ 2.0 పాలన. మళ్లీ అధికారంలోకి వస్తాం. అందరి లెక్కలు తేలుస్తాం. అన్యాయాలు ఎవరు చేసినా వదిలిపెట్టం. తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెడతాం. మన పాలనలో రెండున్నరేళ్లు కోవిడ్ ఉంది అందుకే కార్యకర్తలకు చేయాల్సింది చేయలేకపోయాం. జగన్ 2.0లో ప్రతీ కార్యకర్తకు తోడుంటాం. వాళ్ల ఇంటి పెద్దన్నగా వారికి తోడుగా ఉంటా' అని వైఎస్ జగన్ మరోసారి ఉద్ఘాటించారు. ఈ భేటీకి హాజరైన మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, విడదల రజని, ఎంపీ అయోధ్య రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పిన్నెల్లి, కాసు, బొల్లా సహా నియోజకవర్గాల సమన్వయ కర్తలు తదితరులు హాజరయ్యారు. అలాగే.. ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షల హాల్‌టిక్కెట్లు విడుదల

అమరావతి, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : ఈ నెల 23వ తేదీన జరగాల్సిన గ్రూప్-2 పరీక్షలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హాల్ టికెట్లను బుధవారం విడుదల చేసింది. వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఏపీపీఎస్సీ తెలిపింది. 23న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు పరీక్ష జరగనుంది. కాగా.. పరీక్షా కేంద్రాలకు కేవలం హాల్ టికెట్ మాత్రమే తీసుకురావాలని, వేరే వస్తువులను ఏమీ తీసుకురావొద్దని ఏపీపీఎస్సీ సూచించింది.

ప్రాక్టీస్ చేయని తులసిబాబుకు 48 లక్షల చెల్లింపులు

- విచారణకు ఎసిబికి లేఖ రాస్తామన్న ఉపసభాపతి

గుంటూరు, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయని కామేపల్లి తులసిబాబును సీఐడీ కేసుల్లో లీగల్ అసిస్టెంట్‌గా నియమించి రూ.48లక్షలు చెల్లించడం సంచలనంగా మారింది. దీనిపై విచారణ కోసం ఏసీబీకి లేఖ రాయనున్నట్టు ఏపీ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు తెలిపారు. తనపై జరిగిన కస్టోడియల్ టార్చర్ కేసుకు సంబంధించి న్యాయమూర్తి ఎదుట 164 స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు ఆయన బుధవారం గుంటూరు జిల్లా జైలుకు వచ్చారు. కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడిగా ఉన్న తులసిబాబును 2020 అక్టోబరు 6న లీగల్ అసిస్టెంట్‌గా నియమించారని, వాస్తవానికి తులసిబాబు 2021 అక్టోబర్‌లో ఏపీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారని రఘురామ తెలిపారు. ఎన్‌రోల్ అయిన మూడు నెలల్లోనే 12 కేసుల్లో సహకరించినందుకు తులసిబాబుకు సీఐడీ రూ.48 లక్షల ఫీజు చెల్లించిందని రఘురామ పేర్కొన్నారు. ఇది తులసిబాబుకు, సీఐడీ మాజీ ఛీఫ్ సునీల్ కుమార్‌కు మధ్య సాన్నిహిత్యాన్ని తెలియజేస్తోందన్నారు. హైకోర్టులోని 12 సీఐడీ కేసుల ట్రయల్ కోసం నియమిస్తున్నట్లు పేర్కొన్నారని, వాస్తవానికి సీఐడీ క్రిమినల్ కేసుల విషయంలో హైకోర్టులో ట్రయల్ ఉండదన్నారు. హైకోర్టులో సీఐడీ కేసుల ట్రయల్ కోసం ప్రభుత్వం నుంచి రూ.కోటి తీసుకొని అవినీతికి పాల్పడ్డారన్న రఘురామ.. దీనిపై విచారణ జరపాలని ఏసీబీని లేఖ ద్వారా కోరనున్నట్లు తెలిపారు.

సమ్మెకు పిలుపునిచ్చిన తెలంగాణ ఆటో డ్రైవర్ల సంఘం

హైదరాబాద్, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : తెలంగాణ ఆటో డ్రైవర్ల సంఘం సమ్మెకు పిలుపునిచ్చింది. ఆటో డ్రైవర్ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని, లేదంటే ప్రభుత్వానికి తమ నిరసన సెగ తప్పదని హెచ్చరిస్తున్నారు ఆటో డ్రైవర్ల సంఘాలు. తెలంగాణ ఆటోడ్రైవర్ల జేఏసీ కన్వీనర్ వెంకటేశం మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని కాంగ్రెస్ విస్మరించిందని అన్నారు. అందుకు నిరసనగా ఈనెల 15న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని, 24న అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి మద్దతు కోరతామని తెలియజేశారు. ఇదివరకే నాలుగు నెలల క్రితం తాము సమ్మెకు పిలుపునిచ్చామని.. అప్పుడు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ తమని ఇంటికి పిలిచి చర్చలు జరిపి.. ఇపుడు పట్టించుకోవడం లేదన్నారు. రానున్న తెలంగాణ బడ్జెట్ లో ఆటో కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, నిధులు విడుదల చేయాలన్నారు. మహాలక్ష్మి పథకం తో ఆటో డ్రైవర్లు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు నెలకు రూ.12 వేలు ఇస్తామన్న హామీని వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

తిరుమల లడ్డూ కల్తీపై అబద్ధాల ప్రచారం

- సిట్ అరెస్ట్‌లను కూడా తప్పదోవ పట్టిస్తున్న బాబు
- మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శలు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : టీటీడీ టెండర్లలో ఉల్లంఘనలకు పాల్పడ్డారంటూ నలుగురిని సిట్ అరెస్ట్ చేసిన ఘటనను శ్రీవారి లడ్డూకి వాడే నెయ్యిలో కల్తీ ఆరోపణలకు ముడిపెట్టడం ఒక్క చంద్రబాబుకు మాత్రమే సాధ్యమని మాజీ మంత్రి,వైఎస్సార్‌సీపీ నేత కొట్టు సత్యనారాయణ మండిపడ్డారు.తాడేపల్లిగూడెం లో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి లడ్డూలో కల్తీనెయ్యి వినియోగించారంటూ ఎటువంటి ఆధారాలు లేని ఆరోపణలు చేయడంపై సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా చంద్రబాబులో మాత్రం మార్పు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలకు సంబంధించిన ఈ అంశంలో నిర్దిష్టమైన ఆధారాలు లేకుండానే ఇష్టారాజ్యంగా చంద్రబాబు, ఆయనకు నిత్యం భజన చేసే ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తున్నారని ఆక్షేపించారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల వైఫల్యాలను వైఎస్సార్‌సీపీ బయటపెడుతుందనే భయంతో చంద్రబాబు గత ఏడాది సెప్టెంబర్ నెలలో ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి భక్తులు తల్లడిల్లేలా తప్పుడు ఆరోపణలు చేశారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో పందికొవ్వు, గొడ్డు కొవ్వు కలిసాయంటూ ఒక పథకం ప్రకారం ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు సెప్టెంబర్ 18వ తేదీన ప్రకటించారు. తరువాత సెప్టెంబర్ 25న కేసు నమోదు చేశారు. 26వ తేదీన రాష్ట్రప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. తరువాత దీనిపై సుప్రీంకోర్ట్ లో వ్యాజ్యం దాఖలైన నేపథ్యంలో సీబీఐ నేతృత్వంలో సిట్ ను ఏర్పాటయ్యింది. నెయ్యిలో కల్తీ జరిగిందనే అంశాన్ని సిట్ నిర్ధారించక ముందే ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఆయనకు నిత్యం భజన చేసే ఎల్లో మీడియా నిర్ధారించి తీర్పులు కూడా చెప్పేయడం దుర్మార్గం అని మాజీమంత్రి అన్నారు.



మరోసారి కుల గణన సర్వే

హైదరాబాద్, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కుల గణన సర్వే నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు ఈ సర్వే నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విలేకర్లతో మాట్లాడుతూ.. తెలంగాణలో 3.1 శాతం మంది సర్వేలో పాల్గొన లేదని చెప్పారు. గతంలో నిర్వహించిన సర్వేలో పాల్గొనని వారి కోసమే ఈ సారి నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే కుల గణన సర్వే కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇక కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ సర్వేలో వివరాలు వెల్లడించ లేదని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో రాష్ట్రంలో బీసీల శాతం స్వల్పంగా తగ్గినట్లు నివేదిక స్పష్టం చేసింది

సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

- పిలుపునిచ్చిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

వైరా, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈ నెల15 ఫిబ్రవరి నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించి అది పురస్కరించుకొని పెద్దయెత్తున శ్రీ సంత్ సేవాలల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని బుధవారం వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైరా నియోజకవర్గ స్థాయి బంజారా నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలల్ మహారాజ్ జయంతి అధికారికంగా నిర్వహించాలని సెలవు దినముగా ప్రకటించి గిరిజన పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయంతి వేడుకలకు ప్రభుత్వం నిధులు కేటాయించడం చాలా సంతోషకరం మనందరం మన నియోజకవర్గ స్థాయిలో శ్రీ సంత్

సేవాలాల్ మహారాజ్ జయంతి ఘనంగా నిర్వహించాలని నియోజకవర్గం ఐదు మండలాలు దశలవారీగా కార్యక్రమాలు నిర్వహించి బంజారా నాయకులతో పాటు మిగతా నాయక్ నాయకత్వాన్ని కూడా కలుపుకొని శ్రీ సంత్ సేవాలల్ జయంతి ని ఒక పండగ వాతావరణం లాగా జరుపుకోవాలని మీ అందరికీ తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు సంబంధించిన బంజారా నాయకులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు కట్ల రంగారావు బోళ్ళ గంగారావు సూరంపల్లి రామరావు మంజిలాల్ నాయక్ పమ్మి అశోక్ కొప్పురావురి శబరినాథ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ బిడికె రత్నం పాలేటి నరసింహరావు రాంబాబు నవీన్ రాథోడ్ లచ్చు నాయక్ రామ్మూర్తి నాయక్ గాంధీ నాయక్ భీముడు నాయక్ శంకర్ నాయక్ శీలం చంద్రశేఖర్ రెడ్డి కట్ల సంతోష్ మాలోత్ రాందాస్ నాయక్ రామరావు మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్ తదితర బంజారా నాయకులు పాల్గొన్నారు.

వైరా బస్టాండ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

వైరా, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): నియోజకవర్గ కేంద్రమైన వైరాలో బస్టాండ్ ను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరిశీలించారు. వైరా బస్టాండ్ రాష్ట్రీయ రహదారి పక్కనే ఉండటంతో బస్టాండ్కు నాలుగు వైపులా దారులు ఉన్నాయి. ఆర్టీసీ అధికారులు తూర్పు రెండు గేట్లు మూసివేయడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బస్సులో వాహనాలు తిరగటానికి తీవ్ర సౌకర్యంగా ఉందని, స్థానికులు అఖిలపక్షం ఆధ్వర్యంలో బస్టాండ్ లో ధర్నాలు చేశారు. అయినప్పటికీ దారులు తీయకపోవడంతో స్వయంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బుధవారం బస్టాండ్ ని పరిశీలించి ఆర్టీసీ ఆర్ఎం తో మాట్లాడి మూసివేసిన దారులు తీసివేయాలని, ప్రజలకు ప్రయాణికులకు వాహనదారులకు బస్టాండు సౌకర్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్ కట్లరంగారావు శీలం వెంకట నర్సిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు సీఎంకు ఆహ్వానం

కొడంగల్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని కొడంగల్ గిరిజన నాయకులు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆహ్వానించారు. ఈనెల 15న సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా జరుపుకునే ఉత్సవాలలో పాల్గొనాలని కొడంగల్ గిరిజన నాయకులు హైదరాబాద్ వెళ్లి ముఖ్యమంత్రి కి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సంత్ సేవాలాల్ ఉత్సవకమిటీ అధ్యక్షుడు శివచౌహాన్, ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, గిరిజన నాయకులు రవినాయక్,రెడ్యానాయక్, రవినాయక్, సంతోష్, రాంచందర్, భానునాయక్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను బహిష్కరించాలి

- ఎన్ఎస్‌యుఐ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఉదయ్

ఖమ్మం, ఫిబ్రవరి12(నినాదం న్యూస్): ఇటీవల కాలంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వాక్యాలు దేశ పౌరులందరికీ కించపరిచే విధంగా ఉన్నందున వెంటనే ఆయన దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని ఎన్ ఎస్ యు ఐ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు. భారతదేశ పతాకాన్ని గౌరవించని ఈ సంస్థ ఉగ్రవాద సంస్థల కంటే చాలా ప్రమాదకరమైనది కాబట్టి వెంటనే వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకుని దేశద్రోహ కేసు నమోదు చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం.. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సంజయ్, దినేష్, గణేష్,నిగ్నేష, రఫీ,అజయ్, ఆరిఫ్ , ఫయాజ్,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పుట్టినరోజున ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

- వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా
- అదే కేసీఆర్‌కు మనం ఇచ్చే కానుక

దమ్మపేట, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్): బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు ఈ నెల 17 పురస్కరించుకొని వృక్షార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం తాటిసుబ్బన్నగూడెం గ్రామంలోని తమ నివాసం వద్ద బిఆర్ఎస్ నాయకులతో కలిసి వృక్షార్చన పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త, రాష్ట్ర మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే వృక్షార్చన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మూడు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవడమే కెసిఆర్ కు మనం ఇచ్చే కానుక అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం, మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్, ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, మాజీ ఎంపీటీసీ తూత నాగమణి, మాజీ సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు, పర్వతనేని అప్పారావు, పాకనాటి శ్రీను, యార్లగడ్డ శ్రీను, పిట్టల లాలు, హరితసేన నియోజకవర్గ అధ్యక్షులు చాప భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

కరుణగిరి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

- 27 నుంచి మార్చి 2 వరకు ఉత్సవాల నిర్వహణ
- రెండు తెలుగు రాష్ట్రాల నుంచి హాజరుకానున్న భక్తులు

ఖమ్మం, ఫిబ్రవరి 12:(నినాదం న్యూస్): ఈనెల 27 ,28 , మార్చి 1, 2 తేదీలలో జరగబోయే కరుణగిరి పుణ్యక్షేత్రం ఉత్సవాల పోస్టర్ను స్థానిక కరుణగిరి చర్చిలో ఖమ్మం మేతరాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ బుధవారం ఆవిష్కరించారు. కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు పర్యవేక్షణలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో దశాబ్దాల కాలంగా కరుణగిరి ఉత్సవాలకు అత్యంత ప్రాధాన్యత ఉన్నదని, ఈ వేడుకల్లో తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారని , ఈసారి కూడా కరుణ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా , ఆధ్యాత్మికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కరుణామయుడైన ఏసుప్రభువు, మేరీ మాత కొలువైయున్న కరుణగిరి పుణ్యక్షేత్రం భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకంగా నిలుస్తున్నదని వివరించారు. శాంతి సమాధానం ప్రబోధించిన యేసుప్రభువు బోధనలు అందరికీ రక్షణ నిస్తూ మార్గదర్శకంగా ఉంటున్నాయన్నారు. కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ వరప్రసాద్ రాజు మాట్లాడుతూ కరుణగిరి ఉత్సవాలలో ఈనెల 27న ఆర్.సి.యం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ చే పతాకావిష్కరణ, 28వ తేదీన ఏలూరు డివైన్ వర్డ్

రిట్రీట్ సెంటర్ ముఖ్య ప్రసంగీకులు ఫాదర్ బెన్నీ, ఎస్విడి చే ప్రత్యేక స్వస్థత ప్రార్థన ఉంటాయని పేర్కొన్నారు. మార్చి ఒకటో తేదీన పూర్వ బిషప్ మైపన్ పాల్ చే ప్రత్యేక ప్రార్థనలు, చివరి రోజు మార్చి 2 తేదీన కర్నూలు పీఠ కాపరి గోరంట్ల జ్యానేష్ చే , ఖమ్మం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ చే, మత గురువులతో పండుగ సమిష్టి దివ్య బలి పూజ , సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన మత గురువులు, మఠ కన్యలు , నిర్వాహక కమిటీల ఆర్గనైజర్లు, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రిని నియమించాలి

- పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్

ఖమ్మం, ఫిబ్రవరి12(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రము లో విద్యాశాఖ మంత్రి నీ నియమించాలని రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ రామనరసయ్య విజ్ఞాన కేంద్రం కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడి రెండు సంవత్సరాల కాలం గడుస్తున్న నేటి వరకు విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేయడం రాష్ట్రంలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేది అన్నట్టు ఉన్నది వ్యవహారం విద్యాశాఖ మంత్రి లేనందువల్ల తెలంగాణ రాష్ట్రంలో అత్యా రంగ పరిస్థితులు పూర్తిగా నాశనం అయితున్నాయి. విద్యారంగాని అభివృద్ధి చేస్తామని అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ విద్యారంగాని పూర్తిగా గాలికి వదిలేసింది అని అన్నారు. అలాగే పేద విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయకుండా కాలయాపన చేయడం వల్ల విద్యార్థులు కళాశాల యాజమాన్యాల ద్వారా అనేక రకాల ఇబ్బందులు ఎదురుకుంటున్నారు వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని అన్నారు. అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని అన్నారు ఆరోకోరా నిధులు కేటాయించడం వల్ల విద్యారంగం అభివృద్ధి కి నోచుకోవడం లేదు అని అన్నారు. జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ లకు. స్వయంప్రతిప్రతిని ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చెర్యలు చేపట్టాలని,రాష్ట్రంలో 5,6వ తరగతిలో డిటెన్షన్ విధానం రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు, జిల్లా నాయకులు వినయ్,పృథ్వి,సాదిక్,సందీప్, యశ్వంత్ ,నసీర్, వెంకటేష్, అశోక్, ప్రసాద్, శ్రీనాధ్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహాలకు అంత్యక్రియలు

ఖమ్మం, ఫిబ్రవరి12(నినాదం న్యూస్): ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల శవాగారంలో ఇటీవల ఒకటో పట్టణ పోలీసులు గుర్తుతెలియని యాచకుడు మృతదేహాన్ని శ వాగారంలో భద్రపరిచినారు అలాగే ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల లోగుర్తుతెలియని వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందగా మృతదేహాన్ని మార్చురీ భద్రపరిచినారు ఇప్పటి వరకి ఈ రెండు మృతదేహాల కొరకు ఎవరూ రానందున అనాధ శవాలుగా భావించి ఓపి పోలీసులు వైద్యశాల సిబ్బంది సమాచార మేరకు అన్నం ఫౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని మృతదేహాలను పోలీసుల సమక్షంలో వైద్యశాల సిబ్బంది సమక్షంలో మార్చిలై నుండి స్వాధీనం చేసుకొని తెల్ల వస్త్రంతో చుట్టి పూల దండలు పూలతో గౌరవించి నగరంలోని బల్లేపల్లి వైకుంఠ ధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మిర్చి మార్కెట్‌ను సందర్శించిన రైతు సంఘం నాయకులు

ఖమ్మం, ఫిబ్రవరి12(నినాదం న్యూస్): అఖిలభారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర, మరియు జిల్లా ప్రతినిధి బృందం వందలాది మంది రైతులతో ఖమ్మభ్య బుధవారం ఖమ్మం మిర్చి మార్కెట్‌ను సందర్శించింది. ఈ బృందంలో సంఘం రాష్ట్ర ,అధ్యక్ష కార్యదర్శులు కెచ్చల రంగయ్య ,ఉప్పల ప్రభాకర్, ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మలీధు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య, చంద్ర అరుణ, కోలేటి నాగేశ్వరరావు, పాశం అప్పారావు కేలోతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెచ్చలరంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉప్పల ప్రభాకర్, మాజీ శాసనసభ్యులు, ఉపాధ్యక్షులు గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ గత సంవత్సరం క్వింటాలకు 20వేల నుంచి 25వేల రూపాయలు ధర పలికిన మిర్చి ఈ రోజున జెండా పాట 12 వేల నుంచి 13వేల మాత్రమే పలుకుతుందని సగం ధరలు తగ్గిన ఫలితంగా రైతాంగం గుండె ఆగిపోయేంత పరిస్థితులు ఏర్పడ్డాయని వారు ఆందోళన వెలిబుచ్చారు. మిర్చిపంటను ఆహార పంటగా భావించి కనీసం మద్దతు ధర జాబితాలో చేర్చి మిర్చి క్వింటాకు 35 వేల రూపాయలు ధర నిర్ణయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధి బృందంతో పాటు సంఘం జిల్లా నాయకులు కుర్ర ఎంకన్న, ధరావత్ లక్ష్మణ్, గూగులోత్ తేజ ఇలా, వడ్డే వెంకటేశ్వర్లు బందెల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిస కావొద్దు

- డాక్టర్ వినయ్ ధన్‌పాల్

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కావొద్దని డాక్టర్ వినయ్ ధన్ పాల్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంత్యుత్సవాల సందర్భంగా నిర్వహించిన ఖేలో భారత్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఖేలో భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేస్తే స్వాతంత్రం వచ్చాక జాతీయవాదం కోసం ఈ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఘనత ఏబీవీపీకి దక్కుతుందన్నారు. అనంతరం వివిధ కళాశాల నుండి ఖేలో భారత్ లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి లావణ్ జీ, ఇందూర్ ప్రముఖ్ రెంజర్ల నరేష్ , విభాగ్ సంఘటన మంత్రి రాజ్ సాగర్, విభాగ్ కన్వినర్ శశి తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డిఐఈవో

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో రెండవ ప్రయోగ పరీక్షల చివరి రోజు పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాలను బుధవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తనిఖీ చేశారు. బుధవారం ప్రయోగ పరీక్షలు జరుగుతున్న కాకతీయ జూనియర్ కళాశాల, సత్య ఒకేషనల్ జూనియర్ కళాశాల, ఎస్సార్ జూనియర్ కళాశాల, నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలను ఇంటర్ విద్య అధికారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఐఈవో రవికుమార్ మాట్లాడుతూ గురువారం నుండి ప్రారంభం కానున్న మూడవ స్పెల్. ప్రయోగ పరీక్షలకు అన్ని పరీక్ష కేంద్రాలను, ఎక్సామినెర్లను సిద్ధం చేశామని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం లో కెమెరాలకు జియో ట్యాగింగ్ పరిశీలించామని, కెమరాలు ఆగిపోకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో నిబంధనల మేరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజియుద్దిన్ అస్లామ్, కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలో మరో 10 కేంద్రాలను తనిఖీ చేశారు.

మంచినీటి పైపులైన్‌కు మరమ్మతు

సత్తుపల్లి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): సత్తుపల్లి పట్టణం సురేష్ సైకిల్ షాప్ రోడ్ లో మంచినీటి పైపులైను పగిలిపోయిన క్రమంలో పైపులకు మరమ్మతు చేసి ఉన్నారు. ప్రధాన రహదారి కి అనుసంధానంగా సురేష్ సైకిల్ షాప్ రహదారి ఉన్నది. సురేష్ సైకిల్ షాప్ రహదారి నుండి ప్రధాన రహదారి కి వెళ్ళటానికి ఇదే మార్గం కావడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ క్రమంలో దగ్గరలోని ప్రజానీకం బుధవారం నాడు చారవాణి ద్వారా మున్సిపల్ కమిషనర్ నరసింహ కి విషయం తెలుపుగా తక్షణం స్పందించి ప్లాస్టిక్ పైప్ లైన్ పగిలిపోకుండా యాష్ ద్వారా గుంటను పూడ్చారు. ఈ సందర్భంగా సమీప ప్రజానీకం మున్సిపల్ కమిషనర్ నరసింహ కి కృతజ్ఞతలు తెలిపారు.

కళాకారులను సత్కరించిన త్రిపుర గవర్నర్

నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): నర్సింగ్‌పల్లిలోని ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో మా పల్లె సంస్థ పక్షాన వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాకు చెందిన కళాకారులను త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ఘనంగా సత్కరించారు. అదే విధంగా ఇందూరు అన్నమయ్య నర్సింహారెడ్డి రచించిన పాటల సీడీ శ్రీనివాసను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా సంస్కృతి పరంగా భారతదేశం అత్యంత ధనవంతమైన దేశమని అన్నారు. అందుకు కవుల కళాకారుల పాత్ర అద్వితీయమని అభినందించారు . వెంకటేశ్వర స్వామి ఆలయ కార్యక్రమాలలో కళాకారుల సహకారం అభినందనీయమని మా పల్లె ట్రస్ట్ దేవస్థానం ఆలయ ధర్మకర్త వి. నరసింహారెడ్డి ప్రశంసించారు. అనంతరం కవి, వ్యాఖ్యాత ఘనపురం దేవేందర్, ప్రసిద్ధ కూచిపూడి, ఆంధ్ర నాట్యం ఆచార్యులు జయలక్ష్మి, ప్రసిద్ధ గాయనీమని సంగీత గురువు స్వప్న, ప్రముఖ రంగస్థలం సినీ నటుడు రవి, ప్రముఖ గాయకుడు సంగీత దర్శకుడు విజయ్ లను గవర్నర్ ఇంద్రసేనారెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళలే టార్గెట్‌గా దొంగల బీభత్సం

వైరా, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): వైరా మున్సిపాలిటీ సుందరయ్య నగర్లో శీలం యుగంధర్ రెడ్డి నివాసంలో పట్టపగలు ఒంటరిగా ఉన్న వృద్ధురాలు పై దొంగలు దాడి చేసి చోరీకి పాల్పడ్డారు కారులో వచ్చిన నలుగురు యువకులు ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు వెంకట్రావమ్మను (65) సర్వే పేరుతో వివరాలు అడుగుతూ ఇద్దరు యువకులు ఆమె చేతులు కాళ్లు కట్టేసి అరవకొండ మూతికి స్టిక్కర్ వేసి దొంగలు చోరీకి పాల్పడ్డారు. అనంతరం ఇంట్లో బీరువాలో దాచి ఉంచిన 15 లక్షల రూపాయల విలువైన 18 తులాల బంగారు నగలు చోరీ చేసి కారులో పరారయ్యారని బాధితురాలు తెలిపింది కుమారుడు శీలం యుగంధర్ రెడ్డి ఉద్యోగరీత్యా కొత్తగూడెం వెళ్ళాడు కోడలు ప్రైవేట్ స్కూల్లో టీచర్ గా విధులు నిర్వహిస్తున్నారు ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలని ఆసరా చేసుకున్న దొంగలు సర్వే పేరుతో వివరాలు అడుగుతూ ఆమెపై దాడికి పాల్పడ్డారు మధ్యాహ్నం సమయంలో ఇంటికి వచ్చిన కోడలకు చోరీ సంఘటన తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని ఏసిపి రహమాన్ సిఐ సాగర్ ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పరిశీలించి కేసు నమోదు చేశారు.

మానవ అక్రమ రవాణా నివారణ గోడపత్రిక ఆవిష్కరణ

నర్సంపేట, ఫిబ్రవరి 12(నినాదం): నర్సంపేట ఆర్డీవో కార్యాలయం లో ప్రతిభ,స్వయం కృషి స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యం లో ఎఫ్ఎమ్ఎమ్, ఐ జే ఎం సంస్థలు మానవ అక్రమ రవాణా,వెట్టి చాకిరి నిర్మూలనకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆర్ డి ఓ ఉమారాణి బుధవారం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆర్ డి ఓ ఉమారాణీ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా వివిధ రూపాల్లో లాభాపేక్షతో మహిళలను,పిల్లలను, ఆడ,మగ అనే తేడా లేకుండా జరగడం ఆందోళనకర విషయం అన్నారు.ముఖ్యంగా మహిళలకు సినిమా నటిగా,చదువు ఎక్కువ లేకున్నా పెద్ద ఉద్యోగం అని నమ్మించి వ్యభిచార గృహాలకు, అవయవాలను అమ్మడానికి ,తక్కువ వేతనానికి వెట్టి చాకిరి, బిచ్చమెత్తడానికి ల కోసం అమ్ముతున్నారన్నారు.దీనిని అరికట్టడానికి లైంగిక రవాణా కై, బీ యన్ ఎస్ సెక్షన్143 తో,143 (1)(4)(5), మరియు సెక్షన్ 76, 79 లతో ఈ నేరాలకు పాల్పడిన వారిని శిక్షించ వచ్చన్నారు.ఈ నేరాలను పసగట్టి వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ లు 1930 కు గాని,181,1098,112 కు గాని ఉచితంగా ఫోన్ చేస్తే నేరాలను ఆపి నేరస్తులను శిక్షివచ్చన్నారు.ప్రజలందరికి దీనిపై అవగాహన కలిగించే విధంగా స్వచ్ఛంద సంస్థలు కృషి చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ సంస్థ అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్,స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, వెంకటాచారి, నరేష్ సిబ్బంది వేంకట్ లు పాల్గొన్నారు .

దమ్ముంటే ఆరు గ్యారెంటీలు అమలు చేయించండి

నర్సంపేట, ఫిబ్రవరి 12(నినాదం): నైతిక విలువలు కోల్పోయిన నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు దమ్ముంటే ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నల్లబెల్లి మండల అధ్యక్షులు డా. బానోత్ సారంగపాణి డుయ్యబట్టారు.నల్లబెల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సారంగపాణి మాట్లాడారు.నర్సంపేట నియోజకవర్గం లో 50 సంవత్సరాల లో జరగని అభివృద్ధి ఎంత అభివృద్ధి చేసింది నర్సంపేట నియోజకవర్గ ప్రజానీకానికి తెలుసునని అన్నారు.ఏ ప్రజా సంక్షేమ పథకం అయినా ఆ పార్టీ ఈ పార్టీ అనకుండా అందరికీ సమానంగా పార్టీలకు అతీతంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అభివృద్ధి చేశాడని అన్నారు, పెద్ది సుదర్శన్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని. ఇప్పటికైనా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని లేనిచో తగిన గుణపాఠం చెప్పాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు,మండల నాయకులు,మాజీ ఎంపీపీ ఊడుగుల ప్రవీణ్ గౌడ్,కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ గుప్తా,క్లస్టర్ ఇన్చార్జీలు కొత్త పెల్లి కోటిలింగాచారి,మామిండ్ల మోహన్ రెడ్డి,ఇంగ్లీ శివాజీ,మాజీ ఎంపీటీసీ మైనాల వీరస్వామి.మాజీ సర్పంచులు నానబోయిన రాజారాం, తిరుపతి,అమరేందర్,సారయ్య,చేరాలు, నాగవల్లి శ్రీనివాస్, సదయ్య, రవి, కెసిఆర్, హరీష్,బట్టు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా సరోతంరెడ్డిని గెలిపించాలి

-మాజీ ఎమ్మెల్యే శ్రీ రాములు పిలుపు

నర్సంపేట, ఫిబ్రవరి 12(నినాదం): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పులి సరోతంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల శ్రీ రాములు బీజేపీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. నర్సంపేట పట్టణం లోని వాసవి కల్యాణ మండపంఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాక సమావేశం ఎమ్మెల్సీ కన్వీనర్స్ కట్ల రాంచంద్రా రెడ్డి, గుడుపూడి రాదాకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ రాములు మాట్లాడుతూ బీజేపీ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సరోతం రెడ్డి ఎన్నికల ఇంచార్జి చాడ శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాపరెడ్డి, జిల్లా ఎమ్మెల్సీ ఇంచార్జి బైరి మురళి కృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ వడ్డేపల్లి నర్సింహా రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, గడ్డం ఆంజనేయులు, తడుక అశోక్ గౌడ్, ఠాగూర్ రవీందర్ సింగ్, వనపర్తి మల్లయ్య, నియోజకవర్గం లోని వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

లారీ- టూ వీలర్ ఢీ

-ముగ్గురికి తీవ్ర గాయాలు

మహాదేవపూర్, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపుర్ మండలంలోని కుదురుపల్లి వద్ద బుధవారం ఇసుక లారీ ద్విచక్ర వాహనం ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. భూపాలపల్లికి చెందిన మేకల రాకేష్, లక్ష్మీ ప్రసాద్, గుజ్జుల ప్రేమ్ కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి దర్శనం చేసుకొని తిరిగి వస్తుండగా కుదురుపల్లి వద్ద ఇసుక లోడింగ్ కు వెళుతున్న లారీ మరో లారిని ఓవర్టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ముగ్గురు కాళ్లు విరిగి తీవ్ర గాయాల పాలయ్యారు. అటు వైపు నుండి మహాదేవపూర్ వస్తున్న ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం వారిని గమనించి వెంటనే 108 వాహనానికి ఫోన్ చేసి క్షతగాత్రులను మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. కాగా లారీ డ్రైవర్ లారీని ఆపకుండా వెళ్లి పరారైనట్లు తెలిసింది. మహాదేవపూర్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మున్నూరుకాపు జనాభా తగ్గించడంలో రాజకీయ పార్టీల రహస్య ఎజెండా

మంగపేట, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన కార్యక్రమంలో బీసీ జనాభా తగ్గింపు తో పాటు ముక్యంగా మున్నూరుకాపు ప్రజల సంఖ్య ను లెక్కింపులో పూర్తిగా తగ్గించి రాజకీయ రహస్య అజెండా అమలు చేసారని మున్నూరుకాపు సంఘం పూర్వ వరంగల్ జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య పటేల్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల శాఖ అధ్యక్షులు జగదాబి సాంబశివరావు పటేల్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన పెంటయ్య పటేల్ ప్రత్యేక ఆహ్వానితునిగా పాల్గొన్నారు. మున్నూరు కాపు సంఘం ములుగు జిల్లా కన్వీనర్ పిట్టల మధుసూదన్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఒక తప్పుల తడక అని, అదొక చిత్తు కాగితంతో సమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా రిటైర్డ్ జడ్జితో డెడికేషన్ కమిషన్ వేస్తే ప్రయోజనం ఉండేదని, కానీ ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ ను నియమించిందన్నారు. ప్రభుత్వానికి బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో ఇప్పటికే బీసీ కులగణన విషయంలో తప్పుల మీద తప్పులు చేసిన రాష్ట్ర ప్రభుత్వం బీసీ డెడికేటెడ్ కమిషన్ విషయంలో మరోసారి తమకు చిత్తశుద్ధి లేదని నిరూపించుకుందని ఆరోపించారు.మున్నూరుకాపు సంఘం మంగపేట మండల అధ్యక్షులు జగదాబి సాంబశివరావు పటేల్, ఉపాధ్యక్షులు మేడ ఆదినారాయణ పటేల్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లో చెప్పినట్టు 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ,మున్నూరుకాపు సంఘం ప్రజలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రెండు,మూడు రోజుల్లో ప్రభుత్వం స్పందించకపోతే, మార్చి 9న బీసీ కులగణన రణభేరి పేరిట 'చలో హైదరాబాద్ లక్షలాది మంది బీసీలతో నిర్వహిస్తామని పేర్కొన్నారు..అలాగే మున్నూరుకాపు ప్రజల జనాభా ను 40 లెక్క ను బారసా ఎస్.కె.ఎస్ సర్వే లో 30 లక్షల కు తగ్గించారని,దానిని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ సమీకరణాలు, రహస్య ఎజెండా తో 15 లక్షలకు పూర్తిగా తగ్గించారని వారు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రాష్ట్రంలో ప్రతీ గ్రామంలో నీ రచ్చ బ%శీ%డల వద్ద మున్నూరుకాపు ప్రజలు,సంఘాలు చర్చలు పెట్టాలని వారు పిలుపునిచ్చారు. త్వరలో 30 లక్షల మంది మున్నూరుకాపు ప్రజలతో రాష్ట్ర రాజధాని లో "రణభేరి–యుద్ధభేరి"మోగిస్తామని, సి.ఎం ఇంటిని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. అదేవిధంగా త్వరలో రాష్ట్రంలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులనే గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. బీసీ కులగణనతో ఏర్పడిన గందరగోళ పరిస్థితులపై ఇప్పటికే ప్రభుత్వ పెద్దలతో చర్చించామని, దానిపై సీఎం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేశవరావు హామీ ఇచ్చారన్నారు.

ప్రభుత్వ పాలసీపై విపక్ష పార్టీలు విమర్శలను తిప్పికొట్టాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా జరిగింది

భూపాలపల్లి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై విపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని, రాష్ట్రంలో ప్రజా ప్రభు త్వంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా చేపట్టి, కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు ఇస్తావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అవగాహన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ఇతర రాష్ట్ర, జిల్లా నేతలతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ర్యాలీ జిల్లా కేంద్రంలోని సితార గ్రాండ్ హోటల్ నుండి ప్రొఫెసర్ జయశంకర్ సర్కిల్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీగా కాంగ్రెస్ నేతలు, అనుబంధ సంఘాల నాయకులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై విపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని అన్నారు. ఎస్సీలల్లో 36 కులాలు ఉండి కూడా వర్గీకరణ జరగక ఏళ్ల తరబడి వెనకబడి పోయారని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న మేరకు హామీని నిలబెట్టుకుందని అన్నారు. కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని ఎమ్మెల్యే అన్నారు. 2014లో భారాసా సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని, ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే భరించలేక కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే అన్నారు. ఎంతో శాస్త్రీయంగా ప్రభుత్వ సిబ్బందిని పెట్టి ఇంటింటికి తిరిగి పరిశీలించి వివరాలు సేకరించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారాస – బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని ఎమ్మెల్యే ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధ్యమైనంత మేరకు ఎక్కువ స్థానాలు ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని నేతలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు గ్రామాలలో కలిసికట్టుగా పనిచేయాలని, వర్గాలుగా విడిపోయి గ్రామాలల్లో ఇబ్బందికర పరిస్థితులను సృష్టిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. ఏడాది కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే, ప్రజా ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్న బీఆర్ఎస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ అవగాహన ర్యాలీ, సభలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు.

విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి

మంగపేట, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): వార్షిక పరీక్షలను సమర్థవంతంగా వ్రాసేలా చదువులో జ్ఞానంలో విద్యార్థుల సామర్థ్యాలను ఉపాధ్యాయులు పెంపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలతో పాటు కేజీబీవీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను స్వయంగా పరీక్షించి తెలుసుకున్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు ఉదయం సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపాడు. పరీక్షలు అంటే విద్యార్థుల్లో నెలకొన్న భయాన్ని పోగొట్టి తగు సలహాలు సూచనలు చేసి పరీక్షలకు సంసిద్ధం చేయాలని అన్నారు . కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ పరిసరాలను కలియతిరిగి పరిశు భ్రతను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ పాటిస్తూ పరిశు భ్రమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారిణి పొదెం మేనక, ఉపాధ్యాయులు ఉన్నారు.

పంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్): త్వరలో నిర్వహించబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలకు లోబడి, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా ఎన్నికల కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారులు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్ తెలిపారు. మంగళవారం ములుగు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సంబంధించి మొదటి దశలో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం , పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను తయారు చేయడం, రెండవ దశలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ అనంతరం ఉపసర్పంచ్ రాష్ట్ర ఎన్నికల కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమాలకు లోబడి నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాస్థాయి ట్రైనర్స్ తెలిపిన అంశాలను సంపూర్ణ అవగాహన చేసుకుని నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన సందర్భంలో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తులు కేటాయించిన సందర్భంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించడం, కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం, ఎన్నికల ఫలితాల అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక తదితర విషయాలను ఎటువంటి వివాదాలకు తావివ్వకుండా నిర్వహించారని గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీడీఓ రామకృష్ణ, మల్లంపల్లి ఎంపీడీఓ రహీముద్దీన్,, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్లు శిరుప సతీష్ కుమార్, ఎండి హమీద్, డి సూర్యనారాయణ ,ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎం శ్రీకాంత్, ఎల్ రమేష్, ఎం మధు, టి రాజేష్, ఏ రవీందర్, పాల్గొన్నారు.

ఎంప్లాయిమెంట్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ములుగుప్రతినిధి, (నినాదం న్యూస్) : ములుగు జిల్లాలోని ఏటునాగారం, వాజేడు మండల కేంద్రంలో నడుస్తున్న ఐటిఐలో ప్రతి సంవత్సరం ఉత్తీర్ణులవుతున్న విద్యార్థులు ఉత్తిర్ణత సర్టిఫికెట్లు వచ్చిన వెంటనే జిల్లాలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి టి. తుల రవి ఒక ప్రకటన తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ విద్యార్థి ఎక్కడ ఉన్న ఆన్లైన్ ద్వారా చేసుకోవాలని, www.employment.telangana.gov.inఅనే వెబ్ పోర్టల్‌లో చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలోని విద్యార్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ఎంతో లాభం జరుగుతుందని, ఏ ఉద్యోగం పొందడానికైనా రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. ప్రైవేట్ సంస్థలోనైనా, ప్రభుత్వ ఉద్యోగం పొందడంలో కూడా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నమోదు చేసుకోవడంతో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బహిష్కరణకు గురైన వ్యక్తులు ఓంకార్ పేరు ఉచ్చరించే అర్హత లేదు

- కమ్యూనిస్టుల ఐక్యతకు ఎంసిపిఐ(యు) నిరంతర కృషి
- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి రవి

వరంగల్ ఫిబ్రవరి12 (నినాదం న్యూస్) : అమరజీవి అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే మద్ది కాయల ఓంకార్ స్థాపించిన పార్టీ నియమ నిబంధనలకు తూట్లు పొడిచి బహిష్కరణకు గురైన వ్యక్తులు కామ్రేడ్ ఓంకార్ పేరుగాని ఎం సిపిఐ పేరు గాని ఉపయోగించుకునే నైతిక అర్హత హక్కు లేవని అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారం చేపట్టాక మనువాద నియంతృత్వం పెరిగిపోతున్నదనీ దోపిడీకి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు మతోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రచార ఆందోళన పోరాటాలకు ముందుకు సాగలేని పరిస్థితి నెలకొన్నదని ఇలాంటి పరిస్థితుల్లో కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగే విధంగా కృషి పెంచాలన్నారు. చిన్నచిన్న విభేదాలతో చీలిపోయిన కమ్యూనిస్టు పార్టీలు ఒకటిగా కలిసి పోవాలని ఆ దిశలో అమరజీవి అసెంబ్లీ టైగర్ మద్ది కాయల ఓంకార్ ముందు పీఠాన నిలిచి ఎం సి పి పార్టీని స్థాపించి ఎం సి పి ఐ గా ఏం సిపిఐ(యు)గా రూపాంతరం చేందిందన్నారు. ఎన్నో త్యాగాలతో ఎం సి పి, ఎం సి పి ఐ ప్రస్తుతం ఎం సిపిఐ(యు) గా ప్రజా పోరాటాల నిర్వహిస్తూ దేశవ్యాప్త కార్యక్రమాలను చేపడుతున్నదని నీతికి నిజాయితీకి విలువలకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు మహనీయుడు మార్క్సిస్టు యోధుడు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ స్థాపించిన పార్టీ ఆశయాల సాధనలో ముందుకు సాగుతామని చెప్పి ఆచరణలో అందుకు విరుద్ధంగా పనిచేసిన మోర్తాల చందర్ రావు , సింగతి సాంబయ్య లాంటి వ్యక్తులు పార్టీ నుంచి బహిష్కరణకు గురై సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మళ్లీ వాళ్ల జీవనోపాధి ఉనికి కోసం ఓంకార్ పేరు ఉచ్చరిస్తూ కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజల్లోకి రావాలని ప్రయత్నిస్తున్నారని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు .ఇప్పటికే మోర్తాల చందర్ రావు తెలంగాణ రైతు సంఘం పేరుతో దాతల వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేసి రైతుల కోసం అని చెప్పి నమ్మించి రైతు భవన్ నిర్మించి అట్టి భవనాన్ని చివరకు తన సొంత అల్లుడి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి కాజే చేయాలని చూస్తున్న మోసకారి అని విమర్శించారు. అలాంటి విలువలు కట్టుబాట్లు లేని వ్యక్తులు ఓంకార్ పేరును గాని ఓంకార్ స్థాపించిన ఎం సి పి, ఎం సి పి ఐ, ఎంసిపిఐ(యు) పేర్లను వాడుకునే హక్కు లేదని ఇలాంటి పద్ధతి మానుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.గతంలోనే జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ కి పార్టీ వీళ్ళ తప్పుడు పద్ధతులపై, అక్రమాలపై పిర్యాదు చేసింది అని, జాతీయ, రాష్ట్ర ఎన్నికల కమీషన్ లో రిజిస్టర్ పార్టీ అయిన యంసిపిఐ(యు) పార్టీ హక్కులను కాపాడటం ఎన్నికల కమిషన్ అధికారులపై ఉందన్నారు.

లక్ష్మీ దేవరకు వైభవంగా ఎదురుకోలు

మంగపేట, ఫిబ్రవరి 12 (నినాదం): మండలంలోని జబ్బోనిగూడెం సమీపంలోని నెమళ్ల గుట్ట సమ్మక్క సారమ్మ నాగులమ్మ జాతరలో రెండవ రోజైన బుధవారం నాడు ప్రధాన పూజారి కుంట్ల నరేష్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవరకు ఎదుర్కోలు, జోగు తిరగడం కార్యక్రమాన్ని గిరిజన సాంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా నిర్వహించారు. సమీప సూరిపల్లి గుట్టల నుండి తీసుకువచ్చిన లక్ష్మీ దేవరకు జరిపిన ఈ ఎదురుకోలు కార్యక్రమాన్ని తిలకించేందుకు మండలంలోని పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. నెమళ్ళ గుట్ట సమీపంలోని గౌరారం వాగులో స్నానాలు ఆచరించి తమ కుటుంబాలకు మేలు జరగాలని కోరుకుంటూ సమ్మక్క సారాలమ్మల నామస్మరణ చేయడంతో జాతర పరిసరాలు మారు మ్రోగాయి. ఎదురుకోలు సమయంలో భక్తులు ఎదురుల్లి పొర్లు దండాలు పెట్టారు. గత జాతరలో కోరిన కోరికలు తీరడంతో వనదేవతలకు మొక్కులను చెల్లించుకున్నారు. జాతర ప్రాంగణంలోని మల్లన్నకు ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఏనాల మధ్య గ్రామాలకు దూరంగా గుట్టపై జరుగుతున్న జాతరకు విచ్చేస్తున్న యాత్రికుల కోసం జాతరలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

వరుస ప్రమాదాలతో ప్రజల్లో భయం

-బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు అలీమ్ ఖాన్

మహాదేవపూర్ ఫిబ్రవరి 12, (నినాదం న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం జాతీయ రహదారిపై జరుగుతున్న వరుస ప్రమాదాలు ప్రజల్లో భయాందోళనకు గురి చేస్తున్నాయని మహాదేవపూర్ బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు అలీమ్ ఖాన్ ఆరోపించారు. కాటారం మండల కేంద్రంలో జరిగిన లారీ ప్రమాదంలో యువకుడి కాళ్లు విరిగిపోయిన సంఘటన మరువకముందే బుధవారం మండలంలోని కుదురుపల్లి ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టి భూపాలపల్లికి చెందిన ముగ్గురు యువకులు తీవ్రగాయాల పాలై ఆసుపత్రి పాలయ్యారని ఆరోపించారు. వరుస సంఘటనలతో ప్రజలు రోడ్డుపైకి వెళ్లాలంటే భయాందోళనలకు గురవుతున్నారన్నారు. సమయపాలన పాటించకుండా ఇసుక లారీలు ఇష్టారాజ్యంగా జా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

అల్వాల్, ఫిబ్రవరి12 (నినాదం న్యూస్): ముఖ్యమంత్రి సహాయ నిధిని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మిర్జాల్ గూడ కు చెందిన కె లావణ్యకు మంజూరైన 39వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు సీఎంఆర్ఎఫ్ అండ

● కాటా శ్రీనివాస్ గౌడ్

జిన్నారం/ పటాన్‌చెరు ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): పటాన్ చెరు నియోజవర్గానికి చెందిన 17 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి నుండి వచ్చిన రూ 8,85,500 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ పంపిణి చేసారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న నిరుపేదల ప్రాణాలను కాపాడేందుకు తెలంగాణ సర్కార్ ఎంతగానో కృషి చేస్తుందని, ఆర్థిక స్థోమతలేక వివిధ అనారోగ్యాలతో బాధ పడుతూ వైద్య సేవలకు డబ్బులు లేని నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కార్పొరేట్ వైద్యం అందించడంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.... అనారోగ్యం పట్ల ఆసుపత్రులకు వేలకు, వేలు ఖర్చు చేసి చికిత్స చేయించుకున్న బాధితులను ఆర్థిక పరంగా అందుకునేందుకు సీఎంఆర్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు .

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

మహేశ్వరం, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): కడ్తాల్ మండలంలోని మృతి చెందిన మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కొండంత భరోసానిస్తుంది. మండలంలో అనేక కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలకు తానున్నానని భరోసానిస్తుంది. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలో ముత్తి తులసి దాస్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి తులసి దాస్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం తులసీదాస్ మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. తులసి దాస్ కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డిలు చెరో 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ముదివెన్ గ్రామంలో వరికుప్పల నరసమ్మ కుటుంబాన్ని ట్రస్ట్ చైర్మన్ దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం ట్రస్టు ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ %ణతీ% రాజు నాయకులు పుట్టి శ్రీను గణేష్ రామచంద్రయ్య జంగయ్య రాజు పర్వతాలు కృష్ణ అంజి శ్రీకాంత్ రాజా దాసు శ్రీశైలం నరసింహ సాయి కృష్ణ నరసింహ మహేష్ రాములు అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖాన సిబ్బంది అప్రమతంగా ఉండాలి

● వైద్యాధికారి డాక్టర్ ఉమా గౌరీ

మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి12 (నినాదం న్యూస్): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి బుధవారం యూపీహెచ్‌సీ మల్లాపూర్ పరిధిలోని మర్రిగూడ బస్తీ దవాఖానను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ హాజరు రిజిస్టర్, అవుట్‌పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి, బీడీకే సేవలను సమీక్షించారు. ఎప్పుడైనా ఉన్నతికారులు సందర్శన చేసే అవకాశం ఉన్నందున, సిబ్బంది పూర్తిగా సిద్ధంగా ఉండాలని సూచించారు.

వెంకన్న స్వామి హుండీ లెక్కింపు

అల్వాల్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్)
మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామివారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను బుధవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి కర్క మోహన్ రెడ్డి సమక్షం లో లెక్కించగా 6,22 787ఆరు లక్షల ఇరవై రెండువేల ఏడు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే 76రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు.హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి , ,ప్రధాన అర్చకులు ముదుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, కొండ పాక వేణుగోపాలా చార్యులు ,క్లర్క్ సంద్రా సుధాకర్, ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్, రామదాసు సంతోష్ ముదిరాజ్, మాజీ ధర్మ కర్తలు ,,గణేష్(కన్న) రవీందర్, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాధి శంకర్ ,హేమంత్ కుమార్ ,శ్రీకాంత్ ఇంజపురం శోభన్ బాబు, భక్తులు, రత్న మాణిక్యం, సూర్యకుమారి, రాధ , సుబ్బారావు, బుచ్చిబాబు, , పద్మజ, రామకృష్ణ, కె వి ఎస్ ప్రసాద్ , గిరిధర్ రావ్ , ప్రతిభ, పద్మ , సువర్ణ రాణి, ఉషారాణి, ఉమారాణి, శ్రీవల్లి, శ్రీనివాస్ గుప్తా, శారద, బృందా రాణి , మీనాబాయి , సత్యవాణి,, కె దుర్గ, జ్యోతి, రేణుకా, వసంత,పద్మావతి, నాగలక్ష్మి, ,ధనలక్ష్మి మంజుల, తనూజ , కృష్ణ రెడ్డి, అనుసుర్య, గాంధీ, ప్రతిభ, తదితర భక్తులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో భక్తిభావం పెంపు

● ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రాజీవ్ గాంధీ నగర్, నల్లగుట్టలో వెలసియున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24వ ద్వాదశ జ్యోతిర్లింగాల శివ పూజ మహోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, "సామాజిక సమగ్రతను పెంపొందించే ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్

డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, ఏరువ శంకరయ్య, నాయకులు ఎత్తరి

మారయ్య, వేణు యాదవ్, ఫిరోజ్, చిన్న చౌదరి, బద్రి, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

ఉప్పల్ స్టేడియంలో సెలబ్రిటీ క్రికెట్ లీగ్

● భద్రత ఏర్పాట్లపై అధికారులతో సీపీ సుధీర్‌బాబు సమీక్ష సమావేశం

మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి12(నినాదం న్యూస్): రాజీవ్ గాంధీ స్టేడియంలో ఈ నెల 14, 15 తేదీల్లో రోజుకు రెండు టీ20 మ్యాచ్ లు జరుగనున్నాయి. పదకొండవ సీజన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025 క్రికెట్ పోటీలలో భాగంగా రెండు రోజుల పాటు జరగనున్నాయి. టీ20 మ్యాచ్ ల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్ల గురించి రాజీవ్ గాంధీ ఉప్పల్ స్టేడియంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, సీసీఎల్ నిర్వాహకులతో కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం అధికారులు, జిహెచ్ఎంసి, విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో పాటు ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్, రిజర్వ్ పోలీసు వంటి వివిధ పోలీసు విభాగాలు నుండి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్‌ల శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావటం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న అన్ని రకాల క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులకు, ఇతరులకు ఇచ్చే పాసుల జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్బి డీసీపీ జి. నరసింహా రెడ్డి, ఎస్ఓటి డిసిపి రమణ రెడ్డి, ట్రాఫిక్ డిసిపి మల్లారెడ్డి, హెడ్ క్వార్టర్ డిసిపి శ్యాం, మల్కాజ్గిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, అడిషనల్ డిసిపి సిఎస్డబ్ల్యు ఏసిపి శ్రీనివాసరావు, ఏసిపి చక్ర చక్రపాణి, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణు వర్ధన్ ఇందూరి మరియు బృంద సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కీసర, చీర్యాలలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ

● లబ్దిదారులకు పంపిణీ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి,ఫిబ్రవరి12(నినాదం న్యూస్): ప్రతి నిరుపేదలకు ఇళ్లు ఉండాలనే సదుద్దేశంతో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేస్తున్నామని, అర్హులకు వారందరికీ ఇళ్ళను అందించడమే కాకుండా మౌళిక వసతులను కల్పిస్తున్నామని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కీసర మండలంలోని కీసర, చీర్యాల గ్రామాలలో అర్హులైన 71 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు రేషన్ కార్డు, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని అన్నారు. పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల కాలనీలలో మంచినీటి సదుపాయాలు, మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసి, ప్రస్తుతం ఎకరాకు రూ. 6000 చొప్పున రైతు భరోసా అందిస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ, ఎవరు కార్డు రాలేదని బెంగ పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి ని దర్శించుకున్నారు. అనంతరం దేవాలయం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ శర్మ పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించినారు. ఈనెల 26 నుండి ప్రారంభమయ్యే శివరాత్రి బ్రహ్మోత్సవాల కు సుమారు 6 లక్షల మంది భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు కల్పించాలని సూచించారు. భక్తుల కోసం 350 ఆర్టీసీ బస్సులు, బస్ స్టాప్ నుండి గుట్ట పైకి 8 ఉచిత బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. 40 మంది అధికారుల పర్యవేక్షణలో 1800 మంది పోలీసులతో గట్టి బందోబస్తు, పార్కింగ్, మంచినీటి సదుపాయాలు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం వంటి ఏర్పాట్లు చేయాలన్నారు.

కలిసిపోయే తత్వం ఆయన సొంతం

● మల్కాజిగిరి శానిటేషన్ సూపర్వైజర్ నాగరాజు ఆకస్మిక మరణం

● నివాళులర్పించి కుటుంబానికి ఆర్థికసాయం అందించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి12(నినాదం న్యూస్): మల్కాజిగిరి సర్కిల్ జీహెచ్ఎంసీ శానిటేషన్ సూపర్వైజర్ నాగరాజు స్ట్రోక్ కారణంగా మంళవారం రాత్రి మరణించారు. ఆయన మరణం పట్ల మల్కాజిగిరి లో విషాద ఛాయలు నెలకొన్నాయి. పనిలో ఓపిక సహనం, కలిసిపోయే తత్వం నాగరాజు కు ఉన్న గొప్ప గుణమని, అందరితో సఖ్యతగా ఉండే వారని ఆయన మరణ వార్త దిగ్భ్రాంతి ని కలిగించిందని మున్సిపల్ సిబ్బంది అధికారులు, స్థానిక నాయకులు పేర్కొన్నారు. బుధ వారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వారి నివాసానికి వెళ్లి భౌతిక ఖాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరమార్శించి దహన సంస్కరణ నిమిత్తం 50 వేలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ సతీష్ కుమార్ లక్ష్మీకాంతరెడ్డి జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు ఉన్నారు.

దేవాలయాలను అభివృద్ధి చేయాలి

● ఎమ్మెల్యే కె.పి.వివేకానంద

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ ఇంద్రానగర్ "ఏ" లో నిర్వహించిన పోచమ్మ దేవాలయం 9వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు భక్తి భావాన్ని పెంపొందించే విధంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. భక్తులు శ్రద్ధా సక్తులతో నిర్వహించే ఈ కార్యక్రమం ఆలయ మహిమాన్వితతను ప్రతిబింబిస్తోందని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, 127 డివిజన్ అధ్యక్షులు అరువ శంకరయ్య, బసవరాజు, చిన్న చౌదరి, మహేష్, సంక్షేమ సంఘం నాయకులు బద్రి, రమేష్, శ్రీనివాస్, కుమార్, భాను, సుధాకర్, మరియు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సర్వమతాల సారాంశం ఒక్కటే

● ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

జిన్నారం / పటాన్ చెరు 12 (నినాదం న్యూస్): విశ్వంలోని అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతిఒక్కరు పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని పటాన్ చెరు మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధిలోని శివనగర్ గ్రామంలో గల ఏర్పాటు చేసిన జామియా మదర్సా 84 వ వార్షిక ఉత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరు అందిన పటాన్ చెరు నియోజకవర్గంలోని అన్ని మతాల ప్రార్థన మందిరాలు నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడం జరిగిందని గుర్తు చేశారు. సొంత నిధులతో గుడిలు, చర్చిలు, మసీదులు నిర్మించి దైవచింతనను పెంపొందించామని తెలిపారు. భవిష్యత్తులోను అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

ప్రొహిబిటెడ్ సమస్యకు పరిష్కారం చూపాలి

● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కొలను హనుమంత రెడ్డి వినతి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం 125 డివిజన్ మహాదేవపురం వెంచర్ వారు 30సంవత్సరాలుగా అక్కడ 100 ఇండ్లకు పైగా నిర్మించుకున్నారు. ప్రస్తుతం అక్కడ నూతనంగా రిజిస్ట్రేషన్, నిల నిర్మాణం కోసం అనుమతి కొరకు ప్రయత్నించగా వారి స్థలాలు ప్రొహిబిటెడ్ లో ఉన్నాయని స్థానిక ప్రజల ఇబ్బందులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన హనుమంత రెడ్డి బుధవారం రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రొహిబిటెడ్ సమస్య ఉందని మంత్రికి విన్నవించగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి అతి త్వరలో సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని భరోసా ఇచ్చినట్టు హనుమంత రెడ్డి ప్రక్రియలు వివరించారు.

మల్కాజిగిరి ప్రభుత్వ హాస్పిటల్‌లో దారుణం

● వైద్యం కోసం వెళితే.. బంగారు గొలుసు చోరీ

● బంగారం పోయిందని చెప్పినా పట్టించుకోని సుపరింటెండెంట్ సునీత..

మేడ్చల్ ప్రతినిధి, ఫిబ్రవరి12(నినాదం న్యూస్): మల్కాజిగిరి జిల్లా ఆస్పత్రిలో వైద్యం కోసం పోతే లక్ష రూపాయలు విలువచేసే తులం బంగారం దొంగిలించారు. జీయంఆర్ కాంట్రాక్టర్ ఉద్యోగి పై అనుమానం వ్యక్తం చేసిన బాధిత మహిళ సుద్దాల ఉష.. మల్కాజిగిరి వాణి నగర్ నివాసం ఉంటున్న ఉష గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతుంది. అయితే స్థానిక గోవర్నమెంట్ హాస్పిటల్లో చికిత్స నిమిత్తం ఆదివారం ఉదయం హాస్పిటల్లో ఆమె అడ్మిట్ అయింది. నిన్న రాత్రి అంటే ఒంటిగంట సమయంలో నిద్రించిన ఉష బుధవారం ఉదయం ఆరుగంటలకు లేచి చూసే సరికి బంగారం కనిపించ లేదని మధ్య రాత్రి జీయంఆర్ శానిటేషన్ డిపార్ట్మెంట్ ఉద్యోగి దాదాపు రెండు గంటల సమయంలో వచ్చి బంగారు గొలుసు అపహరించారని బాధితురాలు ఆరోపించింది. దీనిపై హాస్పిటల్ జీయంఆర్ కాంట్రాక్టర్ రవితేజ, హాస్పిటల్ సుపరిడెంట్ సునీత దురుసుగా ప్రవర్తించి ఎవరికి చెప్పిన మమల్ని ఏంచేయలేరు అని దుర్భాషలాడారని ఆమె తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ స్టేష డిఐ శ్రీశైలం స్టేషన్ ఆఫీసర్ సత్యనారాయణ సానుకూలంగా స్పందించి బాధిత కుటుంబనికి న్యాయం జరిగేలా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలి

- పీవోల శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్

కరీంనగర్, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : ఎలక్షన్ కమిషన్ నియమావళికి అనుగుణంగా ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ, పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం అందించిన కరదీపిక లోని మార్గదర్శకాలు పాటించాలని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ తేదీన నిర్ణీత ఫారాలను పొరపాటు లేకుండా పూరించాలని, ఫారం 16, పిఓ డైరీ ని జాగ్రత్తగా నింపాలని సూచించారు. ఓటర్ వివరాలను పరిశీలించి గుర్తింపు కార్డుతో సరి చూసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలపై ప్రతి ప్రిసైడింగ్ అధికారికీ పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ బాక్స్ సీల్ విధానం డెమోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి పవన్ కుమార్, డి ఆర్ డి ఓ శ్రీధర్, మాస్టర్ ట్రైనర్లు అమరేందర్ రెడ్డి, సంపత్, రజనీష్ పాల్గొన్నారు

విశ్వేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు

- కన్నుల పండుగగా విశ్వేశ్వర స్వామి కళ్యాణం

జమ్మికుంట, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్) : జమ్మికుంట పట్టణంలోని విశ్వేశ్వర స్వామి(బొమ్మల గుడి) దేవాలయం 86 వ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగానిర్వహిస్తున్నారు. అతి పురాతనమైన శివాలయముగా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో గత రెండు రోజులుగా బ్రహ్మోత్సవాలు ఆలయ పూజారులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం రోజున అన్నపూర్ణ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేదమంత్రో చరణాల మధ్య వందలాది మంది భక్తుల శివనామ స్మరణలతో కళ్యాణం కమనీయం రమణీయంగా జరిగింది. బొమ్మల గుడి వ్యవస్థాపకులు కొండూరు రాజ్ కుమార్ దంపతులు కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణ అధికారి సుధాకర్ అన్ని రకాల ఏర్పాట్లను చేశారు.

ప్రైవేట్ పాఠశాలల యజమానుల మద్దతు కోరిన యాదగిరి శేఖర్ రావు

- శేఖర్ కోసం మేము సైతం అంటూ ప్రచారం నిర్వహించిన హుజురాబాద్ ట్రస్మా సభ్యులు

కరీంనగర్, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఈరోజు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో ట్రస్మా బలపరిచిన అభ్యర్థి యాదగిరి శేఖర్ రావుకు మద్దతు తెలపాలని కోరుతూ, ట్రస్మా ప్రైవేట్ పాఠశాలల యజమానులు పట్టభద్రులను కలుస్తూ మద్దతు కోరడం జరిగింది. పట్టభద్రుల సమస్యలు తెలిసిన పట్టభద్రుల కోసం కష్టపడే శక్తి సామర్థ్యాలు ఉన్న నాయకుడు యాదగిరి శేఖర్ రావు అని అలాంటి వారిని గెలిపించుకుంటే ఇటు పట్టభద్రులు అటు ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తామని పట్టభద్రుల అభివృద్ధి కోసమే ఈరోజు ఎమ్మెల్సీగా వస్తున్నారని ఒక్కసారి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకునే బాధ్యత పట్టభద్రుల పైన ఉందని పదవి కోసం జీతం కోసమో రావడంలేదని తనకు వచ్చే జీతం మొత్తం ప్రతినెల ఒక మండలనికి ఖర్చు చేస్తానని బహిరంగంగా ప్రకటించిన ఏకైక వ్యక్తి ఎవరన్నా ఉన్నారు. అంటే తనే మా యాదగిరి శేఖర్ రావు అని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ట్రస్మా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ట్రస్మా బాధ్యులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీనివాస కళ్యాణం

- స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి
- ప్రత్యేక పూజలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్

జమ్మికుంట, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్) : హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు మంచి పంటలు పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ మండలం సింగాపురంలోని శ్రీ పద్మాగోదా సమేత వెంకటేశ్వర

స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరిరోజైన బుధవారం రోజున స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కళ్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.భక్తుల గోవింద నామస్మరణలు,వేద పండితుల మంత్ర ఘోషణల మధ్య కల్యాణ మహోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించారు.అనంతరం వేద పండితుల మంత్ర పఠనం,వ్యాఖ్యానం భక్తులను ఆకట్టుకుంది.కల్యాణోత్సవాన్నిపురస్కరించుకుని,ఉత్సవ విగ్రహాలకు,స్వామివారి,అమ్మవారి మూల విరాట్టు విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేశారు.దేవాలయాన్ని పూలమాలలతో సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు.వివాహ ఘట్టాలను,మాంగళ్య ధారణ వంటి ఘట్టాలను వివరిస్తూ,ఆద్యంతం ఆకట్టుకునే విధంగా కల్యాణాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వొడితల కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

అనుమతి లేని అక్రమ కట్టడాలను కూల్చి వేయాలి

- ఏఐఎఫ్ బీ ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్

కరీంనగర్, ఫిబ్రవరి12 (నినాదం న్యూస్) : కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 31వ డివిజన్ గాయత్రీ నగర్ రోడ్ నెంబర్ 4 లో సర్వేనెంబర్ 551, 552లో యాంసాని శ్రీనివాస్ అనే వ్యక్తి ఎలాంటి నిర్మాణ అనుమతి లేకుండా షెడ్ నిర్మాణాలు చేపడుతున్నాడని బుధవారం రోజున జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన ఏఐఎఫ్ బి ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడారు.50 ఫీట్ల ప్రధాన రహదారిని అనుకుని ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు వ్యాపార వాణిజ్య సముదాయాన్ని నిర్మిస్తున్నారని అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని, అక్రమ కట్టడాలపై సమగ్ర ఎంక్వారీ చేసి తాగు చర్యలు తీసుకోగలరని కోరారు. కరీంనగర్ నాగరాలపాలక సంస్థ పరిధిలో 31వ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ రోడ్ నెంబర్ 4 లో సర్వేనెంబర్ 551, 552లో యాంసాని శ్రీనివాస్ అనే వ్యక్తి నిర్మాణ అనుమతి లేకుండా షెడ్ లు నిర్మాణాలు చేపడుతున్నాడు. 50 ఫీట్ల ప్రధాన రహదారిని అనుకుని ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా, ప్రహరీ గోడ నిర్మాణం తో పాటు వ్యాపార వాణిజ్య సముదాయాన్ని నిర్మిస్తున్నాడు. యాంసాని శ్రీనివాస్ కు సంబంధించిన రిజిస్ట్రేషన్ అయినా డాక్యుమెంట్ లో ఉన్నదానికంటే ఎక్కువగా రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతి లేకుండా చేపడుతున్న నిర్మాణాలను కూల్చివేయాలని కోరారు.తన డాక్యుమెంట్లు కంటే ఎక్కువ భూమిని రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్న అంశంలో డాక్యుమెంట్లను పరిశీలించి , అతనిపై చట్టరీత్యా చర్యలకు చేయాలని కోరారు . ఈ అక్రమ కట్టడా నిర్మాణాలను కూల్చివేయాలని మనవి చేస్తూ అతనిపై చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత పొందే వరకు విశ్రమించొద్దు

- సీఎంను కోరిన ఎమ్మెల్యేలు

కరీంనగర్, ఫిబ్రవరి12 (నినాదం న్యూస్) : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేయాలని ముఖ్యంత్రి రేవంత్ రెడ్డిని పలువురు మాదిగ సామాజికవర్గానికి చెందిన శాసనసభ్యులు కోరారు. ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన నేపథ్యంలో మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్ పూర్),వేముల వీరేశం (నకిరేకల్), తోట లక్ష్మికాంతారావు (నకిరేకల్)లతోపాటు పలువురు మాదిగ నాయకులు సీఎం ను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ పోరాటానికి దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్ర శాసనసభలో వర్గీకరణ నివేదికలను ప్రవేశపెట్టి చర్చ అనంతరం ఆమోదింపజేయడం శు భపరిణామని, దీంతో మాదిగల ఏళ్లనాటి కల సాకారం చేశారని

సీఎంను ఎమ్మెల్యేలు కొనియాడారు. అంతకు ముందు సీఎంకు శాలువా కప్పి సన్మానించారు.

ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణం

మల్లాపూర్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం వద్ద కల్యాణం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కల్యాణం లో భక్తులు, గ్రామ ప్రజలు లో అధికంగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవాలయం వద్ద వాసం లక్ష్మీ మురళి అన్నధాత గా నిలిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించడంలో మార్కెట్ అధికారులు విఫలం

- మార్కెట్ చైర్మన్, కార్యదర్శి తో రైతుల వాగ్వాదం

జమ్మికుంట, ఫిబ్రవరి12 (నినాదం న్యూస్) : గిట్టుబాటు ధర కల్పించడంలో మార్కెట్ అధికారులు విఫలమయ్యారంటూ జమ్మికుంట మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న కార్యదర్శి మల్లేశంపై పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తర తెలంగాణలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ గా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు ప్రతినిత్యం వివిధ మండలాల నుండి రైతులు పత్తిని విక్రయానికి తీసుకుని వస్తారు. గత మూడు రోజులుగా సీసీఐ కొనుగోలు చేయకపోవడంతో పాటు ఆధార ప్రామాణికత సరిగా పనిచేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో ప్రవేట్ వ్యాపారులు రైతన్నల అవసరాలను ఆసరాగా చేసుకుని మద్దతు ధర కంటే తక్కువ ధరలకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారంటూ పలువురు రైతులు మార్కెట్ చైర్పర్సన్ వద్ద ఫిర్యాదు చేశారు. ఈ మేరకు చైర్పర్సన్ బహిరంగంగా జరుగుతున్న మార్కెట్ వేలం వద్దకు వెళ్లి రైతులకు సంబంధించిన సమస్యలను గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తాము పెట్టిన పెట్టుబడి కూడా రావడంలేదని వ్యాపారులంతా సిండికేట్ గా మారి రైతులను ఇబ్బంది చేస్తున్నారని పేర్కొన్నారు. ఇదే విషయంపై అక్కడే ఉన్న మార్కెట్ సెక్రటరీ మల్లేశంపై చైర్పర్సన్ పుల్లూరి స్వప్న ఆగ్రహం వ్యక్తం చేస్తూ మార్కెట్కు రాని వ్యాపారుల లైసెన్సులను రద్దు చేయాలని కొత్తగా లైసెన్సుల కోసం అప్లై చేసుకున్న వారికి మార్కెట్ కొనుగోలు చేసే అవకాశాలు ఇవ్వాలని సూచించారు. వరంగల్ మార్కెట్ తరహాలోనే జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో కొనుగోలు జరిగేలా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఇబ్బందులు కలిగితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతినిత్యం రైతులు తీసుకొచ్చే పత్తిని వేలంపాట ద్వారా కొనుగోలు చేసి నాణ్యమైన పత్తికి అధిక ధర వచ్చేలా వ్యాపారులు కొనుగోలు చేయాలని సూచించారు.

ఇసుక క్వారీల్లో ఖాకీల విధులు

- అక్రమాలకు సర్కార్ ఫోకస్
- హైరానాలో క్వారీ యజమానులు

మహాదేవపూర్, ఫిబ్రవరి 12, (నినాదం న్యూస్): ఇన్ని రోజులు తమ ఇష్టారాజ్యాంగా నడిపించిన ఇసుక క్వారీల్లో అక్రమాల నియంత్రణపై సర్కార్ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఇసుక క్వారీల్లో పోలీసులకు విధులు అప్పగించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీల్లో పోలీసులకు విధులు కేటాయించారు. ఇటీవలి కాలంలో ఇసుకక్వారీల నిర్వహణపై అనేక ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. అదనపు బకెట్ దండా, అనుమతి లేని వాహనాల్లో తరలింపు, ఓవర్ లోడ్‌లాంటి అక్రమాలు జరుగుతున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇసుక క్వారీలలో జరుగుతున్న అక్రమాలపై తరచు పలు శాఖల అధికారులతో తనిఖీలు నిర్వహించినా ఫలితం లేకపోవడంతో నిరంతర నిఘాకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. బుధవారం మండలంలోని ఆయా ఇసుక క్వారీలలో లోడింగ్ పాయింట్, కాంటాల వద్ద అక్రమాలు జరగకుండా అవినీతికి చోటు లేకుండా పోలీసు సిబ్బంది విధులు నిర్వహించారు. ఇసుక క్వారీల్లో పోలీస్ సిబ్బంది విధులు నిర్వహిస్తూ పర్యవేక్షణ చేస్తున్నారు. తాజాగా క్వారీల్లో పోలీసుల విధులు నిర్వహించడంపై క్వారీ యజమానులు హైరానా మొదలైంది. అంతేకాకుండా నిబంధనలకు లోబడి పాసింగ్ విధానంతో ఇసుక తరలింపు జరిగేలా రాష్ట్రంలోని హైవేలపై మైనింగ్, ఆర్టీవో, విజిలెన్స్ అధికారులతో ఇసుక లారీలను తనిఖీ చేస్తుండటంతో పాటు ఓవర్ లోడ్‌లపై అధికారులు స్పెషల్ డ్రైవ్ పెట్టి కేసులు నమోదు చేస్తుండంతో క్వారీ యజమానుల్లో ఆందోళన మొదలైంది.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ డీఎస్పీ గంగాధర్.. పోటీ నుంచి విరమణ

- మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

కరీంనగర్, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్) : మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ఎం. గంగాధర్ బుధవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ నుంచి విరమించుకున్నట్టు ప్రకటించారు. ఇటీవల డిఎస్పీ పదవికి ఆయన రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీనియర్ కాంగ్రెస్ నేత వి.హన్మంతరావుతో పాటు సెక్రటేరియట్ కు వచ్చిన గంగాధర్ కు మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికార అభ్యర్థి డా. వి. నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాల్సిందిగా మంత్రి ఆయనకు సూచించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు..

రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- 18 సంవత్సరాలు నిండిన యువత లకు స్కూటీలను అందజేయాలి
- బిఆర్ఎస్‌వి నాయకులు అప్పని హరీష్ వర్మ కొమ్ము నరేష్
- పోస్ట్ కార్డు ద్వారా నిరసన తెలియజేసిన మహిళా లోకం

జమ్మికుంట, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్) : జమ్మికుంట బిఆర్ఎస్వి టౌన్ అధ్యక్షుడు కొమ్ము నరేష్ ఆధ్వర్యంలో 18 సంవత్సరాలు దాటిన మహిళలకు స్కూటీలను అందజేసి రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలుపుకోవాలని పోస్ట్ కార్డు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి. జమ్మికుంట బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్ బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పని గవర్నమెంట్ ఇంటర్నెట్ డిగ్రీ పీజీ మహిళా విద్యార్థులు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం రావడం కోసం అనేక హామీలు ఇచ్చి స్వయంగా రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చి నిండు సభలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు స్కూటీ లు ఇస్తానని పదో తరగతి పాస్ అయిన విద్యార్థులకు పదివేల రూపాయలు ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు 15 వేల రూపాయలు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు 25 వేల రూపాయలు పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు 50 వేల రూపాయలు విద్యా జ్యోతి పథకం కింద ఇస్తామని చెప్పిన తుగ్లక్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు వాటి ఊసే ఎత్తట్లేదని వారు ఆరోపించారు. వారు చెప్పిన హామీలు అమలు చేయాలని రాహుల్ గాంధీ కి పోస్ట్ కార్డు ద్వారా నిరసన తెలియజేయడం జరిగింది. ఇచ్చిన హామీల గురించి పోస్ట్ కార్డు ద్వారా రాహుల్ గాంధీకి చేరేలా వారి అడ్రస్ కు పోస్ట్ చేయడం జరిగినది ఇప్పటికైనా విద్యావంతులు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యను వ్యాపారం చేసి నేడు రాజకీయం చేయబోతున్న ఊట్కూరి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని చిత్తుచిత్తుగా ఓడ గొట్టాలని విద్యాసంస్థల పేరు ఆల్ఫోర్స్ బ్రాండ్ గా చేసుకుని ఊట్కూరి నరేందర్ రెడ్డి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి అని ప్రచారం చేస్తున్న ఎందుకు అధికారులు పట్టించుకోవడంలేదని వెంటనే నరేందర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని విద్యాసంస్థల పేర్లు ఎక్కడ వాడకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అధికారులను హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు రాపర్తి అరవింద్ గౌడ్ చాతల రంజిత్ ఒట్టే నాగదేవ్ శిరీష లావణ్య తేజస్విని పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

పదో తరగతి పరీక్షలు ప్రణాళికతో ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా విద్యాధికారి రాజేందర్

మహాదేవపూర్, ఫిబ్రవరి12 (నినాదం న్యూస్): పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించాలంటే కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా విద్యాధికారి రాజేందర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ బాల బాలికల ఉన్నత పాఠశాలలో ఆయన సందర్శించారు. మహాదేవపూర్ లోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ప్రీ ఫైనల్ మోడల్ హిందీ పరీక్ష నిర్వహణ విధానా న్ని ఆయన పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో గణిత సామర్థ్యాల సాధన విద్యార్థులలో ఏ స్థాయిలో ఉందో నని డిఇఓ తెలుసుకున్నారు. మహాదేవపూర్ లోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో వార్షిక పరీక్షలకు సంబంధించి వారు పరీక్షలలో మంచి ఫలితాలను సాధించడానికి ఏ విధంగా ప్రిపేర్ కావాలో విద్యార్థులకు డీఈవో రాజేందర్ మార్గదర్శకాలు చెప్పారు. అలాగే బొమ్మ పూర్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల స్పెషల్ క్లాస్ ను పరిశీలించారు. పదవ తరగతిలో పరీక్షలు ఏ విధంగా ఎదుర్కొనలో విద్యార్థులకు నిర్దేశించారు. ఆ పార్కు సంబంధించి తలెత్తిన

సమస్యలను ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్ నీవు తీసేశారు ఆయన వెంట డి సి ఈ డి అసిస్టెంట్ కార్యదర్శి చల్ల కిషన్ రెడ్డి పాల్గొన్నారు.



దీర్ఘాయువు కోసం...
హృదయం జాగ్రత్త

మొత్తం ఆరోగ్యం మరియు దీర్ఘాయువు కోసం మీ హృదయాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా అవసరం. మీ దిన చర్యలో సరళమైన ఇంకా ప్రభావవంతమైన అలవాట్లను చేర్చడం వలన మీ గుండె ఆరోగ్యం, పనితీరు గణనీయంగా మెరుగుపడుతుంది. మీ హృదయాన్ని బలోపేతం చేయడానికి చిట్కాలు

ఆరోగ్యకరమైన ఆహారాన్ని నిర్వహించండి: పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉండే ఆహారాన్ని ఎంచుకోండి. సంతృప్త కొవ్వులు, ట్రాన్స్ ఫ్యాట్స్, కొలెస్ట్రాల్ మరియు సోడియం తీసుకోవడం తగ్గించండి. సమతుల్య ఆహారం అవసరమైన పోషకాలను అందించడం ద్వారా మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది.

క్రమం తప్పకుండా వ్యాయామం: వారానికి కనీసం 150 నిమిషాల పాటు చురుకైన నడక, జాగింగ్, సైక్లింగ్ లేదా స్విమ్మింగ్ వంటి ఏరోబిక్ వ్యాయామాలలో పాల్గొనండి. అదనంగా, గుండె కండరాల బలం మరియు మొత్తం కార్డియోవాస్కులర్ ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడానికి వారానికి రెండు రోజులు శక్తి శిక్షణ వ్యాయామాలను చేర్చండి.

ఒత్తిడిని నిర్వహించండి: దీర్ఘకాలిక ఒత్తిడి గుండె ఆరోగ్యాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. వంటి ఒత్తిడిని తగ్గించే పద్ధతులను ప్రాక్టీస్ చేయండి దీర్ఘ శ్వాస, ధ్యానం, యోగా లేదా హాబీలు విశ్రాంతిని మరియు మానసిక శ్రేయస్సును ప్రోత్సహిస్తాయి.

దూమపానం వదిలేయండి: ధూమపానం గుండె మరియు రక్త నాళాలను దెబ్బతీస్తుంది, ప్రమాదాన్ని పెంచుతుంది హృదయ వ్యాధులు. ధూమపానం మానుకోండి ఈ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుంది మరియు మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

రక్తపోటును పర్యవేక్షించండి: అధిక రక్త పోటు గుండెను ఒత్తిడి చేస్తుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. మీ రక్తపోటును క్రమం తప్పకుండా పర్యవేక్షించండి మరియు దానిని ఆరోగ్యకరమైన పరిధిలో ఉంచడానికి మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాతతో కలిసి పని చేయండి.

కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించండి: అధిక స్థాయి LDL కొలెస్ట్రాల్ ("చెడు" కొలెస్ట్రాల్) ధమనులలో ఫలకం ఏర్పడటానికి దారితీస్తుంది, గుండెపోటు మరియు స్ట్రోక్స్ ప్రమాదాన్ని పెంచుతుంది. సూచించినట్లయితే ఆహారం, వ్యాయామం మరియు మందుల ద్వారా ఆరోగ్యకరమైన కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించండి.

ఆరోగ్యకరమైన బరువును నిర్వహించండి: అధిక బరువు లేదా ఊబకాయం వివిధ గుండె సంబంధిత పరిస్థితులకు దోహదం చేస్తుంది. సమతుల్య ఆహారం మరియు సాధారణ శారీరక శ్రమ ద్వారా ఆరోగ్యకరమైన బరువును లక్ష్యంగా చేసుకోండి.

తగినంత నిద్ర పొందండి: పేద నిద్ర నాణ్యత లేదా తగినంత నిద్ర రక్తపోటును పెంచుతుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. గుండె ఆరోగ్యానికి మద్దతుగా రాత్రికి 7–9 గంటల నాణ్యమైన నిద్రను లక్ష్యంగా పెట్టుకోండి.



ఆల్కహాల్ వినియోగాన్ని పరిమితం చేయండి: అధిక ఆల్కహాల్ తీసుకోవడం రక్తపోటును పెంచుతుంది మరియు గుండె జబ్బులకు దోహదం చేస్తుంది. మీరు త్రాగాలని ఎంచుకుంటే, మితంగా చేయండి (మహిళలకు రోజుకు ఒక పానీయం, పురుషులకు రోజుకు రెండు పానీయాల వరకు).

హైడ్రేటెడ్ గా ఉండండి: తగినంత మొత్తంలో నీరు త్రాగడం వల్ల ఆరోగ్యకరమైన రక్త పరిమాణాన్ని నిర్వహించడంలో సహాయపడుతుంది మరియు శరీరం అంతటా రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేయడాన్ని గుండె సులభతరం చేస్తుంది. సహజంగా గుండె కవాటాలను బలోపేతం చేయడం గుండె ద్వారా రక్త ప్రసరణను నియంత్రించడంలో గుండె కవాటాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ కవాటాలను ఆరోగ్యంగా ఉంచడం మరియు సరిగ్గా పనిచేయడం అనేది బలమైన, సమర్థవంతమైన హృదయాన్ని నిర్వహించడానికి అవసరం.

గుండె-ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోండి: యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చండి, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు మరియు గుండె ఆరోగ్యానికి తోడ్పడే ఇతర పోషకాలు, ఆకు కూరలు, కొవ్వు చేపలు, గింజలు మరియు బెర్రీలు వంటివి.

హైడ్రేటెడ్ గా ఉండండి: పుష్కలంగా నీరు త్రాగడం వల్ల మీ గుండె కవాటాల వశ్యత మరియు పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

ఒత్తిడి నిర్వహణ సాధన: దీర్ఘకాలిక ఒత్తిడి గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది, కాబట్టి ధ్యానం, యోగా లేదా లోతైన శ్వాస వ్యాయామాలు వంటి ఒత్తిడిని తగ్గించే కార్యకలాపాలలో పాల్గొనండి.

ఆరోగ్యకరమైన బరువును నిర్వహించండి: అధిక బరువు మీ గుండె మరియు దాని కవాటాలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. ఆరోగ్యకరమైన బరువును సాధించడానికి మరియు నిర్వహించడానికి సమతుల్య ఆహారం మరియు సాధారణ వ్యాయామ దినచర్యను అనుసరించండి.

గుండె-బలపరిచే వ్యాయామాలు:
రెగ్యులర్ శారీరక శ్రమ మీ గుండె కండరాలను బలోపేతం చేయడానికి మరియు దాని మొత్తం పనితీరును మెరుగుపరచడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి. మీ హృదయాన్ని బలోపేతం చేయడంలో సహాయపడే కొన్ని వ్యాయామాలు ఇక్కడ ఉన్నాయి:

ఏరోబిక్ వ్యాయామం: చురుకైన నడక, జాగింగ్, స్విమ్మింగ్ లేదా సైక్లింగ్ వంటి కార్యకలాపాలలో కనీసం రోజుకు 30 నిమిషాలు, వారంలో చాలా రోజులు పాల్గొనండి.

శక్తి శిక్షణ: కండరాలను నిర్మించడానికి మరియు కార్డియోవాస్కులర్ ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడానికి వెయిట్‌లిఫ్టింగ్ లేదా బాడీ వెయిట్ వ్యాయామాలు వంటి నిరోధక వ్యాయామాలను చేర్చండి.

హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్ : వర్కౌట్‌లు, తీవ్రమైన వ్యాయామం యొక్క ప్రత్యామ్నాయ కాలాలను విశ్రాంతి కాలాలతో మారుస్తాయి, ఇవి గుండెను బలోపేతం చేయడంలో అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి.

యోగా మరియు పైలేట్స్: ఈ తక్కువ–ప్రభావ వ్యాయామాలు వశ్యత, సమతుల్యత మరియు మొత్తం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

మీ హెల్త్‌కేర్ ప్రొవైడర్‌తో సన్నిహితంగా పని చేయండి: మీతో సహకరించండి డాక్టర్ మీ బలహీనమైన గుండె యొక్క అంతర్లీన కారణాలను పరిష్కరించే వ్యక్తిగత చికిత్స ప్రణాళికను అభివృద్ధి చేయడానికి. గుండె–ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించండి: మీ గుండె యొక్క పునరుద్ధరణ మరియు మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడానికి ముందుగా పేర్కొన్న ఆహార మరియు వ్యాయామ సిఫార్సులను అమలు చేయండి.

గుండెను బలపరిచే ఆహారాలు సాధారణ ఆహార సిఫార్సులతో పాటు, మీ హృదయాన్ని బలోపేతం చేయడంలో సహాయపడే నిర్దిష్ట ఆహారాలు ఉన్నాయి:

కొవ్వు చేప: సాల్మన్, మాకెరెల్ మరియు సార్డినెస్‌లో ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి, ఇవి మంటను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

బెర్రీలు: బ్లూబెర్రీస్, రాస్ప్బెర్రీస్ మరియు స్ట్రాబెర్రీలు యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి మరియు రక్తనాళాల పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

గింజలు మరియు విత్తనాలు: బాదం, వాల్‌నట్‌లు మరియు అవిసె గింజలు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ మరియు గుండె ఆరోగ్యానికి తోడ్పడే ఇతర పోషకాలను కలిగి ఉంటాయి.

తృణధాన్యాలు: ఓట్స్, క్వినోవా మరియు బ్రౌన్ రైస్ ఫైబర్ యొక్క అద్భుతమైన మూలాలు, ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

ఆకుకూరలు: బచ్చలికూర, కాలే మరియు ఇతర ఆకుకూరలలో విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి గుండెను రక్షించడంలో సహాయపడతాయి.

ముగింపు.... ఈ పది చిట్కాలను మీ జీవనశైలిలో చేర్చుకోవడం వల్ల మీ గుండెను బలోపేతం చేయడంతోపాటు హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. గుర్తుంచుకోండి, చిన్న మార్పులు కాలక్రమేణా గుండె ఆరోగ్యంలో గణనీయమైన మెరుగుదలలకు దారితీస్తాయి. మీ ఆహారం లేదా వ్యాయామ దినచర్యలో ఏదైనా తీవ్రమైన మార్పులు చేసే ముందు మీ ఆరోగ్య సంరక్షణ ప్రదాతని సంప్రదించండి, ప్రత్యేకించి మీకు ఇప్పటికే గుండె పరిస్థితులు లేదా ఆందోళనలు ఉంటే. ఈ పద్ధతులను స్థిరంగా అమలు చేయడం వల్ల ఆరోగ్యకరమైన హృదయం మరియు మెరుగైన జీవన ప్రమాణాలు ఉంటాయి. ఇప్పుడు చురుకైన చర్యలు తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో మీ హృదయాన్ని రక్షించుకోవచ్చు, మీరు పూర్తి మరియు చురుకైన జీవితాన్ని గడపవచ్చు.

మార్కెట్

ఫోన్ చేసి దోచేస్తున్న కేటుగాళ్లు

ఇటీవల కాలంలో ఫోన్స్ వాడకం బాగా పెరిగింది. అలాగే పెరుగుతున్న టెక్నాలజీ కారణంగా స్మార్ట్ ఫోన్స్ ద్వారా బ్యాంకుల లావాదేవీల వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. అయితే ఇదే టెక్నాలజీను వాడి స్కామర్లు మన బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును కొట్టేస్తున్నారు. తాజాగా ఇలాంటి స్కామ్ ఒకటి వెలుగులోకి వచ్చింది. ఐవీఆర్ స్కామ్ పేరుతో పిలిచే ఈ స్కామ్ మనకు ఫోన్ చేసి మన ఖాతాలోని సొమ్మును కేటుగాళ్లు కొట్టేస్తున్నారు. ఐవీఆర్ అనేది బ్యాంకులు, టెలికాం కంపెనీలు, కస్టమర్ సర్వీస్ హెల్ప్‌లైన్‌లు ఉపయోగించే ఆటోమేటెడ్ ఫోన్ సిస్టమ్. దీనిలో, మీరు మీ ఫోన్ కీప్యాడ్ లేదా వాయిస్ ద్వారా "ఇంగ్లిష్ కోసం 1 నొక్కండి" లేదా "బ్యాలెన్స్ తనిఖీ చేయడానికి 2 నొక్కండి, కస్టమర్ కేర్‌తో మాట్లాడటానికి 3 నొక్కండి, 9 నొక్కండి" వంటి ఆదేశాలను ఇవ్వడం ద్వారా మీ సేవను ఎంచుకోవచ్చు. స్కామర్లు ఇప్పుడు దీన్ని ఉపయోగిస్తున్నారు. ఎవరైనా వారు పేర్కొన్న కీని నొక్కినప్పుడు, వారు అతని ఖాతాను ఖాళీ చేస్తారు. ఐవీఆర్ కాల్స్ ద్వారా, స్కామర్లు ఎవరికైనా కాల్ చేసి బ్యాంకు నుంచి ఫోన్ చేసినట్లు చెస్తారు. ఇటీవల బెంగళూరులోని ఒక మహిళకు జనవరి 20న ఎస్‌బీఐ పేరుతో ఉన్న కాలర్ ఐడీ నుంచి చూపిస్తూ ఓ కాల్ వచ్చింది. బాధితురాలి ఖాతా కూడా ఎస్‌బీఐలో ఉండడంతో ఆ కాల్‌ను ఆమె ఎత్తింది. అయితే ఆమె ఖాతా నుంచి రూ. 2 లక్షలు బదిలీ అవుతున్నాయని, ఈ లావాదేవీని ఆపాలనుకుంటే ఐవీఆర్ మెనూలోను ఆప్షన్లను ఎంచుకోవాలని ఆ కాల్‌లో వాయిస్ వినిపించిది. ఆ మహిళ ఆ సూచనలను పాటించడంతో కాల్ ముగిసిన వెంటనే ఆమె ఖాతా నుంచి డబ్బు డెబిట్ అయ్యినట్లు మెసేజ్ వచ్చింది. కాలర్ ఐడీ స్పూఫింగ్, స్కామర్లు కాల్ చేసే నంబర్ బ్యాంక్ లేదా ప్రభుత్వ సంస్థకు సంబంధించిన నిజమైన నంబర్ లాగా కనిపిస్తుంది. వాయిస్ క్లోనింగ్, కాల్స్ అసలు ఐవీఆర్‌లా వినిపించేలా కేటుగాళ్లు కొత్త టెక్నిక్‌తో ప్రజల నుంచి సొమ్మును కొట్టేస్తున్నారు. అయితే మీకు వచ్చిన ఐవీఆర్ కాల్ నకిలీదా? లేదా నిజమా? అని ఎలా గుర్తించాలి. ఒక కాలర్ ఓటీపీ లేదా సీవీవీ అడిగితే అది నకిలీ ఫోన్ అని అర్థం చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే బ్యాంకు ఉద్యో గులు ఫోన్ ద్వారా మిమ్మల్ని ఎప్పుడూ సీవీవీ అడగరు. అలాగే అవతలి వ్యక్తి చాలా త్వరగా నిర్ణయం తీసుకోవాలని మీపై ఒత్తిడి తెస్తుంటే అది కూడా నకిలీ కాల్ అని అర్థం చేసుకోవాలని సూచిస్తున్నారు.

డిజిటల్ అరెస్ట్‌తో కుటుంబాన్ని ముంచిన కేటుగాళ్లు
ఏకంగా రూ.1.10 కోట్లు హాంఫట్..!

ఇటీవల కాలంలో డిజిటల్ స్కామ్ లు భారతదేశంలో తీవ్రమైన సైబర్ ముప్పుగా మారాయి. గత కొన్ని నెలలుగా ప్రజలు ఈ స్కామ్స్‌లో చిక్కుకుని లక్షలు, కోట్లు కోల్పోయారు. సాధారణ వ్యక్తులను టార్గెట్ చేసి డిజిటల్ అరెస్టు పేరుతో ఇప్పటిదాకా రెచ్చిపోయిన కేటుగాళ్లు.. తాజాగా కుటుంబం మొత్తం అరెస్ట్ అనే పేరుతో రూ.1.10 కోట్లు కొట్టేశారు. ఈ నేపథ్యంలో డిజిటల్ అరెస్ట్ స్కామ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఇటీవల నోయిడాకు చెందిన ఒక కుటుంబాన్ని టార్గెట్ చేసిన స్కామర్లకు దాదాపు రూ.1.10 కోట్లు కొట్టేశారు. ఐదు రోజుల పాటు జరిగిన ఈ 'డిజిటల్ అరెస్ట్' డ్రామాపై నోయిడాలోని సెక్టార్ 19కి చెందిన బాధితుడు చంద్రభన్ పాలివాల్ పోలీసులకు ఫిర్యాదు చేశఆరు. పాలివాల్‌కు ఫిబ్రవరి 1న అన్‌నోన్ నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది, అందులో టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్)ని సంప్రదించకపోతే మీ సిమ్ కార్డ్ బ్లాక్ చేస్తామని ఆ కాల్ చేసిన వ్యక్తి హెచ్చరించాడు. కాల్ వచ్చిన కొద్దిసేపటికే మరొక కాలర్ ఫోన్ చేసి పాలివాల్ పేరు 24 సైబర్ క్రైమ్ కేసులతో పాటు ముంబై సైబర్ క్రైమ్ బ్రాంచ్ చేసిన మనీలాండరింగ్ దర్యాప్తులో మీ పేరు ఉందని భయపెట్టాడు. ఆ తర్వాత వీడియో కాల్ చేసి న్యాయమూర్తిగా నటిస్తున్న ఒక వ్యక్తి అతనికి బెయిల్ నిరాకరించాడు. అలాగే మూడు రోజుల్లో రూ.1.10 కోట్లు బదిలీ చేయాలని ఆదేశించాడు. అనంతరం స్కామర్లు పాలివాల్ కుటుంబాన్ని బెదిరించారు. మీ కుటుంబం మొత్తం తమ నిఘాలో ఉండాల్సిందేనని, కాల్‌లో నిత్యం అందుబాటులో ఉంటూ ఫోన్ బ్యాటరీ ఛార్జ్ ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా బాధితుడి ఆధార్ కార్డును ధ్రువీకరణ కోసం సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి పంపినట్లు బెదిరించారు. అలాగే బాధితుడి భార్య, కుమార్తెను కూడా త్వరలో అరెస్టు చేస్తామని బెదిరించారు. దీంతో భయపడిన పాలివాల్ వారు డిమాండ్ చేసిన మొత్తాన్ని మల్టీ ట్రాన్స్‌యాక్షన్స్ ద్వారా బదిలీ చేశాడు. సైబర్ నేరస్థులు ప్రధానంగా వాట్సాప్ ద్వారా వేర్వేరు నంబర్లను ఉపయోగించి కమ్యూనికేట్ చేసినట్లు తెలిసింది. అయితే డిజిటల్ అరెస్ట్ కేసు ఇది మొదటి సారి కాదని పోలీసులు చెబుతున్నారు. కానీ మొత్తం కుటుంబాన్ని బెదిరించడం కొత్త విషయమని వివరిస్తున్నారు. ఈ తరహా స్కామ్‌లో మోసగాళ్లు సాధారణంగా సీబీఐ లేదా కస్టమ్స్ అధికారులతో సహా ప్రభుత్వ అధికారులుగా నమ్మిస్తారు. ముఖ్యంగా అంతర్జాతీయ పార్శిల్‌కు సంబంధించిన కేసుల పేరుతో ఇబ్బంది పెడతారని నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి మోసాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాల్సిన బాధ్యత పౌరులదేనని పోలీసులు సూచిస్తున్నారు. ముఖ్యంగా నిజమైన అధికారులు మిమ్మల్ని ఎప్పుడూ కాల్స్‌లో బెదిరించరు లేదా ఆన్‌లైన్‌లో డబ్బు అడగరని గుర్తుంచుకోవాలని స్పష్టం చేస్తున్నారు.

ఉద్యోగులకు ఐటీ కంపెనీ బంపర్ ఆఫర్..

అసలే ఐటీ కంపెనీ.. పని ఒత్తిడి ఫుల్.. టర్నైమెంట్ నిల్.. ఇలాంటి పరిస్థితుల్లో వీకెండ్ వచ్చిందంటే చాలు.. ఉద్యోగులు రిలాక్స్ అయ్యేందుకు ఎంజాయ్.. పండగో అనాల్సిందే.. మంచిగా రెండు రోజుల పాటు చిల్ అవుతుంటారు.. మరుసటి రోజు నుంచి మళ్లీ యథామామూలే.. ఎప్పటి లాగే డ్యూటీ చేయాల్సిందే.. మళ్లీ వీకెండ్ కోసం ఎదురుచూస్తుంటారు.. అలాంటి సమయంలో కొందరు బాగా ఒత్తిడి గురై.. పని భారం తట్టుకోలేక జాబ్ లు సైతం మానేస్తుంటారు.. ప్రతిభ ఉన్నా కానీ.. మాకొద్దు ఈ జాబులంటూ బయటకు వచ్చేస్తుంటారు.. అలాంటి వారి కోసం ఒక జపనీస్ కంపెనీ బంపర్ ఆఫర్ ప్రకటించింది. కంపెనీ ఉచితంగా ఆల్కహాల్ అందించడంతో పాటు.. ఒకవేళ హ్యాంగోవర్ తో బాధపడుతుంటే.. హ్యాంగోవర్ లీవ్ కూడా ఇస్తామంటూ ప్రకటించింది.. ముఖ్యంగా కొత్త ప్రతిభను ఆకర్షించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు బడా ఐటీ కంపెనీ ప్రకటించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ప్రతిభ కలిగిన యువతను ఉద్యోగులుగా చేర్చుకునేందుకు జపాన్‌కు చెందిన ట్రస్ట్ రింగ్ కంపెనీ ఈ సరికొత్త పథకాన్ని అమలుచేయనున్నట్లు ప్రకటించింది. ఉచితంగా ఆల్కహాల్, హ్యాంగోవర్ లీవ్ లను ఉద్యోగులకు అందించనున్నట్లు తెలిపింది. ఒసాకాలోని ఒక చిన్న టెక్ కంపెనీ ట్రస్ట్ రింగ్ ఈ విధానాన్ని అవలంబిస్తోంది.. వాస్తవానికి సంస్థను మరింత అభివృద్ధి చేసేందుకు, ప్రతిభ కలిగిన యువతను ఆకర్షించడానికి ప్రైవేటు సంస్థలు కొత్త కొత్త విధానాలను అనుసరిస్తుంటాయి. తమ ఉద్యోగులకు ఎక్కువ ప్యాకేజీ ఇవ్వడం, విలాసవంతమైన భవనాలు, పలు రకాల లీవ్‌లు, పార్టీలు, భోజన వసతి.. వర్క్ లో కాసేపు కునుకు తీసేందుకు స్లీపింగ్ అవర్స్ తదితర ఏర్పాట్లు చేస్తుంటాయి.. ఈ క్రమంలోనే.. జపాన్ రగ చెందిన ట్రస్ట్ రింగ్ ఈ రొటీన్‌కు భిన్నంగా ఆలోచించి.. కొత్త పథకాన్ని అమలుచేస్తోంది. తమ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉచితంగా తాగినంత ఆల్కహాల్‌ను అందిస్తోంది. అంతేకాకుండా హ్యాంగోవర్ లీవ్ కూడా ఇస్తున్నట్లు తెలిపింది.. ఉద్యోగుల్లో ఎవరైనా అధికంగా మద్యం తాగితే ఈ లీవ్‌ను ఉపయోగించుకొని మత్తు దిగాక తిరిగి విధుల్లో చేరవచ్చని తెలిపింది.. అయితే.. ఈ హ్యాంగోవర్ లీవ్ తమకు బాగా ఉపయోపగదుతోం

దని కంపెనీ ఉద్యోగులు తెగ సంబరపడుతున్నారు. దీనిని వినియోగించుకొని రెండు లేదా మూడు గంటలు హాయిగా నిద్రపోయి ఆఫీసుకు వస్తున్నామని.. ఇది మరిన్ని గంటలు పనిచేయడానికి ఉపయోగపడుతుందని ఉద్యోగులు పేర్కొంటున్నారు. అయితే దీనిపై కంపెనీ స్పందిస్తూ.. ఉద్యోగంలో చేరిన ప్రారంభంలోనే ఉద్యోగులకు ఎక్కువ వేతనం ఇచ్చుకోలేక ఈ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని.. ఇది ఉద్యోగులకు మరింత ఉత్సాహాన్నిస్తుందని కంపెనీ యాజమాన్యం వెల్లడించింది. ''మా కంపెనీలో ప్రారంభ జీతం 222,000 యెన్లు (సుమారు రూ. 1.27 లక్షలు).. ఇందులో ఇప్పటికే 20 గంటల ఓవర్ టైం జీతం కూడా ఉంది.. ఇది కనీస వేతనానికి దగ్గరగా ఉంది..

బీమాపై పెరుగుతున్న ధీమా..

ఇటీవల ఓ తెలుగు సినిమాలో చెప్పినట్టు రోడ్డు ప్రమాదం అంటే ఓ వ్యక్తి రోడ్డుపై పడడం కాదు.. ఓ కుటుంబం రోడ్డున పడడం అని. ఇంటి పెద్ద లేకపోతే ఆ కుటుంబ పరిస్థితి ఎంత దుర్భరంగా ఉంటుందో? అందరికీ తెలుసు. ఇలాంటి సందర్భంలో వారికి భరోసా కల్పించేందుకు వివిధ బీమా పాలసీలు అందుబాటులో ఉంటున్నాయి. ముఖ్యంగా వాహనం కొనుగోలు చేసినప్పుడే తప్పనిసరిగా ఇన్సూరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ క్లెయిమ్స్ చేసే వారి సంఖ్య పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. దేశంలో పెరిగిన డిజిటల్ విప్లవంతో మోటార్ బీమా విషయంలో ఆన్‌లైన్ క్లెయిమ్ సెటిల్మెంట్ పాలసీదారులకు అదనపు సౌకర్యాన్ని అందిస్తుంది. ఆన్‌లైన్ ప్రక్రియలో మీ స్మార్ట్‌ఫోన్‌లో కొన్ని క్లిక్‌లతో మీరు మీ వాహన ప్రమాద విషయాన్ని బీమా కంపెనీకు నివేదించవచ్చు. మీ వాహన, ప్రాణ నష్టం ఫోటోలు, మీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, మీ డ్రైవింగ్ లైసెన్స్ వంటి అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చు. బీమా సంస్థలు కూడా మీ క్లెయిమ్‌ను డిజిటల్‌గా ప్రాసెస్ చేస్తాయి. మిమ్మల్ని సమీపంలోని నెట్‌వర్క్ గ్యారేజీకి వెళ్లమని, మరమ్మతులు వెంటనే ప్రారంభించేలా బీమా కంపెనీలు ఇటీవల చర్యలు తీసుకుంటున్నాయి. భారత ప్రభుత్వం కూడా బీమా రంగంలో డిజిటలైజేషన్ ప్రయోజనాలను గుర్తించింది. 2024లో ఆన్‌లైన్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి అనేక నియంత్రణ కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. బీమా నియంత్రణ, అభివృద్ధి అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ) బీమా సంస్థలు సజావుగా డిజిటల్ పరిష్కారాలను అందించాలని, వేగవంతమైన క్లెయిమ్ ప్రాసెసింగ్, కస్టమర్ సంతృప్తిని నిర్ధారించాలని మార్గదర్శకాలను రూపొందించింది. ఈ నిబంధనలు బీమా సంస్థలు డేటా విశ్లేషణలు, ఏఐ ఆధారిత సాధనాలను నష్ట అంచనా కోసం స్వీకరించడానికి, మానవ తప్పిదాలను మరింత తగ్గించడానికి మరియు పరిష్కారాలను వేగవంతం చేయడానికి ప్రోత్సహిస్తాయి. 2024లో మోటారు బీమాలో సంస్కరణలు సర్వే నివేదిక అందిన ఏడు రోజుల్లోపు క్లెయిమ్‌ల పరిష్కారాన్ని తప్పనిసరి చేయడంతో 24 గంటల్లోపు సర్వేయర్లను కేటాయించడం వంటివి ఉన్నాయి. క్లెయిమ్‌ల ప్రక్రియ వేగవంతం చేసేలా కొత్త ప్రమాణాలను స్థాపించాయి. మోటార్ ఇన్సూరెన్స్‌లో ఆన్‌లైన్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ వైపు మొగ్గు చూపడం కేవలం ఒక ట్రెండ్ మాత్రమే కాదని, నేటి వేగవంతమైన భారతీయ రోడ్ల డిమాండ్‌లను తీర్చడానికి ఇది అవసరమైన పరిణామమని నిపుణులు చెబుతు నరు క్లెయి మ్ ప్రాసెసింగ్‌కు సంబంధించిన సాంప్రదాయ సవాళ్లను పరిష్కరించడంతో పాటు కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడం వల్ల క్లిష్ట సమయాల్లో ఆన్‌లైన్ క్లెయిమ్ సెటిల్‌మెంట్ చాలా మందికి ఉపశమనాన్ని అందిస్తుందని పేర్కొంటున్నారు.

పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నీయాజ్
- పట్టణంలోని పలు వార్డుల్లో ఆకస్మిక తనిఖీ

సుల్తానాబాద్, ఫిబ్రవరి 12.(నినాదం న్యూస్): పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని,పలువార్డుల్లో మున్సిపల్ కమిషనర్ ని యాజ్ ఆకస్మిత తనిఖీ నిర్వహించారు.బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డు ల్లో ఆకస్మిత తనిఖీ నిర్వహించి డ్రైనేజీలను పరిశీ లించారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు చే స్తున్న పనులను స్వయంగా పరిశీలించి సూచన లు సలహాలు అందించారు. ఇక నుండి ఆకస్మిక తనిఖీలు నిర్వహి స్తామని విధులలో ఎవరు నిర్ల క్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించా రు.అలాగే అశోక్ నగర్ సమీపంలోని మంచినీటి బావిని, స్మశాన వాటికలను పరిశీలించి నీటి సర ఫరాకు అంతరాయం కలగ కుండా ఉండాలని సి బ్బందికి ఆదేశం చారు. ఇట్టి కార్యక్రమంలో సానిట రీ సూపర్వైజర్ న్యాతరి రాజు,మంచినీటి సరఫరా సిబ్బంది పాక మహేష్ మున్సిపల్ సిబ్బంది కాలనీ వాసులు పలువురు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడద ని ము న్సిపల్‌కమిషనర్ నియాజ్ సిబ్బందికి ఆదే శించారు.బుధ వారం సుల్తానాబాద్ మున్సి పల్ కేంద్రంలోని పలు వార్డుల్లో ఆక స్మిత తనిఖీ నిర్వ హించి డ్రైనేజీలనుపరిశీలిం చారు.ఈ సందర్భం గాపారిశుద్ధ్యకార్మి కులు చేస్తున్నపనులను స్వయం గా పరిశీలించి సూచనలు సలహాలు అందించా రు.ఇక నుండి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని విధులలో ఎవరు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు.అలాగే అశోక్నగర్ సమీ పంలోని మంచినీటి బావిని, స్మశాన వాటికలను పరిశీలించి నీటి సరఫరాకు అంతరాయం కలగ కుండా ఉండాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ న్యాతరి రా జు,నీటి సరఫరా సిబ్బంది పాక మహేష్ మున్సిప ల్ సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నా రు.

చెత్త,ప్లాస్టిక్ రహిత పెద్దపల్లిగా తీర్చిదిద్దుదాం

-మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్..

పెద్దపల్లి,ఫిబ్రవరి12(నినాదం): పెద్దపల్లి జిల్లా కేంద్రాన్ని చెత్త,ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చి దిద్దాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ అన్నారు. స్వచ్ఛత హీ సేవ 2024-25 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం మున్సిపల్ సిబ్బంది తో కలిసి పెద్దపల్లి పట్టణం లోని మినీ ట్యాంక్ బండ్ (ఎల్లమ్మ గుండమ్మ చెరువు) పై స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి పట్టణాన్ని చెత్త మరియు ప్లాస్టిక్ రహిత పెద్దపల్లి గా తీర్చిదిద్దడానికి పెద్దపల్లి పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఇంట్లో ప్రతిరోజు వెళ్లే చెత్త తడి పొడి చెత్తగా వేరుచేసి మీ వద్దకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి స్వచ్ఛ ఆటోలకు అందజేయాలని సూచించారు. పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ పై సాయంత్రం వేళ వచ్చే సందర్శకులు అలాగే పట్టణ ప్రజలు ఇంట్లో నుండి పూజ సామాన్లు,ప్లాస్టిక్ కవర్లు తీసుకువచ్చి చెరువులో వేయడం జరుగుతుందని దయచేసి అలా వేయకుండా మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటుచేసిన ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ లో వేయాలన్నారు.పెద్దపల్లి పట్టణాన్ని పరిశు భ్రంగా ఉంచే క్రమంలో మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఇంత చక్కటి కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ సిబ్బందికి వార్డు ఆఫీసర్లకు మరియు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్ వార్డ్ ఆఫీసర్లు సానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సంతు రవిదాస్ మహారాజు వర్ధంతి

మంథని ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): మంథని పట్టణంలో సంతు రవిదాస్ మహారాజ్ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజ గృహలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే అణగారిన వర్గాలకు భక్తికి దూరంగా ఉంచబడిన కులాల నుండి చిమారు కులంలో జన్మించిన సంతు రవిదాస్ మహారాజు 16వ శతాబ్దంలోనే భారతదేశాన్ని ఆధ్యాత్మిక వైపు మళ్ళించి మీరాబాయి లాంటి రాజవంశీకులు కూడా తన భక్తులుగా మలుచుకున్న మాదిగ వర్గంలోనే గొప్ప ఆధ్యాత్మిక వ్యక్తిగా వెలుగుంది. భారతదేశ సబ్బండం వల్ల భక్తిని అందించిన గొప్ప ఆధ్యాత్మిక వ్యక్తిగా మార్గ పౌర్ణమి రోజున గత 640 సంవత్సరాలుగా సంతు గురు రవిదాస్ మార్గాన్ని అనుసరించి లక్షలాది చిమ్మార్ జాతి వంశీయులు పౌర్ణమి పండుగ దినంగా కాశీ మహానగరంలో జరుపుకుంటున్నారు. దానిని అనుసరించి దక్షిణ భారతదేశ సమితి రవిదాస్ సంగటి సమన్వయకర్త కౌండిన్య శ్రీశైలం మహాదేవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఖర్చు తగ్గించి సాగుబడి పెంచాలి

మంథని ఫిబ్రవరి 12(నినాదం న్యూస్): రైతులు ఖర్చు తగ్గించుకొని సాగులో దిగుబడి పెంచుకోవాలని మంథని ఏడిఏ అంజనీ తెలిపారు. బుధవారం మంథని మండలంలోని గోపాల్ పూర్ లో రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు యూరియా వినియోగం గురించి అలాగే గ్రాణులార్ యూరియా నానో యూరియా గురించి వివరించారు. నానో యూరియాని డ్రోన్ ద్వారా దాసరి విశ్వనాథ్ పొలంలో డెమోగా వేసి చూపించారు. దీని ద్వారా రైతులకు సాగులో ఖర్చు తగ్గించుకొని దిగుబడి పెంచుకోవచ్చని ఏడీఏ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ఏఓ నవ్య, మండల ఏఈఓ లు, రైతులు పాల్గొన్నారు.

అనంతగిరి మండల ఎంపీడీవో గా శ్రీనివాస్

కోదాడ/అనంతగిరి, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్): అనంతగిరి మండల ఎంపీడీవో గా బి. .శ్రీనివాసు ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఇన్చార్జిల పరిధిలోనే కొనసాగుతున్న మండలాలలో పూర్తిస్థాయిలో ఎంపీడీవోలను నియమించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ తరుణంలోనే అనంతగిరి మండలం గడచిన తొమ్మిది నెలలుగా ఇన్చార్జి పరిధిలోనే కొనసాగుతుంది. ఎంపీఓ సుష్మ ఇన్చార్జ్ ఎంపీడీవో గా కొనసాగారు. ఈ నేపథ్యంలోనే మఠంపల్లి మండలం నుండి శ్రీనివాసును అనంతగిరి మండలానికి బదిలీ చేశారు. శ్రీనివాస్ నేడు బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.

విద్యార్థి దశ నుంచే ఉన్నతంగా ఆలోచించాలి

- కృష్ణవేణి హై స్కూల్ 17వ వార్షికోత్సవ వేడుకలు
- ప్రొఫెసర్ వడ్డనం శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఎంఈవో గురవారావు

చౌటుప్పల్, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): విద్యార్థి దశ నుంచే ఉన్నతంగా ఆలోచించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వడ్డనం శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఎంఈవో గురవారావులు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని ఎస్ఎం రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కృష్ణవేణి హైస్కూల్ 17వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వడ్డనం శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఎంఈవో గురవారావులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ప్రొఫెసర్ వడ్డనం శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో పాటు సమయ పాలనతో కూడిన విద్య అవసరమన్నారు. పట్టుదల.. క్రమశిక్షణ.. ఏకాగ్రతలతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. పుస్తక జ్ఞానంతో పాటు జీవన నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. సమాజంలో పిల్లల నడవడికలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. ఇప్పుడు సమయాన్ని వృధా చేస్తే భవిష్యత్తులో బాధపడాల్సి వస్తుందన్నారు.

పిల్లలకు సమయపాలన బోధపడేలా చేయాలి

టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ చిన్నతనం నుంచే పిల్లలకు సమయపాలన బోధపడేలా చేయాలని సూచించారు. తల్లిదండ్రులే సినిమాలు, సీరియల్ ఉంటూ వాటికి అతుక్కుపోతుంటే, పిల్లలు మాత్రం వాళ్లను అనుకరించకుండా పోతారా అని హెచ్చరించారు. సాంకేతిక విజ్ఞానం కత్తితో సమానమన్నారు. కత్తి రెండు స్వభావాలు కలిగి ఉంటుందని, వైద్యుని చేతిలో కత్తి ఉంటే ప్రాణం పోస్తుందని, రౌడీ చేతిలో ఉంటే ప్రాణం తీస్తుందన్నారు. పిల్లలు సెల్‌ఫోన్ వాడుతున్న విధానాన్ని చూసి మురిసిపోకండని తల్లిదండ్రులను హెచ్చరించారు. అందులో మంచి చూస్తున్నారా, చెడు చూస్తున్నారా గమనించాల్సిన విషయం తల్లిదండ్రుల పైన ఉందన్నారు. పిల్లలు ఏడిస్తే తల్లిదండ్రులే స్వయంగా మొబైల్‌ను పిల్లలకు చేతులకు ఇస్తున్నారు. దీంతో పిల్లలు మొబైల్ చూస్తేనే తింటున్నారు, పడుకుంటున్నారన్నారు. పిల్లల ముందే తల్లిదండ్రులు గొడవపడితే వాళ్ళ మనస్తత్వం మారే అవకాశం ఉందని, పిల్లలు తప్పు దోవ పట్టే అవకాశం లేకపోలేదన్నారు. పిల్లల ముందు తల్లిదండ్రులు గౌరవం కాపాడుకోవాలనన్నారు.

సమాజంలో ఉత్తమునిలా ఎదగాలి

- మండల విద్యాధికారి గురవారావు

డిగ్రీ వస్తే సమాజం విద్యావంతుడనిగా గుర్తిస్తుందని, సంస్కారవంతునిగా మెలిగితేనే సమాజంలో ఉత్తముడిగా ఎదుగుతావని మండల విద్యాధికారి గురవారావు అన్నారు. కార్యాచరణ, ప్రణాళికతోనే నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. నీకు ఇష్టమైన లక్ష్యంతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. అనంతరం చిన్నారులు, విద్యార్థులు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. చిన్నారుల నృత్యాలకు తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి హై స్కూల్ చైర్మన్ గుత్త గోపాల్ రెడ్డి, కరస్పాండెంట్ కవిత, ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రంగరాజన్ మాటలు మేధావులకు జ్ఞానోదయం కల్గించాలే

మంథని ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై చిలుకూరి బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్ మాట్లాడిన మాటలు మేధావులకు జ్ఞానోదయం కల్గించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. చిలుకూరి బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్ పై వీరరాఘవరెడ్డి దాడిని మంథని ప్రజలు, బీఆర్ఎస్ పార్టీపక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం సాయంత్రం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి సాతంత్ర్యం సిద్ధించి 78ఏండ్లుగడుస్తున్నాఇంకా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం గురించి తెలియకపోవడం బాధాకరమన్నారు. ఈనాడుఎంతో మందితాము మేధావులమని గొప్పలు చెప్పుకుంటున్నారని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కొందరికే పరిమితమని ప్రచారం చేస్తున్నారని అన్నారు. అలాంటి వాళ్లకు జ్ఞానోదయం కల్పించేలా పూజారి రంగరాజన్ తాను రాజ్యాంగం అనుసరించే పని చేస్తున్నానని చెప్పడం గొప్పవిషయమన్నారు. రాజ్యాంగం గురించి గొప్పగా అర్థం చేసుకున్నరంగరాజన్‌కు మంథని నుంచి మనస్ఫూర్తిగా ధన్యవాధాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైన పదేళ్ల తర్వాత రాష్ట్రంలో రేవంత్ సర్కార్‌లో కాంగ్రెస్ పార్టీ ఓ వైపు రాజ్యాంగం బుక్కు పట్టుకుని తిరుగుతు ఆలయాలకు వ్యతిరేకం కాదని చెప్పుతూనే మరో వైపు అన్ని వర్గాలను హింసిస్తున్నారని,రంగరాజన్‌పై దాడిని చూస్తేనేఅర్థం అవుతుందన్నారు. ఎంత సేపు కూల్చివేతలు, దాడులు, కేసులపైనే దృష్టి పెట్టిన ఈ సర్కార్‌లో ప్రస్తుతం పూజారులపైదాడుల వరకువచ్చిందని అన్నారు. తనపై దాడి జరిగిందని ఆలయ పూజారి దరఖాస్తు ఇచ్చిన వెంటనే ఆలయ పవిత్రతను గమనించి ఇంటలీజెన్స్ రిపోర్ట్ సీఎంరేవంత్‌రెడ్డికి రావాలే కానీ ఈ విషయంపై పట్టింపు లేకుండా వ్యవహరించడం విడ్డూరమన్నారు. వీర రాఘవరెడ్డి వెనుక ఎవరు ఉన్నరో బయటకు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఎలాంటి పరిస్థితులుఉండేవో మళ్లీరాష్ట్ర ఏర్పాటై పదకొండు ఏండ్లకు అలాంటి పరిస్థితులే ఏర్పడ్డాయని, ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి సర్కార్ కళ్లు తెరిచి ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు.

హాజరు పడి బయట తిరిగితే ఊరుకోం

- యువకులు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలి
- సీఎండి బలరాం

మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): సంస్థలో పనిచేసే ఉద్యోగులు గనులపై హాజరు వేసుకున్న తర్వాత బయట కనిపిస్తే చర్యలు తీసుకుంటామని సింగరేణి సంస్థ సిఎండి బలరాం హెచ్చరించారు. బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనుల్లో పర్యటించడంతో పాటు భూగర్భ గనిలోకి వెళ్లి కార్మికులు పనిచేస్తున్న స్థలాలను పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు ఉద్యోగులు నా టచ్ లో ఉన్నారని ఎల్లవేళలా ఫోన్ చేస్తూ ఉంటారని ఎవరైనా హాజరు పడి విధుల్లో ఉండగా బయట కనిపిస్తే వారు నాకు సమాచారం ఇస్తారని తెలిపారు. కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలని పేర్కొన్నారు. రానున్న 45 రోజులు కష్టపడి పని చేసి ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. యువకులు ఎక్కువ శాతం గైర్హజరు అవుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళా ఉద్యోగులకు సంస్థ మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు శ్రీరాంపూర్ ఇన్చార్జి జిఎం శ్రీనివాస్, ఎస్ ఓ టు జీఎం సత్యనారాయణ, డీజీఎం(ప) అరవింద రావు, గుర్తింపు కార్మిక సంఘం ఏరియా కార్యదర్శి బాజీ సైదా, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సామాన్యుడిలా..

సీఎండి గని క్యాంటీన్‌లో టిఫిన్ చేసి ఆయన ఒక సింగరేణి సంస్థ సిఎండి. బుధవారం సిఎండి బలరాం నాయక్ శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్క్ -7 గని సందర్శించారు. ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకోవడంతో పాటు పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం గని క్యాంటీన్ పరిశీలించి టిఫిన్ చేశాడు. సింగరేణి సంస్థ సిఎండి ఒక సామాన్యుడిలా ఉద్యోగులు టిఫిన్ చేసే క్యాంటీన్ లో టిఫిన్ చేయడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

జేఈఈ మెయిన్స్‌లో

రేస్ ఐఐటి అకాడమీ విజయభేరి

- కార్పొరేట్ కు దీటుగా కోదాడ రేస్ కాలేజీలో అత్యుత్తమ ఫలితాలు
- రేస్ ఐఐటి అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి

కోదాడ, ఫిబ్రవరి 12.(నినాదం న్యూస్): దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ ప్రవేశాల కొరకై నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినట్టు కోదాడ రేస్ ఐఐటి అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం కళాశాలలో అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు ఎస్ దీక్షిత 98.79, పి సూర్య ప్రకాష్ 98.43, ఎస్డి హుజాఫా 98.34, పి రోహిత్ రెడ్డి 98.02, సిహెచ్ కేఎస్ స్వరూప్ రెడ్డి 96.14, కే మణికంఠ 96.12, పి వంశీ 96.11 పర్సంటైల్ సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు,అధ్యాపకులతో కలిసి అభినందించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్వర్గీయ బాణాల వెంకట్ రెడ్డి ఆశయాల సాధన మేరకు ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ఉండాలని గ్రామీణ ప్రాంత పేద,మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటు ఫీజులతో కోదాడలోనే రేస్ కళాశాల స్థాపించి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని తెలిపారు. పక్కా ప్రణాళిక అంకితభావంతో తమ కళాశాల అధ్యాపకులు పనిచేయడం వల్ల ఈ విజయం సాధ్యమైందన్నారు. గతంలో కూడా అనేక ప్రవేశ పరీక్ష ఫలితాలలో తమ రేస్ కళాశాల విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని అన్నారు. దూరప్రాంతాలకు వెళ్లకుండా కోదాడ పట్టణంలోనే అత్యున్నత విలువలతో తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణారావు, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాసరావు విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

కోడ్ కూసినా.. మేల్కోలె

మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): ఎన్నికల కోడ్ వచ్చి పది రోజులు దాటింది. జిల్లాలో నిబంధనలు అమలకు నోచుకోవడం లేదు. వివిధ రాజకీయ పార్టీల పేర్లు ఫ్లెక్సీలు కనిపిస్తున్నాయి. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కె-7 గని వద్ద రాజకీయ నాయకులతో కూడిన ఫ్లెక్సీ దర్శనమిస్తుంది. ఎన్నికల కోడ్ వెలువడి 10 రోజులు గడిచిన సింగరేణి అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తీస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఫ్లెక్సీలను తొలగించాలని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా కబడ్డీ ఎంపిక పోటీలు

మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): మంచిర్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సిసిసిలోని ప్రాణహిత స్టేడియంలో 16 సంవత్సరాల లోపు బాల , బాలికలకు కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేశారు. మంచిర్యాల జిల్లా జట్టు ఈనెల 20 నుంచి 23 వరకు జరగబోయే 34వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు వికారాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మంచిర్యాల జిల్లా జట్టు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ కార్యక్రమానికి ఉపేందర్ మంచిర్యాల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు మరియు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రామచందర్

నేరాల కట్టడికి ప్రత్యేక చర్యలు

మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 12(నినాదం న్యూస్): నేరాల కట్టడికి ఫింగర్ ప్రింట్ ద్వారా అనుమానితులను తనిఖీలు చేస్తున్నామని శ్రీరాంపూర్ ఎస్సై సంతోష్ తెలిపారు. బుధవారం శ్రీరాంపూర్ బస్టాండ్ ఏరియా లో ఫింగర్ ప్రింట్ ద్వారా తనిఖీలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాలు ఇతర నేరాల గురించి శ్రీరాంపూర్ ఏరియా లోని అన్ని కాలనీ లో నిత్యం పెట్రోలింగ్ చేస్తున్నామని అనుమానంగా కనిపించిన వ్యక్తులను చెక్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.అన్ని వార్డుల్లో సీ సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనీ తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నేరాలను అరికట్టేందుకు అవకాశం ఉంటుందనీ పేర్కొన్నారు.

ఘనంగా గంగాపూర్ జాతర

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని అతి ప్రాచీన పురాతన శ్రీ బాలాజీ వెంకటే శ్వర స్వామి దేవస్థానంలో మాఘ పౌర్ణమి సందర్భంగా బుధవారం జాతర మహోత్సవం ప్రారంభమైంది. ఈ జాతరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షులు విశ్వ ప్రసాద్, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు పలువురు నాయకులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మూడు రోజులు అట్టహాసంగా జరిగే జాతర మహోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఏర్పాట్లు చేసిందన్నారు.

వనదేవతలకు వందనం

- మేడారం మినీజాతర షురూ
- మొక్కులు సమర్పించుకుంటున్న భక్తులు
- జనసంద్రమైన గద్దెల ప్రాంగణం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం): రెండోళ్లకోసారి అత్యంత భక్తిశ్రద్ధలతో గిరిజన సంప్రదాయ ప్రకారం నిర్వహించే మేడారం జాతరలోబాగంగా బుధవారం నుంచి ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో మినీ జాతర మొదలైంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ జాతరలో తొలి రోజు భక్తులు వనదేవతలకు వందనం పలికారు. వారం రోజుల క్రితమే జాతరకు పూజారులు అంకురార్పణ చేసి జాతరను ప్రారంభించారు. బుధవారం గుడి పూజారులు డోలు వాయిద్యాల నడుమ దూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమ్మక్క గుడి పూజారి సిద్దబోయిన మునీందర్ ఇంటి వద్ద నుంచి పూజారులు, గ్రామ ఆడబిడ్డలు సమ్మక్క గుడికి తీసుకువచ్చారు. గుడిలోకి వెళ్లిన తర్వాత గద్దెలను అలికి ముగ్గులువేసి అలంకరణలు చేశారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు, ఇతర జిల్లాల నుంచిపెద్ద ఎత్తున భక్తులు తరలించారు. ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవార్లను దర్శించుకున్నారు. తొలి రోజు బారీగా భక్తులు తరలిరావడంతో గద్దెల ప్రాంగణం జనసంద్రమైంది. అనంతరం క్యూలైన్‌ల ద్వారా గుడిలోకి వెళ్లిన భక్తులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ మినీ జాతరను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా చర్యలు చేపట్టింది. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

పెద్దగట్టు జాతర బందోబస్తు పరిశీలన

సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 12 (నినాదం) దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర పోలీసు బందోబస్తును బుధవారం జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అదనపు ఎస్పీ మేక నాగేశ్వరరావుకు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 మంది పోలీసు బందోబస్తుతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని 68 సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఉంచుతామని తెలిపారు. దొంగతనాల నివారణకు పోలీసు ప్రత్యేక టీమ్స్ ను ఏర్పాటు చేశామని అన్నారు. . జాతర ప్రదేశంలో పోలీస్ కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని అత్యవసర సమయంలో పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, శ్రీను, రఘువీర్, వీర రాఘవులు, ఎస్సై మహేశ్వర్ ,సాయిరాం, శ్రీకాంత్, బాలు నాయక్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించాలి

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, ఫిబ్రవరి 12(నినాదం)

విద్యార్థులు దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని ఉపాధ్యాయుల గుర్తించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచిం చారు. నగరం లోని అంబేద్కర్ స్టేడియం లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన హస్తకళ మేళ, సైన్స్ ఎగ్జిబిషన్ ను కలెక్టర్ బుధవారం సందర్శించారు. కస్తూరిబా బాలికల పాఠశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులు తయారుచేసిన వివిధ కళాకృతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పాఠశాల విద్యా ర్థులు అందమైన వస్తువులను స్వతహాగా తయారు చేస్తున్నారని, ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ మేళాను సందర్శించాలని సూచించారు. విద్యా ర్థుల్లో ఎంతో కళా నైపుణ్యం బాగుందని, దాన్ని వెలికి తీయాలని అన్నారు. ప్రజలు ఈ మేళాను సందర్శించి అందమైన ఆకట్టుకునే కళాకృతులను కొనుగోలు చేయవచ్చని సూచించారు. ఈ మేళాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి పాల్గొన్నారు.

ఫేక్ సర్టిఫికెట్లతో టీచర్ ఉద్యోగాలు..!?

విచారణ చేపట్టిన స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం అధికారులు

వరంగల్ ఫిబ్రవరి 12 (నినాదం న్యూస్) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తొలి ఏడాదిలో 11 వేల టీచర్ ఉద్యోగాలను భర్తీ చేసింది. అందులో కొందరు నకిలీ ధ్రువపత్రాలు సమర్పించి ప్రభుత్వ కొలువులు కొట్టేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని రాష్ట్ర ఇంటెలిజెన్స్ విభాగం సైతం ధ్రువీకరించినట్టు తెలిసింది. దీంతో దొడ్డిదారిన టీచర్ ఉద్యోగాలు సాధించిన వారి భరతం పట్టేందుకు ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ అడుగులు వేస్తున్నది. తృటిలో ఉద్యోగాలు మిస్సయిన డీఎస్సీ అభ్యర్థులు సైతం అడ్డదారులు తొక్కిన డీఎస్సీఅభ్యర్థులకే టీచర్ ఉద్యోగాలు కట్టబెట్టారని విమర్శిస్తున్నారు. రాష్ట్ర సర్కార్ మెగా డీఎస్సీ ద్వారా 11వేల టీచర్ ఉద్యోగాలను భర్తీ చేసింది. 60 రోజుల్లోనే ఈ ప్రక్రియను వేగంగా పూర్తిచేయడం వల్ల క్షేత్ర స్థాయిలో అధికారులు అభ్యర్థుల ధ్రువ పత్రాలను పరిశీలించకుండా ఉద్యోగాలు ఇచ్చారని విద్యాశాఖ, డీఎస్సీ బోర్డుపై ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. పలు జిల్లాల్లో అర్హులకు వచ్చిన ర్యాంకుల ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగలేదని పలువురు డీఎస్సీ అభ్యర్థుల నుంచి ఫిర్యాదులు వచ్చాయని తెలిసింది. అప్పట్లో కొన్ని చోట్ల డీఎస్సీ అభ్యర్థులు ఆయా జిల్లాల కలెక్టర్లను నిలదీసిన ఘటనలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో ప్రభుత్వ వర్గాలు జోక్యం చేసుకున్నాయి. మెగా డీఎస్సీలో చాలామంది ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాల్లో చేరినట్టు ఇంటెలిజెన్స్ నివేదికలు ప్రభుత్వానికి అందించినట్లు తెలిసింది. దీంతో విద్యాశాఖ అధికారులు అప్రమత్తమైగత రెండు మూడు నెల లుగా

డిపార్ట్మెంటల్ విచారణ చేపడుతున్నారు. కొత్తగా టీచర్ ఉద్యోగాల్లో చేరిన వారి వద్దకు వెళ్ళి వారి సర్టిఫికెట్లను పరిశీలిస్తున్నారు.

నకిలీ బోనాఫైడ్ ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు : మెగా డీఎస్సీలో కొందరు ఫేక్ స్పోర్ట్ సర్టిఫికెట్స్ పెట్టి ఉద్యోగాలు పొందితే, మరికొందరు నకిలీ బోనాఫైడ్లతో జాబ్స్ దక్కించుకున్నారని తేలినట్టు సమాచారం. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లలోనూ కొన్ని బోగస్ ఉన్నట్లు విద్యాశాఖ అధికారుల దృష్టికి రావడంతో క్షేత్ర స్థాయిలో అధికారులు రంగంలోకి దిగి అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలిస్తున్నారు.హైదరాబాద్, రంగారెడ్డి వరంగల్ జిల్లాల్లో ఎక్కువగా నకిలీ బోనాఫైడ్ సర్టిఫికెట్ల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇక మరికొందరైతే డీఎడ్, బీఎడ్ ధ్రువపత్రాలు సైతం నకిలీవి సృష్టించి వాటితో ఉపాధ్యాయ కొలువులను సంపాదించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు చేసేవారు సైతం ఫేక్ సర్టిఫికెట్లతో టీచర్ కొలువును దక్కించుకున్నారు. ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లలోనూ కొన్ని బోగస్ ఉన్నట్లు సమాచారం. అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలిన జిల్లాలో ఉండే డిప్యూటీ డీఈఓలు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్ అధికారులకు విద్యాశాఖ అప్పగించింది. ఇప్పటికే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందిన వారి సర్టిఫికెట్లను హైద్రాబాద్ కు పిలిపించుకుని విద్యాశాఖ అధికారులు పరిశీలిస్తున్నారు. బోనాఫైడ్, డీఎడ్,బీఎడ్ సర్టిఫికెట్ల విషయంలో కూడా ఆయా స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లి ఎంక్వయిరీ చేస్తున్నారు. వారు చదివే సమయంలో ఆ స్కూల్ వుందా లేదా ఉంటే దానికి అనుమతి ఉందా లేదా అని వివరాలను సేకరిస్తున్నారు. ఎక్కడైనా చిన్న అనుమానం వచ్చినా కొత్తగా ఎంపికైన టీచర్లను వెంటనే పక్కన పెడుతున్నారు. ఈ ప్రక్రియ అంతా స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం అధికారులు రహస్యంగా చేపడుతున్నట్లు తెలిసింది.

ఎంఈఓలు, హెడ్ మాస్టర్ల సస్పెన్షన్ : డీఎస్సీ-2024 ఎఫెక్ట్ ఇప్పటికే విద్యాశాఖ అధికారులపై పడింది. టీచర్ ఉద్యోగాల భర్తీ టైంలో సర్టిఫికెట్లను సరిగ్గా పరిశీలన చేయలేదని ఆరోపణలు రావడంతో ఖమ్మం, హైదరాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లోని ఎంఈవోలను, హెడ్ మాస్టర్లను ఆయా జిల్లా కలెక్టర్లు సస్పెండ్ చేశారు. అక్కడితో ఆగకుండా కొత్తగా నియమితులైన ప్రతి టీచర్ కు సంబంధించిన సర్టిఫికెట్లను రహస్యంగాపరిశీలిస్తున్నారు. దీంతో టీచర్లకు విద్యాశాఖ అధికారులకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. ఇప్పటికైనా అనర్హులను గుర్తించి వారి స్థానంలో అర్హులైన వారిని భర్తీ చేసి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

కులగణన సర్వే తప్పని ఒప్పుకున్నట్లే

మరోమారు సర్వేకు ఆదేశాలపై కెటిఆర్ వ్యాఖ్య

హైదరాబాద్, (నినాదం న్యూస్): కులగణన సర్వే తప్పుల తడక అని తేలిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. మరోమారు సర్వేలో అయినా ఖచ్చితంగా నిర్వహించాలని అన్నారు. సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల కేటీఆర్ స్పందించారు. కులగణన సర్వే తప్పుల తడకని ప్రభుత్వం ఒప్పుకోవడాన్ని స్వాగతిస్తున్నట్టు చెప్పారు. అసంపూర్తి లెక్కలతో అసెంబ్లీలో తీర్మానం తప్పేనని అంగీకరించాలని, మనో వేదనకు గురిచేసినందుకు బీసీలకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రెండోసారి అయినా సర్వే సమగ్రంగా చేయాలని సూచించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, రిజర్వేషన్ల అంశాన్ని కేంద్ర పరిధిలోకి నెడితే అంగీకరించే ప్రసక్తే లేదని అన్నారు.

లైఫ్ అండ్ ఫోకస్

దబిడిదిబిడి పాట కొరియోగ్రఫీపై విమర్శలు

ఇలా వస్తాయని ఊహించ లేదంటున్న ఊర్వశి

'డాకు మహారాజ్'లో అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ తో కలిసి నటించారు బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా. ఇందులో బాలయ్యతో కలిసి ఆమె 'దబిడి దిబిడి' పాటకు డ్యాన్స్ చేశారు. ఈ పాట విడుదలైన సమయంలో కొరియోగ్రఫీపై వచ్చిన కాంట్రవర్సీ గురించి తాజాగా ఊర్వశీ రౌతేలా స్పందించారు. ప్రేక్షకుల నుంచి ఈవిధమైన స్పందన తాను అస్సలు ఊహించ లేదని అన్నారు. ఆ పాట, అందులోని స్టెప్పులను ప్రేక్షకులు ఆదరిస్తారనుకున్నానని ఆమె చెప్పారు. కానీ, ఈవిధంగా మాట్లాడతారని తాను అస్సలు అనుకోలేదని తెలిపారు. 'రిహార్సల్స్ అంతా ప్రశాంతంగా జరిగింది. అన్ని పాటలకు ఏవిధంగా కొరియోగ్రఫీ ఉంటుందో అదేవిధంగా ఈ పాటకూ చేశాం. శేఖర్ మాస్టర్ ఈ పాటకు డ్యాన్స్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పటికే నాలుగుసార్లు ఆయనతో కలిసి వర్క్ చేశాను. ఆయన స్టెప్పులు చెప్పినప్పుడు నాకు ఏమాత్రం విభిన్నంగా లేదా అభ్యంతరకరంగా అనిపించలేదు. సాధారణమైన స్టెప్పుల మాదిరిగానే భావించా.

ఓటీటీలోకి 'డాకు మహారాజ్'

నందమూరి నటసింహం, గాడ్ ఆఫ్ మాసెస్ బాలకృష్ణ నటించిన తాజా చిత్రం 'డాకు మహారాజ్'. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహించగా.. ఇందులో ప్రగ్యా జైస్వాల్ , శ్రద్ధా శ్రీనాథ్ హీరోయిన్లుగా నటించారు. రిలీజ్‌కు ముందే ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ ఆకట్టుకోగా.. భారీ అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా జనవరి 12న థియేటర్స్‌లో విడుదలైంది. ఈ చిత్రం మొదటి షో నుంచి హిట్ టాక్‌ను సొంతం చేసుకుని ఘన విజయాన్ని అందుకుంది. అంతేకాకుండా భారీ కలెక్షన్లు రాబట్టి పలు రికార్డులు కొల్లగొట్టింది. ఇక ఈ చిత్రంలో బాలయ్య బాబుతో బోల్డ్ బ్యూటీ ఊర్వశీ రౌటేలా చేసిన 'దబిడి దిబిడి'కు సూపర్ క్రేజ్ వచ్చిన విషయ తెలిసిందే. ఇదిలా ఉంటే.. 'డాకు మహారాజ్' చిత్రం ప్రజెంట్ ఓటీటీ రిలీజ్‌కు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోగా.. గతంలో ఫిబ్రవరి 9 నుంచి అందుబాటులోకి రానున్నట్లు వార్తలు వైరల్ అయ్యాయి. కానీ ఇప్పటి వరకు రిలీజ్ కాలేదు. ఈ క్రమంలోనే 'డాకు మహారాజ్' సినిమా ఓటీటీకి సంబంధించిన న్యూస్ ప్రజెంట్ నెట్టింట మరోసారి వైరల్ అవుతోంది. ఇప్పటికే ఈ సినిమా థియేటర్‌లలో తెలుగు, హిందీ వెర్షన్ విడుదల కాగా.. ఓటీటీలోకి మాత్రం తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. దీనికి సంబంధించి డబ్బింగ్ వర్క్స్ కూడా ప్రస్తుతం జరుగుతున్నాయట.



కింగ్ కోసం 'కింగ్‌డమ్' సిద్ధం

అడవి మనిషిని తలపిస్తోన్న హీరో విజయ్ దేవరకొండ

రౌడీ హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి కాంబోలో ఓ మూవీ వస్తున్న సంగతి తెలిసిందే.రౌడీ హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు గౌతమ్ తిన్ననూరి కాంబోలో ఓ మూవీ వస్తున్న సంగతి తెలిసిందే. అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే పలు అప్‌డేట్స్ రాగా.. తాజాగా టీజర్ రిలీజ్ చేశారు చిత్ర బృందం. యంగ్ టైగర్ ఎన్టీఆర్ వాయిస్ ఓవర్‌తో మరింత వైల్డ్‌గా ఆకట్టుకున్న ఈ టీజర్.. అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలు, కట్టిపడేసే భావోద్వేగాలు సినిమాపై మరింత రెట్టింపును క్రియేట్ చేస్తున్నాయి. అంతే కాకుండా.. థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించే యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం రూపొందుతోందని స్పష్టం అవుతుండగా.. ప్రజెంట్ ఈ టీజర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచింది. ఇక దీంతో పాటు మరో అప్‌డేట్ కూడా ఇచ్చారు మేకర్స్. ఈ సినిమాకు 'కింగ్‌డమ్' అనే శక్తివంతమైన టైటిల్‌ను ఖరారు చేసినట్లు తాజాగా నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. 'కింగ్‌డమ్' చిత్రానికి విజయ్ దేవరకొండ ప్రాణం పెట్టి పనిచేస్తున్నాడని తెలుస్తోంది. అలాగే 'జెర్సీ' వంటి కల్ట్ క్లాసిక్ తర్వాత గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ సినిమా రూపుదిద్దుకోవడంతో మూవీపై ప్రేక్షకుల్లో భారీ హైప్ క్రియేట్ అవుతోంది. ఇక 2025, మే 30వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో ఈ మూవీ విడుదలకు సిద్ధం అవుతుండగా.. సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయని తెలిపారు మేకర్స్.

కిరణ్ అబ్బవరం 'దిల్‌రూబా' వాయిదా

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం త్వరలో 'దిల్ రూబా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నాడు. విశ్వకరుణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని శివమ్ సెల్యూలాయిడ్ ప్రొడక్షన్స్ అండ్ ప్రముఖ మ్యూజిక్ లేబల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలింతో కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రొమాంటిక్ ఎంటర్‌టైనర్ గా రూపుదిద్దుకుంటున్న ఈ మూవీలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ లవర్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న థియేటర్లలో రిలీజ్ కానున్నదని ఇప్పటికే మేకర్స్ ప్రకటించగా.. ఇప్పుడు రిలీజ్ వాయిదా పడినట్లు తెలుస్తోంది. దీనిపై చిత్ర బృందం అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇస్తూ.. ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో 'ఉత్తమమైన వాటిని అందించడానికి మా 'దిల్‌రూబా' చిత్రం విడుదల తేదీని పోస్ట్‌పోన్ చేయాలని నిర్ణయించుకున్నాము.. త్వరలో కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తాము' అని చెప్పుకొచ్చారు. కాగా.. కొన్ని అనివార్య కారణాల వల్ల దిల్ రూబా మూవీ రిలీజ్‌ను వాయిదా పడినట్లు తెలుస్తుండగా.. మార్చి 14న రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.

మళ్లీ రాజకీయాల్లోకి వచ్చే ఛాన్స్ లేదు : చిరంజీవి

నినాదం సినిమా

ఇటీవల మెగాస్టార్ చిరంజీవి తరచూ రాజకీయ వేదికలపై కనిపిస్తున్నారు. ప్రధాని మోదీతో వీడియో కాన్ఫరెన్స్‌లో తదితర విషయాల్లో చిరంజీవి చురుగ్గా ఉండడంతో మళ్లీ ఆయన రాజకీయం వైపు అడుగేస్తారేమో అనుమానం వ్యక్తమవుతున్న తరుణంలో చిరంజీవి స్పందించారు. ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. అనుమానాలకు ఫుల్‌స్టాప్ పెట్టారు. జీవితాంతం కళామతల్లి సేవలోనే ఉంటానని చిరంజీవి స్పష్టం చేశారు. సినీరంగానికి సేవలు, ఇతర సేవా కార్యక్రమాల కోసమే రాజకీయ పెద్దలను కలుస్తున్నానని ఆయన చెప్పారు. అంతకు మించి ఏమీ లేదన్నారు. రాజకీయంగా తాను అనుకున్న లక్ష్యాలు, సేవలు నెరవేర్చేందుకు తమ్ముడు పవన్ కల్యాణ్ ఉన్నాడని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన 'బ్రహ్మ ఆనందం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి చిరంజీవి అతిథిగా హాజరై ఈ వ్యాఖ్యలు చేశారు. 'జీవితాంతం రాజకీయాలకు దూరంగా ఉంటూ సినిమాలకు అతి దగ్గరగా ఉంటా. 'పెద్ద పెద్ద వారిని కలుస్తున్నాడు. ఏంటీ? అటువైపు ఏమైనా వెళ్తాడా?' అని కొందరు సందేహపడుతున్నారు. అలాంటి డౌట్స్ పెట్టుకోవద్దు. కళామతల్లి సేవలోనే ఉంటాను' అని అన్నారు. బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ తాత మనవళ్లుగా నటించిన చిత్రం 'బ్రహ్మ ఆనందం' . ప్రియ వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్, వెన్నెల కిశోర్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఛావా ప్రీరిలీజ్ వేడుకల్లో రష్మిక

అల్లు అర్జున్‌తో నా ఎనర్జీ సరిపోతుందని వ్యాఖ్య

ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతోంది రష్మిక. తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ సినిమాలను చేస్తూ తీరిక లేకుండా గడుపుతోంది. విక్కీ కౌశల్ కీలక పాత్రలో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో రూపొందిన హిస్టారికల్ ఎపిక్ యాక్షన్ ఫిల్మ్ 'ఛావా' రష్మిక కథానాయిక. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచార కార్యక్రమాల్లో భాగంగా రష్మిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇటీవల కాలంలో ఆమెతో కలిసి నటించిన హీరోల గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. 'గొప్ప కథల్లో భాగమవడం నాకెంతో ఇష్టం. ఆ సినిమాను ప్రేక్షకులు చూసి, దాని గురించి మాట్లాడుతుంటే, మరింత సంతోషంగా ఉంటుంది. అలాంటి కథల్లోనే నటించాలనుకుంటా. నేను తెరపై కనిపించినంతసేపు ప్రేక్షకుల దృష్టి నాపై ఉండేలా చేయగలను. అదే సమయంలో ఆ సన్నివేశంలో ఎవరు నటిస్తున్నారన్న విషయాన్ని పట్టించుకోను' అని చెప్పుకొచ్చింది. తన సహ నటుల గురించి మాట్లాడుతూ వారిపై ప్రశంసలు కురిపించింది. విక్కీ కౌశల్, అల్లు అర్జున్, రణ్‌బీర్ కపూర్‌లతో కలిసి పనిచేయడం ఎంతో సంతోషంగా అనిపించిందని తెలిపింది. 'ఇటీవల నేను చేసిన సినిమాల్లోని కో-స్టార్స్ అందరూ ఎంతో మంచి వ్యక్తులు. స్నేహభావంతో, ఎదుటివారికి ఇబ్బంది కలగకుండా వ్యవహరిస్తారు. ముఖ్యంగా అల్లు అర్జున్ సర్‌తో నా ఎనర్జీ పర్‌ఫెక్ట్‌గా మ్యాచ్ అవుతుంది. ఆయనతో నటించడం ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇక రణ్‌బీర్‌కు నాకూ నాన్సెన్స్ నచ్చదు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741